

## యాదాద్రి దేవస్థానంలో టెండర్ ప్రక్రియలో అక్రమాల ఆరోపణలు

**దేవస్థానానికి లక్షల నష్టం**

యాదగిరిగుట్ట మార్చి 24, (ప్రభాతవార్త) ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో కూల్‌డ్రింక్స్, ఐస్‌క్రీం,

2వ పేజీలో..


# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 25, మార్చి 2026 16 పేజీలు






2 లో..

# ధాన్యం సేకరణకు.. సన్నద్ధం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : ఈ ఏడాది యాసంగి వ్యవసాయ పనులు అదునులో ప్రారంభించారు. సాగర్ ఎడమ కాలువ కింద, వ్యవసాయ బావులు, బోర్లు, చెరువుల కింద వరి సాగు చేశారు. పలుచోట్ల వరి కోతలు ప్రారంభమయ్యాయి. మరి కొన్నిచోట్ల వారం, పది రోజుల్లో వరి కోతలు ప్రారంభం కానున్నాయి. శ్రీరామ నవమి వెళ్లిన తర్వాత వరి కోతలు ముమ్మరం కానున్నాయి. యాసంగి ధాన్యం చేతికి వచ్చే సమయం ఆసన్నం కావడంతో అధికార యంత్రాంగం ధాన్యం కొనుగోలుకు సమా యత్తమవుతుంది. ఈ మేరకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నారు.

సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ వ్యవసాయ శాఖ, రెవెన్యూ, ఐకెపి అధికారులతో సమావేశం నిర్వహించి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని ఈ నెలాఖరు నుండి కొనుగోలు ప్రారంభించాలని ఆదేశించారు. దీంతో వ్యవసాయ శాఖ, ఐకెపి, రెవెన్యూ అధికారులు

- నెలాఖరు నుండి ధాన్యం కొనుగోళ్లు
- కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి చర్యలు
- జిల్లాలో 330 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు సన్నాహాలు
- 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం




2 లో..



# కీతవారిగూడెంలో గ్రామ పంచాయతీలో నిధుల గోల్‌మాల్?

**తీర్మానాల్లో తేడాలు....**

**లక్షల్లో అక్రమాలు జరిగినట్లు ఉపసర్పంచ్ ఆరోపణలు ..**

**సోషల్ మీడియాలో హల్ చల్**

గరిడేపల్లి మార్చి 24, ప్రభాతవార్త

మండలంలోని కీతవారిగూడెం గ్రామ పంచాయతీలో నిధుల గోలమాల్ జరిగిందని, అవినీతి, అక్రమాలు జరిగాయి అంటూ మంగళవారం వాట్సాప్ గ్రూపులో, సోషల్ మీడియాలో హల్ చల్ అయింది. నిధులు డ్రా చేసేందుకు తీర్మానాల్లో చూపిన మొత్తాలను కాకుండా అనంతరం తీర్మాన పత్రాలను దిద్ది లక్షల్లో అక్రమంగా డబ్బులు డ్రా చేసినట్లు ఉప సర్పంచ్ చిత్తలూరి వీరస్వామి తీవ్ర ఆరోపణలు చేశారు. మొదటగా రూ.3 లక్షలుగా తీర్మానంలో నమోదు చేసి, ఉప సర్పంచ్‌తో సంతకం చేయించిన అనంతరం ఆ మొత్తాన్ని రూ.7,99,500లకు మార్చి డ్రా చేసినట్లు



5వ పేజీలో..

## పెద్దవూరలో స్మశాన వాటిక కోసం ధర్నా

# రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోలు సజావుగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త జిల్లాలో రబీ సీజన్‌కు సంబంధించిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎలాంటి అంతరాయం లేకుండా సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై వ్యవసాయ, మార్కెటింగ్, రవాణా, గ్రామీణాభివృద్ధి,



2 లో..

## ధాన్యం సేకరణకు సన్నద్ధం

### మొదటి పేజీ తరువాయి..

కొనుగోలు కేంద్రాలపై దృష్టి సారించారు. యంత్రాలతో యాసంగి వ్యవసాయ పనులు త్వరితగతిన పూర్తిచేసేలా రైతులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో జిల్లా వ్యాప్తంగా 330 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు అధికారులు ప్రణాళిక రూపొందించారు. జిల్లాలో 23 మండలాలు 486 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఈ మేరకు అధికారులు ఏ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలో నిర్ణయించారు. రెండు మూడు రోజుల్లో కేంద్రాలను ప్రారంభించ నున్నారు. అనుకున్న లక్ష్యానికి మించి ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు భావిస్తున్నారు. అందుకు అనుగుణంగానే కేంద్రాలను ప్రారంభించి రైతులకు ఎక్కడ ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ సీజన్లో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా అధికారులు నిర్ణయించారు. జిల్లావ్యాప్తంగా యాసంగి వరి సాగు 4.82 లక్షల ఎకరాల్లో చేశారు. తొమ్మిది లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేశారు. కానీ ప్రభుత్వం మాత్రం జిల్లా వ్యాప్తంగా నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించారు. జిల్లా వ్యాప్తంగా 2 లక్షల ఎకరాల వరకు సన్నాలు సాగు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. యాసంగిలో కూడా సన్నరకం, దొడ్డు రకం ధాన్యానికి వేరువేరుగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని అధికారులు నిర్ణయించారు. ముందుగా ఎక్కడ వరి కోతలు ప్రారంభించి ధాన్యం చేతికి వస్తుందో అక్కడే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించ నున్నారు. అంతేకాకుండా యాసంగి ధాన్యం కొనుగోలుకు మిల్లుల గుర్తింపు ప్రక్రియ ను అధికారులు చేపట్టారు. బ్యాంకు గ్యారంటీ, అగ్రిమెంటు ప్రతులు అందజేసిన మిల్లుల యాజమాన్యాలకే ఈసారి ధాన్యం కేటాయిం చేందుకు ప్రభుత్వము ఆదేశాలు జారీ చేసింది. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యాన్ని రవాణా చేసేందుకు కావలసిన వాహనాలకు టెండర్ ప్రక్రియ చేపట్టారు. సరిపడా గన్ని బ్యాగులు కూడా అందుబాటులో ఉంచేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ యాసంగి సీజన్లో కోటి వరకు గన్ని బ్యాగులు అవసరమని అధికారులు అంచనా వేశారు. ధాన్యము కొనుగోలు చేయగానే వివరాలను ఆన్లైన్ లో నమోదు చేసి రైతుల ఖాతాల్లో 45 గంటల్లో పైకం జమ అయ్యేలా అధికారులు ప్రణాళిక రూపొందించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించగానే వెంటనే కేటాయించిన మిల్లులకు పంపనున్నారు. ఆలస్యం చేస్తే అకాల వర్షాలు, ఈదురు గాలులు వస్తే ఇబ్బందులు తలెత్తనున్నందున అధికారులు అత్యంత జాగ్రత్తలు తీసుకుంటున్నారు. రైతులకు నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా యాసంగి ధాన్యం కొనుగోలుకు ఆయా జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నారు. నల్లగొండ జిల్లాలో 33 మండలాలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాల్లో కూడా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ఈ నెలాఖరుకు ప్రారంభం కానుంది. ఈసారి యాసంగి సీజన్లో వాతావరణంలో మార్పుతో వరి పైర్లకు పలు రకాల తెగుళ్లు సోకటంతో నివారణకు రైతులు అనేక చర్యలను తీసుకున్నారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించి తెగుళ్లను అరికట్టేందుకు నిరంతరం శ్రమించారు. దీంతో పెట్టుబడి కూడా పెరిగింది. తెగుళ్ల నివారణ చేయడంలో సఫలీకృతము కావడంతో దిగుబడి ఆశాజనకంగా ఉంటుందని రైతులు అంటున్నారు. సన్నధాన్యం కొనుగోలుకు సంబంధించి క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇవ్వనున్నారు. గతంలో మాదిరిగా బోనస్ చెల్లింపులో జాప్యం చేయకుండా వెంటనే ఇవ్వాలని పలువు రైతులు కోరుతున్నారు. గ్రామాల్లో యాసంగి వరి కోతలు ప్రారంభం కావడంతో అధికారులు ధాన్యం కొనుగోళ్లపై దృష్టి సారించారు.

## కీతవారిగూడెం గ్రామపంచాయతీలో నిధుల గోల్‌మాల్...?

### మొదటి పేజీ తరువాయి..

ఆరోపించారు. దీంతోపాటు 15వ ఆర్థిక సంఘం నిధులను గ్రామాభివృద్ధి పనులకు వినియోగించాల్సి ఉండగా, ఎలాంటి పనులు చేపట్టకుండా కేవలం కాగితాలపైనే పనులు చూపిస్తూ అక్రమాలకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. మరో ఘటనలో రూ.3,73,912గా తీర్మానంలో చూపించి, తర్వాత దానిని 4,61,912 రూపాయలుగా మార్చి డ్రా చేసినట్లు తెలిపారు. తనను నమ్మబలికి సంతకాలు తీసుకుని, అనంతరం మొత్తాలను పెంచి మోసపూరితంగా నిధులు విత్‌డ్రా చేశారని, తన సంతకం అనంతరం దిద్దినట్లుగా ఉన్న తీర్మాన పత్రాలను కూడా ఉప సర్పంచ్ సోషల్ మీడియాలో విడుదల చేస్తూ అరపించారు . గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి కలిసి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని పేర్కొంటూ, ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అక్రమంగా డ్రా చేసిన నిధులను తిరిగి రికవరీ చేయాలని జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు సోషల్ మీడియాలో హల్ చల్ అవుతున్న ఈ వివాదాస్పద ఆరోపణలపై మండలంలో సర్వత్ర చర్చిని అంశంగా మారింది. ఉప సర్పంచ్ ఆరోపణలు చేస్తూ సోషల్ మీడియాలో విడుదల చేసిన అంశంపై వాస్తవాలపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారో మండల ప్రజలు ఎదురుచూస్తున్నారు.

**పంచాయతీ కార్యదర్శి వివరణ**

ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి జానకి మాట్లాడుతూ గ్రామపంచాయతీ నిధులు దుర్వినియోగం కాలేదని, సోషల్ మీడియాలో వస్తున్న ఆరోపణలపైవిచారణ కోసం ఎంపీవో ఇబ్రహీం ఉన్నతాధికారులతో కలిసి గ్రామానికి వచ్చినప్పటికీ, ఉప సర్పంచ్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి అందుబాటులో లేకపోవడం బాధాకరమని తెలిపారు. మహిళా ఉద్యోగి అయిన తనను కావాలనే ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆమె ఆరోపించారు. గతంలో చేసిన పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు ఇప్పటికే అప్పటి బాధ్యులకే చెల్లింపులు జరిగాయని, ఆ బిల్లులపై సర్పంచి, వైస్ సర్పంచ్ సంతకాలు ఉన్నాయని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ ఒక్క రూపాయి కూడా అవినీతికి పాల్పడలేదని ఆమె స్పష్టం చేశారు. అయితే గత బిల్లులపై సంతకాలు చేసిన వైస్ సర్పంచ్ ఇప్పుడు తాను చేయలేదని చెప్పడం ద్వారా అనవసరంగా వివాదాలు సృష్టిస్తున్నాడని కార్యదర్శి జానకి ఆవేదన వ్యక్తం చేశారు.

## రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోలు సజావుగా నిర్వహించాలి

### మొదటి పేజీ తరువాయి..



సహకార శాఖలు, మిల్లర్లు తదితర విభాగాల అధికారులతో రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డితో కలిసి కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి స్థాయిలో ఉండాలని సూచించారు. ప్రభుత్వ నియమనిబంధనలకు అనుగుణంగా త్రాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండాలని చెప్పారు. కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని అదే రోజు కొనుగోలు చేసి, వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిల్లర్లు లోడింగ్ అయిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా స్వీకరించాలని సూచించారు. ధాన్యం రవాణా కోసం తగిన సంఖ్యలో లారీలను సిద్ధంగా ఉంచాలని, టార్పాలిన్లు, ధాన్యం తూర్పార పట్టే యంత్రాలు, గన్నీ సంచులు, వెయింగ్ మెషీన్లు వంటి అవసరమైన పరికరాలు కేంద్రాల్లో సమృద్ధిగా ఉండేలా చూడాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల పనితీరును పర్యవేక్షించేందుకు ప్రత్యేక బృందాలతో తరచూ ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి, సివిల్ సప్లై మేనేజర్ హరికృష్ణ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి టి. నాగిరెడ్డి, సివిల్ సప్లై అధికారి రోజా రాణి, జిల్లా వ్యవసాయ అధికారి రమణరెడ్డి, జిల్లా తూనిక కొలతల అధికారి వెంకటేష్, జిల్లా సహకార అధికారి మురళి రమణ, మిల్లర్లు , ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## యాదాద్రి దేవస్థానంలో టెండర్ ప్రక్రియలో అక్రమాల ఆరోపణలు

### మొదటి పేజీ తరువాయి..



బనియన్ల పై సోమవారం టెండర్లు ఖరారు చేశారు. ఈ టెండర్లలో టెండర్ దారులు రింగ్ అయి దేవస్థానం కు నష్టం కలిగించే దిశగా కుమ్మక్కయ్యారని ఆరోపణలు విని పిస్తున్నాయి. దేవ స్థానం లో జరిగే చిన్న వ్యాపారాల టెండర్ కేటాయింపులో ఈ మధ్య భారీ అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అక్రమాల కారణంగా దేవస్థానానికి దాదాపు రూ.30 లక్షల మేర నష్టం వాటిల్లిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అయితే, ఈ అంశంపై ఉన్నతాధికారులు మౌనం వహించడం పట్ల భక్తులు, స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దేవస్థానంలో ప్రతి సంవత్సరం భక్తులకు అవసరమైన సౌకర్యాల కోసం కూల్‌డ్రింక్స్ స్టాళ్లు, ఐస్‌క్రీం పార్లర్లు, బనియన్ల విక్రయ కేంద్రాలను టెండర్ ప్రక్రియ ద్వారా కేటాయించడం ఆనవాయితీ. టెండర్లలో గతంలో ఇవే దుకాణాలు బట్టలు 16లక్షలు, కూల్ డ్రింక్స్ 24లక్షలకు టెండర్లు చేశారు. అయితే ప్రస్తుతం మాత్రం అందుకు భిన్నంగా బట్టలు కేవలం 4లక్షలు, కూల్ డ్రింక్స్ కు 6లక్షల టెండర్ లను దక్కించుకున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఇవి కేవలం టెండర్ దారులు దేవస్థానం అధికారులకు అనుకూలంగా ఉన్నావాళ్లు కావడం కారణం చేత ఇంత తక్కువ టెండర్లను ఖరారు చేశారనే అనుమానం వ్యక్తం అవుతుంది. అయితే ఈసారి టెండర్ ప్రక్రియ పారదర్శకంగా జరగలేదనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. సరైన పోటీ లేకుండా కొందరు వ్యక్తులకు అనుకూలంగా టెండర్లు కేటాయించారని, అధికారులే కొన్ని వ్యాపారులకు మద్దతు ఇచ్చారని ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా గత సంవత్సరం కంటే ఈసారి వచ్చిన ఆదాయం గణనీయంగా తగ్గిపోయినట్లు గణాంకాలు చూపుతున్నాయి. గతం తో పోలిస్తే ఇదే కేటగిరీ టెండర్ల ద్వారా వచ్చిన ఆదాయంతో పోలిస్తే ఈ సంవత్సరం ఆదాయం తగ్గిపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. సాధారణంగా యాదాద్రికి వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతూనే ఉన్నప్పటికీ, ఆదాయం తగ్గడం వెనుక అక్రమాలే కారణమని స్థానిక వ్యాపారులు పేర్కొంటున్నారు. కొన్ని టెండర్లను తక్కువ ధరకు కేటాయించి, తర్వాత అనధికారంగా ఎక్కువ ధరలకు సబ్ లీజుకు ఇచ్చినట్లు సమాచారం. ఈ విధంగా దేవస్థానానికి రావాల్సిన ఆదాయం మధ్యవర్తుల చేతుల్లోకి వెళ్తుందని ఆరోపణలు ఉన్నాయి. అధికారుల నిర్లక్ష్యం, కొందరి లాభాపేక్ష వల్ల దేవస్థానం నష్టపోయిందని స్థానిక భక్తులు మండిపడుతున్నారు. ఇక దేవస్థాన అధికారులు మాత్రం తమ తప్పులను పక్కనబెట్టి "తిన్నింటి వాసాలు లెక్కించడం" లో నిమగ్నమై ఉన్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. చిన్న చిన్న ఖర్చులపై దృష్టి పెట్టి, భారీగా జరుగుతున్న అక్రమాలను పట్టించుకోకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. భక్తులు కూడా ఈ అంశంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "దేవుడి డబ్బు కూడా కాపాడలేకపోతే అధికారులు ఎందుకు? భక్తుల సౌకర్యాల పేరుతో జరిగే ఈ అక్రమాలను వెంటనే ఆపాలి" అని డిమాండ్ చేస్తున్నారు. దేవస్థాన అభివృద్ధికి ఉపయోగపడాల్సిన నిధులు ఈ విధంగా వృథా కావడం బాధాకరమని వారు పేర్కొన్నారు. ఇదే సమయంలో, దేవస్థానంలో పారదర్శకత లేకపోవడం వల్లే ఇటువంటి ఘటనలు జరుగుతున్నా యని నిపుణులు అభిప్రాయపడు తున్నారు. టెండర్ ప్రక్రియను పూర్తిగా ఆన్‌లైన్‌లో నిర్వహించడం, ప్రతి దశను ప్రజలకు అందుబాటులో ఉంచడం ద్వారా మాత్రమే ఇలాంటి అక్రమాలను అరికట్టవచ్చని సూచిస్తున్నారు. ఈ ఘటనపై ఉన్నత స్థాయి విచారణ చేపట్టాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని భక్తులు, స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి దేవస్థానంలో జరుగుతున్న అవకతవకలను బయటపెట్టి, పారదర్శక వ్యవస్థను అమలు చేయాలని కోరుతున్నారు. యాదాద్రి వంటి ప్రముఖ పుణ్యక్షేత్రంలో ఇలాంటి అక్రమాలు చోటుచేసుకోవడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసే ఈ ఘటనలపై ప్రభుత్వం, ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారన్నది ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ విషయంపై ఏఈఓ రఘు మాట్లాడుతూ గతంలో ఈ దుకాణాలకు పోటీ లేదని దానికి కారణంగా ఎక్కువ ఆదాయం వచ్చిందని కానీ ఇప్పుడు దుకాణదారులకు ఇచ్చిన దుకాణం పరిమాణం చాలా తక్కువగా ఉందని అందుకనే తక్కువ ఆదాయం టెండర్ నమోదయిందని చెప్పుకొచ్చారు దేవస్థానం ఆదాయానికి గండి కొట్టే విషయం గట్టి పరిస్థితులు అధికారులు చేయరని ఆయన చెప్పుకొచ్చారు ఈ టెండర్ వేసిన టెండర్ దారులకు ఇంకా దుకాణం అప్పగించే విషయం ఇంకా పూర్తి కాలేదని కమిషనర్ ఆదేశాల తర్వాత వారికి దుకాణం అనుమతించే విషయం పరిశీలనలోనే ఉందని ఆయన అన్నారు

## రైతు భరోసా నమోదుకు అవకాశం

### నేడు ముగియనున్న గడువు

**చిట్యాల రూరల్, మార్చి 24, ప్రభాతవార్త :** రైతు భరోసా పథకం2026లో లబ్ధిపొందని వారు దరఖాస్తు చేసుకొనేందుకు గడువు ముగిసిన బ్యాంకు వివరాలు అప్డేట్ కోసం ప్రభుత్వం రెండు రోజుల గడువు కల్పించింది. ఈ గడువు నేటి (బుధవారం)తో ముగియనుంది. గత నెల 28 వరకు నూతన పట్టాదారు పాసుపుస్తకం పొందిన వారు, అర్హత ఉండి నేటికీ రైతు భరోసా పొందని వారు దరఖాస్తు చేసుకోవచ్చు. బ్యాంకు వివరాలు నమోదు చేసుకోని వారు, గత సీజన్లో బ్యాంకు ఖాతా నంబరు అందజేయని వారు అప్డేట్ చేయించుకోవాల్సి ఉంటుంది. ఈ నెల 25 సాయంత్రం వరకు తమ పరిధిలోని రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారి(ఏఈవో) వద్ద దరఖాస్తులు అందజేసి తమ వివరాలను రైతు భరోసా పోర్టల్లో నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు పేర్కొన్నారు.

**అవసరమైన పత్రాలు ఇవే..**

రైతు భరోసా దరఖాస్తు పత్రం, పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్, బ్యాంక్ పాసుపుస్తకం మొదటి పేజీ నకలు, ఫోన్ నంబర్లు జత చేసి అధికారులకు అందజేయాలి.

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

### వట్టిమర్తిలో చలివేంద్రంను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి



**చిట్యాల రూరల్, మార్చి 24, ప్రభాతవార్త :** వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామానికి చెందిన అంజనపల్లి భిక్షం జ్ఞాపకార్థం ఆయన కుమారుడు, బీఆర్ఎస్ నాయకుడు అంజనపల్లి శివసాయి ఆగ్రామ స్టేజీ జాతీయ రహదారి పక్కన వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. సామాజిక బాధ్యతతో శివసాయి తన తండ్రి జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని అన్నారు. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన శివసాయిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బెల్లి భవాని తిరుమలేష్, బీఆర్ఎస్ నాయకులు నర్రా శ్రీకాంత్ రెడ్డి, మేడి కృష్ణయ్య, జాల ప్రకాష్, మేడి రాజు, వార్డు సభ్యులు జాల శిరీష, మేడి హరికృష్ణ, సిరిపంగి మధు, జాల సైదులు, సంకబుడ్డి జనార్ధన్, మునుగోటి సత్తయ్య, నరేందర్ రెడ్డి, దూదిగామ ప్రభాకర్, అంజనపల్లి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## దేవరకొండలో నిరుద్యోగ యువతకు జాబ్ మేళా

### ముఖ్యఅతిథిగా ఎల్ఐసి దేవరకొండ సీనియర్ మేనేజర్ రాము చౌహాన్.

**దేవరకొండ, మార్చి 24,ప్రభాత వార్త :** నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు స్థానిక ఎం.కె.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)లో ఈరోజు భారీ జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రమావత్ రవి మాట్లాడుతూ ప్రముఖ ఫార్మా సంస్థ ఎం.ఎస్.ఎన్ లాబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్లో ప్రొడక్షన్ ట్రైనీ పోస్టుల భర్తీ కోసం తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్ ( టి ఎస్ కే సి ) సహకారంతో ఈ నియామక ప్రక్రియ విజయవంతంగా నిర్వహించామని వెల్లడించారు. ఈ జాబ్ మేళాకు దేవరకొండ డివిజన్ పరిసర ప్రాంత నిరుద్యోగ యువత 100 మందికి పైగా పాల్గొన్నారు. ఈ జాబ్ మేళాకు రాము చౌహాన్ ఎల్ఐసి దేవరకొండ సీనియర్ మేనేజర్ ముఖ్యఅతిథిగా హాజరై ఇలాంటి జాబ్ మేళాను విద్యార్థుల సద్వినియోగపరచుకోవాలని పేర్కొన్నారు. జాబ్ మేళాలో ఎంపికైన విద్యార్థుల జాబితాను త్వరలో ప్రకటిస్తామని ఎం ఎస్ ఎన్ సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి కోటయ్య,టీఎస్ కేసి కోఆర్డినేటర్ సి.లింగమయ్య,మెంటర్ ఆర్ శివకృష్ణ, వి యాదయ్య తదితర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

### గుడిపల్లి ఎస్ ఐ డి నరసింహులు



**పెద్ద అడిశర్లపల్లి,24మార్చి ప్రభాతవార్త:** క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీర ధారుధ్యానికి, మంచి ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడుతాయని గుడిపల్లి ఎస్సై డి నరసింహులు అన్నారు, మంగళవారం నాడు శ్రీరామ నవమికి సందర్భంగా స్థానిక సర్పంచ్ తూటిపల్లి సత్తమ్మ నగేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు,ఈ సందర్భంగా గుడిపల్లి ఎస్సై డి నరసింహలు మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, యువతలో స్నేహభావాన్ని పెంపొందిస్తూ ఐక్యతను, నాయకత్వ లక్షణాలను వ్యక్తుల మధ్య స్నేహభావం పెంపొందడంలో క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. పోటీల్లో ఓడిన వారు నిరుత్సాహం చెందకుండా రాబోయే ఆటల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. విద్య అనేది మనిషికి జ్ఞానాన్ని ఇచ్చి ఎలా మెరుగుపరుస్తుందో అదే విధంగా క్రీడలు కూడా మన జీవితానికి ఎన్నో పాఠాలు నేర్పిస్తాయన్నారు. విద్యతో పాటు క్రీడలు కూడా మనలో భాగస్వామ్యం అయినప్పుడు పరిపూర్ణత గల మనిషిగా అభివృద్ధి చెందుతారన్నారు. క్రీడలతో పాటు విద్య, ఉద్యోగాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు, అందుకు తల్లిదండ్రులు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పిట్టల యాదగిరి, నిమ్మల సత్యనారాయణ, మాజీ అక్కంపల్లి సొసైటీ చైర్మన్ తాళ్ల మల్లయ్య, పిట్టల మొగులయ్య, జినుకల అంజయ్య, బుయ్య కొట్టి, బైరు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రామోత్సవం

## శ్రీరాముని గుణగణాల అద్భుత వర్ణన

### నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 24



విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నార్కట్ పల్లి హనుమన్ దేవాలయంలో రామోత్సవం కార్యక్రమం ఘనంగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా నల్గొండ జిల్లా విశ్వహిందూ కార్యదర్శి సంపత్ వర్మ వ్యవహరించారు. శ్రీరాముని గుణగణాల గురించి చాలా గొప్పగా వివరించారు . శ్రీరాముడు మూర్తిభవించిన ధర్మ స్వరూపుడు ,ఏకపత్ని వ్రతుడు, పితృ వాక్య పరిపాలన దక్షుడు, ప్రజలను కన్నబిడ్డల వలె పరిపాలించిన ఉత్తమ లక్షణాలు కలవాడు అని, అలాగే సామాజిక సామరస్యత, కుటుంబ వ్యవస్థ యొక్క ఔన్నత్యం, పర్యావరణ పరిరక్షణ,స్వదేశీ వస్తువుల వాడకం, పౌరునిధుల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా సంఘటన మంత్రి వంశీ, నార్కట్ పల్లి ప్రఖండ అధ్యక్షుడు దాసరి వీరమల్లు, కార్యదర్శి మాడుగుల వెంకటరావు, ఉపాధ్యక్షుడు సోమ వెంకట్ రెడ్డి, బిల్లకంటి శ్రీకాంత్, కొత్త నరసింహ, సంపత్, ఉపేంద్రచారి, సంతోష్ మహేష్ తదిరులు పాల్గొన్నారు

## గుడిపల్లి లో దివ్యాంగులకు బస్సు పాస్ మేళ

**పెద్ద అడిశర్లపల్లి, 24 మార్చి ప్రభాతవార్త:** గుడిపల్లి మండల కేంద్రంలో వికలాంగుల కోసం దివ్యాంగులకు బస్సు పాస్ మేళా మన ఊరు గుడిపల్లి స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ఉచిత బస్ పాసు మేళ కార్యక్రమాన్ని గుడిపల్లి సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి గారి చేతుల మీదుగా అర్హులైనటువంటి వికలాంగులకు బస్ పాస్ లను అందించడం జరిగింది. గ్రామ సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఇట్టి బస్ పాస్ సౌకర్యాన్ని కల్పించిన టీజీ ఆర్టీసీ దేవరకొండ డిపో మేనేజర్ పడాల సైదులు గారికి, మన ఊరు గుడిపల్లి స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యులు పానుగంటి ప్రవీణ్, బోయ శ్రీనివాస్ రెడ్డి, పానుగంటి శ్రీను, సముద్రాల శేఖర్, పడాల సైదులు, ఒర్సు రవీందర్, గణపురం లింగయ్య, సల్మాన్ రాజ్, గోలి ఈశ్వర్ సభ్యులందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మన ఊరు గుడిపల్లి స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యులు సముద్రాల శేఖర్, గోలీ ఈశ్వర్, గ్రామ పెద్దలు విడియాల వెంకటేశ్వర్లు,వట్టపు గిరి తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

## విద్యుత్ షాక్ తో రైతు మృతి



**నేరేడుచర్ల, మార్చి 24 ప్రభాతవార్త**

వ్యవసాయ క్షేత్రంలోని విద్యుత్ వైర్ తగిలి మండలంలోని దిర్శించర్ల గ్రామానికి చెందిన చెన్నబోయిన గోపయ్య (37) మంగళవారం మృతి చెందాడు. ఎస్ఐ రవిందర్ తెలిపిన వివరాల ప్రకారం దిర్శించర్ల గ్రామానికి చెందిన చెన్నబోయిన గోపయ్య ఉదయం 10 గంటల సమయంలో దిర్శించర్ల గ్రామ శివారులోని తన బావమరిది మోదాల సాయికి చెందిన వరి పొలం ను మిషన్ తో కోయించే క్రమంలో బోరు మోటర్కు ఉన్న కరెంటు వైర్ ను పక్కకు తీస్తున్నాడు. ఆ సమయంలో ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగిలి గోపయ్య అక్కడికక్కడే మృతి మరణించాడు. మృతుని భార్య అనూష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, మృతునికి ఒక కూతురు, ఒక కుమారుడు ఉన్నట్లు తెలిపారు.

## వృద్ధురాలి మృతదేహానికి రీపోస్టుమార్టం

**హుజూర్ నగర్ క్రైమ్, మార్చి 24, ప్రభాతవార్త:**

ఇటీవల మృతి చెందిన గోవిందాపురం కాలనీకి చెందిన వృద్దురాలు మృతి పై సందేహం ఉన్నదనే కుటుంబ సభ్యుల ఫిర్యాదు తో రిపోస్టు మార్టం నిర్వహించారు. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణం లోని గోవిందపురం కాలనీకి చెందిన లక్ష్మల్ల భాగ్యమ్మ (85) హైదరాబాదులోని చైతన్యపురి పరిధిలోని ఓ వృద్ధాశ్రమం లో ఆశ్రయం పొందుతూ అక్కడ ఈ నెల15 మృతి చెందింది. మృతదేహాన్ని పట్టణంలోని గోవిందాపురం లోని వ్యవసాయ క్షేత్రం ఖననం చేశారు. మృతురాలి కుమారుల్లో ఒకరైన లక్ష్మల్ల మధు తన తల్లి మరణం పై అనుమానం ఉన్నదని హైదరాబాదులోని చైతన్యపురి పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు ఉస్మానియా ఆసుపత్రికి చెందిన వైద్య బృందం తో గోవిందాపురం చేరుకుని తాసిల్దార్ బండా కవిత సమక్షంలో వ్యవసాయ క్షేత్రం లో నే రీపోస్టు మార్టం నిర్వహించారు. అవాంఛిత ఘటనలు జరగకుండా స్థానిక పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



**మాడుగులపల్లి, మార్చి 24 ప్రభాత వార్త**

గుర్తు తెలియని వాహనం ఢికొని వ్యక్తి మృతి చెందిన ఘటన ఆలస్యం గా వెలుగు చూసింది. ఎస్ ఐ క్రిష్ణయ్య తెలిపిన వివరాల ప్రకారం, మండలంలోని గురప్ప గూడెం గ్రామానికి చెందిన, నిమ్మ నాగయ్య (55) నార్కెట్ పల్లి రహదారి పై రాత్రి పూట నడుచుకుంటూ మిర్యాలగూడ వైపు వెళుతున్న క్రమంలో కుక్కడం సెల్వెంట్ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢికొని మృతి చెందినట్లు, స్థానికులు, మృతుడి భార్య నిమ్మ నాగమణి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

**ఉద్యోగ ప్రకటన**

SRIKRISHNA ENTERPRISES
NARKET PALLY-NALGUNDA-
9390749700
fikrichg 3285!!gmail.
Notification No-01,
TS model schools నందు ఖాళీగా ఉన్న ఈ క్రింది పోస్టులకు భర్తకి అర్హులన అవ్వాళ్ళుల నుండి ధరఖాస్తులు కోరడమైనది.
1) పోస్టు వివరాలు.. DED డిగ్రీ అర్హత వయస్సు : 18-42 ఒక పోస్ట్, జీతం రూ.19,500. Night watchmen ఒక ఖాళీ, టెన్త్ పాస్ విద్యార్హత, వయస్సు స 18-42, జీతం రూ.15,600. దరవాస్తు విధానం కేవలం ఆఫ్లైన్ మాత్రమే (సంస్థ Adlers దగ్గర Application forn తీసుకుని అన్ని డాక్యుమెంట్స్ సబ్మిట్ చేయ వలసిందిగా కోరుచున్నాము. దరఖాస్తు తేదీ గురువారం (26-03-26 రోజు మధ్యాహ్నం 3 నుంచి 7గంటల వరకు మాత్రమే.
**స్థలం : అయ్యప్పస్వామి కాలనీ, నార్కెట్ పల్లి, నల్లగొండ, 9390749700**

## కె ఆర్ ఆర్ కళాశాలలో జాబ్ మేళా



**కోదాడ, మార్చి 24,ప్రభాతవార్త :**

స్థానిక కె.ఆర్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల లో మంగళవారం "లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్ సౌజన్యంతో ఉద్యోగం మేళాకార్యక్రమం నిర్వహించారు. ప్లేస్ మెట్ ఆఫీసర్ జి.సైదులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏడు కంపెనీలు పాల్గొన్నాయి. కంపెనీల బీళి మేనేజర్ మనోజ్ డిగ్రీ పూర్తిచేసిన నిరుద్యోగుల నైపుణ్యాల ఆధారంగా ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయన్నారు.ఈ కార్యక్రమంలో సుమారు యాభై మందికి పైగా అభ్యర్థులు పాల్గొన్నారు.వీరిలో పదిమంది అభ్యర్థులు ఉద్యోగ అవకాశాన్ని పొందారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. హడాస రాణి మాట్లాడుతూ కష్టపడి చదువుకుంటే విద్యార్థులకు అవకాశాలు వస్తాయన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.చందా అప్పారావు మాట్లాడుతూ జాబ్ మేళా అవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యపకేతర సిబ్బంది,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## గేమ్యానాయక్ తండాలో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు

పెద్దవూర మార్చి 24 ప్రభాతవార్త



మండల పరిధిలోని గేమ్యానాయక్ తండాలో బాలల పరిరక్ష బాలల పరిరక్షణ కమిటీని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో 18 సంవత్సరాలలో పు పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలు,బాల్యవివాహాలు, ఫోక్సో చట్టం , అక్రమ దత్తత, శిశు విక్రయాల గురించి అవగాహన కల్పించారు. ఈ కమిటీ ప్రతి నెలా పంచాయతీ సెక్రటరీ సమక్షంలో నిర్వహించుకోని గ్రామంలో పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. బడి బయట వున్న పిల్లలు ను గమనించాలని, 18 సంవత్సరాల నిండకుండా వివాహాలు చేయ్యవద్దని చెప్పడం జరిగింది. ఈ సమావేశంలో సర్పంచ్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ శీ.వెంకాయమ్మ. , పంచాయతీ సెక్రటరి శంకరయ్య, గ్రామ పోలీస్ అధికారి, ఆషా, అంగన్వాడీ టీచర్లు కౌసల్య, శారద, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## ముందస్తు అరెస్టులను ఖండిస్తున్నాం



**తుర్కపల్లి, మార్చి 24 ప్రభాతవార్త**

ముందస్తు అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు వడ్డెర సంఘం నాయకుడు ఒర్సు బిక్షపతి అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో వడ్డెర సంఘం నాయకులు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపునివ్వడంతో వారిని పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టినటువంటి వడ్డెర కార్పొరేషన్ కి వెయ్యి కోట్ల బడ్జెట్ను ఏర్పాటు చేస్తామని చెప్పి గాలికి వదిలేసారని అన్నారు. వడ్డెరలను బీసీ ఏ నుండి తొలగించి ఎస్టీ జాబితాలో చేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన వారిలో వల్లపు మహేందర్ ,ఇరగదిడ్ల కర్ణాకర్ ఉన్నారు

## శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయ కార్యవర్గం ఎన్నిక



**నడిగూడెం, మార్చి 24, ప్రభాతవార్త :**

స్థానిక శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయ శాశ్వత సభ్యులు మంగళవారం సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా నడిగూడెం సర్పంచ్ దున్న శ్రీనివాస్, అధ్యక్షులుగా పందిరి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మేకల వీరబాబు, ఉపాధ్యక్షులుగా భోనగిరి ఉపేందర్, కాసాని శివకృష్ణ, దున్న సుధాకర్, కన్నెబోయిన మురళి, సంయుక్త కార్యదర్శులుగా పల్లపు నాగేశ్వరరావు, జూలూరి వీరాచారి, గునుగుంట్ల శివకృష్ణ, ప్రచార కార్యదర్శులుగా కాసాని వెంకటేష్, పుట్టా వీరబాబు, బొల్లం ఎల్లేష్, కోశాధికారిగా కొప్పుల శేఖర్ రెడ్డి మరో 10 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని కమిటీ సభ్యులు హామీ ఇచ్చారు.

## బి ఆర్ఎస్ నాయకుల అరెస్ట్



**నడిగూడెం, మార్చి 24, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ చలో అసెంబ్లీ ముట్టడికి వెళుతున్న భారత రాష్ట్ర సమితి మండల నాయకులను మంగళవారం నడిగూడెం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని, ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో ప్రభుత్వము విఫలమైందని నిరసిస్తూ శాంతియుతంగా చలో అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామికమని నడిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు భోనగిరి ఉపేందర్ అన్నారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని పేర్కొన్నారు. అరెస్ట్ అయిన వారిలో ఆ పార్టీ నాయకులు మేకల వీరబాబు, వల్లెపు శ్రీనివాస్, జలీల్, పాల బోయిన నాగరాజు, నరేష్, మహేష్ తదితరులు ఉన్నారు.

## ముమ్మరంగా రబీ వరి కోతలు ప్రారంభం



**మునగాల, మార్చి 24, ప్రభాతవార్త :**

మునగాల మండల కేంద్రంలో రబీ వరి కోతలు ముమ్మరంగా ప్రారంభమయ్యాయి. రబీ సీజన్లో నేటి వరకు చీడపీడలు తెగుళ్ళ కు పిచికారి చేసిన రైతులు దిగుబడి విషయాని కొస్తే భారీగా పెరిగినట్లు తెలుస్తుంది. సుమారు 40 నుండి 50 బస్తాల దిగుబడి వస్తున్నట్లు రైతులు తెలుపుతున్నారు. పెట్టిన పెట్టుబడులకు కౌలు చేస్తున్న రైతులకు కొంతమేరకు మిగులుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు రేటు అనుకూలంగా ఉన్నట్లు తెలిపారు. కోతల సమయంలో వాతావరణం అనుకూలించాలని రైతులు వాతావరణ వైపు వాతావరణ సూచనలను అనుసరించడం జరుగుతుంది. తీరా పంట కోసే సమయంలో వాతావరణం లో మార్పులు కలగడం రైతుల గుండెల్లో గుబెలు పుట్టిస్తున్నాయి. ధాన్యం ధరలు తగ్గకుండా ఉండాలని పలు రైతులు కోరుకుంటున్నారు.




## ప్రాథమిక పాఠశాలకు ఫ్యాన్ల బహుకరణ



**నడిగూడెం, మార్చి 24, ప్రభాతవార్త :**

మండలంలోని రత్నవరం ప్రాథమిక పాఠశాలకు మండవ వెంకయ్య జ్ఞాపకార్థం ఆయన కోడలు మనుమలు మండవ నాగమణి, గోపి, వెంకటేష్ లు దాతృత్వం తో రెండు సీలింగ్ ఫ్యాన్ లను (5000 రూపాయలు విలువచేసే) మంగళవారం బహుకరించారు. సర్పంచ్ దాట్ల నాగేశ్వరరావు చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంద పుల్లయ్య, ఉపాధ్యాయులు మొలుగూరి కరుణ కు ఫ్యాన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ పి నందిగామ రామారావు, గ్రామ పెద్దలు పోలంపల్లి వెంకటేశ్వర్లు, కాసాని శ్రీనివాస్ రావు, పోలంపల్లి నాగేశ్వరరావు ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయురాలు అనంతు.త్రివేణి, ఆయా కనకం స్వాతి, అంగన్వాడీ టీచర్ కమలమ్మ, ఆయాలు గురవమ్మ సాయమ్మ, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి నిరసన

**నడిగూడెం, మార్చి 24, ప్రభాతవార్త :**

రిటైర్డ్ ఉద్యోగుల హక్కులను కాలరాసే విధంగా పెన్షన్ వాలిడేషన్ యాక్ట్ ను ప్రవేశపెట్టి ఆమోదించిన చట్టాన్ని రద్దు పరచాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న జరప తలపెట్టిన నిరసన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల శాఖ అధ్యక్షుడు ఎండి ఖలీల్ అహ్మద్, కార్యదర్శి బాలాజీ, ఇబ్రహీం, అనంత రాములు కోరారు. పెన్షనర్లు ఫ్యామిలీ పెన్షనర్లు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన దినోత్సవాన్ని విజయవంతం చేయాలన్నారు. మండల కేంద్రాల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన చట్టాన్ని రద్దు చేసేంతవరకు ఉద్యమించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలపాలన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాలన్నారు. ఆల్ ఇండియా పెన్షనర్స్ ఫెడరేషన్ మేరకు తెలంగాణ రాష్ట్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం సూచనల మేరకు నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. సమస్యల పరిష్కారానికి పోరాటం చేయాలన్నారు.

## ఫీజు రియంబర్స్మెంట్ విడుదలకు ఆందోళన

**నడిగూడెం, మార్చి 24, ప్రభాతవార్త**

:పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళనకు సిద్ధమవుతున్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్కు ఇవ్వాల్సిన పెండింగ్ నిధులను కూడా విడుదల చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఫీజు రియంబర్స్మెంట్ విడుదలకు సంబంధించి ఈనెల 25, 26 తేదీలలో డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలల బందుకు పిడిఎస్ యు రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వము బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 8.7 శాతం మాత్రమే నిధులు కేటాయించారని విద్యా రంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈనెల 25, 26 తేదీలలో డిగ్రీ, పీజీ, బీఫార్మసీ, బీఈడీ, ఇంజనీరింగ్, మేనేజ్మెంట్ కాలేజీ లా బందుకు పిడిఎస్ యు పిలుపునిచ్చింది. ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో ఇంజనీరింగ్ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు నష్టపోతున్నారని విద్యార్థి సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆందోళనకు సిద్ధం అవుతున్నారు.

# 29 మంది ఎస్పీఎఫ్ పోలీసుల రక్తదానం

నాగార్జునసాగర్ ప్రభాతవార్త మార్చి 24

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా నాగార్జునసాగర్ కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ( ఎస్ పి ఎఫ్) ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో 29 మంది ఎస్పీఎఫ్ పోలీసులు రక్తదానం చేశారు, రక్తదానం చేసిన పోలీసులకు మహారాజుల సేవా సంఘం సభ్యులు పండ్లు బిస్కెట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ కమాండెంట్ డివి భాస్కరరావు మాట్లాడుతూ రక్తదానం ఒక మహోన్నతమైన సేవ అని ఇది ప్రాణాలను రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఒక యూనిట్ రక్తం ముగ్గురి ప్రాణాలను కాపాడటంలో సహాయపడుతుందని



అన్నారు, ఇది గుండె జబ్బుల ప్రమాదం నుంచి రక్షిస్తుందని ఐరన్ స్థాయిలను క్రమబద్ధీకరించడం మరియు కొత్త రక్త కణాలు ఉత్పత్తికి ఉపయోగపడుతుంది అని అన్నారు, డ్యాం ఆర్ ఐ జి శ్రీనివాసరావు మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో ప్రమాదాలు జరిగినప్పుడు శస్త్ర చికిత్సల సమయంలో ఇది జీవనాధారం అని అన్నారు, కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రి సీఎంఓ డాక్టర్ హరికృష్ణ మాట్లాడుతూ క్రమం తప్పకుండా రక్తదానం చేయడం ద్వారా ఆసుపత్రుల్లో రక్తం యొక్క నిలువ స్థిరంగా ఉండి అత్యవసర సమయాల్లో కొరత లేకుండా ఉంటుందని ఎంతో మంది ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుందని అన్నారు. రక్త దాతలకు పండ్లు బిస్కెట్స్ పంచిపెట్టిన మహారాజుల సేవా సంఘం సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీఎఫ్ కమాండెంట్ డివి భాస్కరరావు, డ్యామ్ ఇన్స్పెక్టర్ జి శ్రీనివాసరావు, జెన్కో ఇన్స్పెక్టర్ ఎన్ఎస్ ప్రతాప్ నాయుడు, కమలా నెహ్రూ ఆసుపత్రి సీఎంఓ డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ జయంత్ అభయానందన్, రక్త నిల్వకేంద్రం సిబ్బంది వీరబాబు, ఏ రాజు, దుర్గయ్య, మహారాజుల సేవా సంఘం సభ్యులు నకులరావు, బద్రి, శివ ,సతీష్ లు పాల్గొన్నారు.

## పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపొందించాలి



త్రిపురారం, మార్చి 24. ప్రభాతవార్త:.

భారత ఎన్నికల కమిషన్ మా ర్గనిర్దేశాల మేరకు అర్హులైన ఓటర్లందరిని ఓటర్ జాబితాలో చేర్పించడంతోపాటు తప్పుల్లేని ఓటర్ల జాబితా ను పారదర్శకంగా రూపొందించాలని తహశీ ల్దార్ గాజుల ప్రమీల అన్నారు. మంగళవారం మండలంలోని కంప సాగర్ ఆదర్శ పాఠశాలలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా ప్రక్షాళన(శిఐఆర్)లో భాగంగా సూపర్వైజర్లు, బూత్ స్థాయి అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఏప్రిల్ లో చేపట్టనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలోఓటరు జాబితాను శుద్ధికరించి చనిపోయిన ఓటర్లను తొలగించడంతోపాటు, డబల్ ఓటర్లను గుర్తించి వాటిని తొలగించాలన్నారు. శిక్షకులు పాపిరెడ్డి, పరశురాం గౌడ్ లు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా 30 రోజులుపాటు ఓటరు జాబితా ప్రక్షాళన పై కేటాయించిన సూపర్వైజర్ల పర్యవేక్షణలో బూత్ స్థాయి అధికారులు ఎన్నికల కమిషన్ అందించే సమగ్ర సమాచార నివేదిక ఆధారంగా 2002 ఓటర్ జాబితా ప్రామాణికంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఓటర్ కు సమాచార పత్రాన్ని అందజేసి ఓటర్ల నుండి పూర్తి సమాచారం సేకరించాలన్నారు. వయోజనులైన ఓటర్లందరూ ఓటర్లుగా నమోదయ్యేలా చూడాలన్నారు. తప్పుడు ఓట్లను గుర్తించి వాటిపై క్షేత్రస్థాయిలో విచారణ చేసి అనర్హు లుంటే తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలోఆర్ ఐ లు గుండెబోయిన సైదులు యాదవ్, బ్రహ్మదేవర సంతోష్, బూత్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ఫైళ్ళ క్లియరెన్స్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి:.

త్రిపురారం,మార్చి 24. ప్రభాతవార్త:.

రెవిన్యూ సేవల్లో భాగంగా వివిధ సమస్యలపై వచ్చిన సమస్యలపై రూపొందించిన ఫైళ్లను వెంటనే క్లియర్ చేసేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెం పాటి అన్నారు. మంగళవారం స్థానిక తహశీ ల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్, వాటి పై తీసుకుంటున్న చర్యలు ప్రాధాన్యత క్రమంలో వాటి పరిష్కారం తదితరపలు అంశాలపై తహశీ



ల్దార్ గాజుల ప్రమీలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన కార్యాలయాన్ని పరిశీలించి పరిసరాల పరిశుభ్రత తో పాటు, ఫైళ్ళ ను భద్రపరిచే విధానం, కంప్యూటర్స్, ఫైళ్లపై ఎ లాంటి దుమ్ము దూ లి చేర కుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భూభారతి కార్యక్రమంలో భాగంగా డివిజన్ పరిధిలో త్వరలో చేపట్టనున్న స్పెషల్ డ్రైవ్ కార్యక్రమానికి ఫైళ్లను సిద్ధం చేయాలన్నారు. రైతులతో మాట్లాడుతూ రెవిన్యూ సేవలపై ఆరా తీశారు. రైతులకు పారదర్శకమైన, మెరుగైన, నాణ్యమైన రెవెన్యూ సేవలు అందించాలని నిర్దిష్ట గడువులోపు ఫైళ్లను క్లియర్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు గుండెబోయిన సైదులు యాదవ్, బ్రహ్మదేవర సంతోష్, సీనియర్ అసిస్టెంట్ మతీన్ బాబా తదితరులున్నారు.

## మైనర్ డ్రైవింగ్ పై కఠిన చర్యలు



త్రిపురారం, మార్చి 24. ప్రభాతవార్త:.

మైనర్ డ్రైవింగ్ చట్ట విరుద్ధమని అందుకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హాలియా పోలీస్ సర్కిల్ ఇన్స్ పె క్టర్ సతీష్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో మైనర్ డ్రైవింగ్ పై నిర్వహించినప్రత్యేక డ్రైవ్ లో ఆయన మాట్లాడుతూ మైనర్ డ్రైవింగ్ ప్రాణాలకు ప్రమాదకరమని, తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించి ఇతరుల ప్రాణాలకు ప్రమాదం కలిగించే మైనర్ డ్రైవింగ్ ల ను నియంత్రించాలన్నారు. మీ నిర్లక్ష్యం మీ పిల్లల ప్రాణాలకు మాత్రమే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదం కలిగిస్తుందన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఇలాంటి ప్రత్యేక డ్రైవ్ లో నిరంతరం కొనసాగిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించి సురక్షితంగా ఉండాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన మైనర్లు వాహనాలు నడిపితే రూ 25,000/ వరకు జరిమానా విధించడంతోపాటు, వాహనం రిజిస్ట్రేషన్ రద్దు, తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం, అవసరమైతే జైలు శిక్ష కూడా విధిస్తా ర న్నారు. ఈ ప్రత్యేక డ్రైవ్ లో మైనర్లు నడిపిన 18 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని, మైనర్ తో పాటు తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ క్రైగూ రి నరేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

హాలియా, ప్రభాతవార్త, మార్చి 24:

హాలియా మున్సిపాలిటీ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన రవీందర్ రెడ్డిని మండల కాంగ్రెస్ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డిని శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. సన్మానించిన వారిలో కాంగ్రెస్ నాయకులు గడ్డం రమణయ్య, మద్దిమడుగు కిషోర్, నామ లింగయ్య, నకిరేకంటి సైదులు తదితరులు ఉన్నారు.

# నాగార్జున సాగర్ వార్త

## జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపికైన డి ఏ వి హైస్కూల్ విద్యార్థి

నాగార్జునసాగర్ ప్రభాతవార్త మార్చి 24



డి ఏ వి హైస్కూల్ 9వ తరగతికి చెందిన విద్యార్థి దొరై సాత్విక్ రాజ్ జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపిక. ఫిబ్రవరి 20నుంచి 23 వరకు మహబూబ్ నగర్ లో జరిగిన రాష్ట్రస్థాయి నెట్ బాల్ కాంపిటీషన్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి బాయ్స్ టీంకు ఎంపికైనట్లుగా పాఠశాల పి ఈ టి ఏ సాయికృష్ణ తెలిపారు. మార్చి 27 నుంచి 29 వరకు ఉత్తరప్రదేశ్ లోని ముజఫర్ నగర్ జిల్లాలోని శ్రీ ప్యారేజీ మహారాజ్ స్పోర్ట్స్ అకాడమీలో జరగనున్న 38వ జూనియర్ జాతీయస్థాయి నెట్ బాల్ ఛాంపియన్షిప్ నాలుగవ ఫాస్ట్ 5 జూనియర్ పోటీలలో తెలంగాణ జట్టు తరఫున ఆడనున్నట్లుగా తెలిపారు. నెట్ బాల్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి తెలంగాణ జాతీయ బాలుర జట్టుకు ఎంపికైన దొరై సాత్విక్ రాజ్ ను నాగార్జునసాగర్ జెన్కో సి ఇ వి మంగేష్ కుమార్, ఎస్ ఇ బి రఘురాం, సివిల్ ఎస్ సి డి రామకృష్ణారెడ్డి, ఈ సత్య శివకుమార్, జి ఆర్ కే ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జే పవన్ కుమార్, పి ఈ టి ఏ సాయికృష్ణ, ఉపాధ్యాయులు మరియు తోటి విద్యార్థులు అభినందించారు.

## 108 అంబులెన్స్ ను తనిఖీ చేసిన రాష్ట్ర క్వాలిటీ ఆడిట్ అధికారి

గుర్రంపోడు,మార్చి 24, ప్రభాతవార్త:



ఆరోగ్య, ప్రమాద అత్యవసర సమయాల్లో ప్రజల ప్రాణాలకు భరోసా కల్పించే ఏకైక వాహనం 108 అని, దీనిని నిత్యం అన్ని రకాల సౌకర్యాలతో ప్రజలకు అందుబాటులో ఉంచాలని రాష్ట్ర క్వాలిటీ ఆడిట్ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. ఈరోజు ఆయన గుర్రంపోడు 108ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 108 అంబులెన్సులలో ఉన్నటువంటి పరికరాల పనితీరును మరియు రికార్డులని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎప్పటికప్పుడు అన్ని పరికరాలు సక్రమంగా పనిచేసేలా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఈఎంఐ ప్రదీప్, సిబ్బంది వెలుగు సత్యనారాయణ, కావలి శివాజీ పాల్గొన్నారు.

## పెద్దవూరలో స్మశాన వాటిక కోసం ధర్నా

పెద్దవూర మార్చి 24 ప్రభాత వార్త



మండల కేంద్రంలో స్మశాన వాటిక కు స్థలంకరువై ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామానికి చెందిన ఆట్టెం అన్నపూర్ణ సోమవారం రాత్రి చనిపోవడంతో మంగళవారం దహన సంస్కరణ ఎక్కడ చేయాలని ఆమె బంధువులు హైదరాబాద్ నాగార్జునసాగర్ ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు దీనితో ట్రాఫిక్ స్తంభించిపోయింది తాసిల్దార్. ఆర్ఐ దండ శ్రీనివాస్ రెడ్డి ఎస్సై ప్రసాద్,పై అధికారులతో మాట్లాడిసర్పంచ్ చొరవతో కార్యక్రమాన్ని పూర్తి చేశారు భవిష్యత్తులో స్మశాన వాటిక కు ప్రభుత్వ భూములు కేటాయించి ఇలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని తహసిల్దార్ చెప్పారు.

# మునుగోడును కరువు మండలంగా ప్రకటించాలి

### ఎండిపోయిన వరి పంటకు ఎకరానికి 30 వేల నష్టపరిహారం చెల్లించాలి

**మునుగోడు మార్చి 24 ప్రభాతవార్త**

మండలానికి సాగు నీరు వనరు లేక ఈ మండలంలోని రైతులు వర్షాలపై ఆధారపడి వ్యవసాయం సాగుచేసి గత కొన్ని సంవత్సరాలుగా నష్టపోతున్న రైతులను ఆదుకునేందుకు మునుగోడు మండలాన్ని కరువు మండలం గా ప్రకటించి పంట వేసి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . మంగళవారం మండల కేంద్రంలోని సిపిఐఎం కార్యాలయంలో నిర్వహించిన మండల కంటి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వేల రూపాయలు ఖర్చుపెట్టి సాగు చేసుకున్న వరి పంటకు అవసరమైన భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో ఎండిపోయిన ప్రతి ఎకరానికి 30



వేల నష్టపరిహారం చెల్లించాలి అని ప్రభుత్వాన్ని కోరారు. యాసంగి సీజన్ లో వరి పంట సాగుచేసిన రైతులకు ఒకపక్క భూగర్భ జలాలు అడుగంటి పోవడం , మరోపక్క విద్యుత్ సరఫరా సక్రమంగా లేక పంట పొలాలన్నీ పూర్తిగా ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ఉన్న పంటను కాపాడుకునేందుకు విద్యుత్ కొరత లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు .యూరియాను కొనుగోలు చేసేందుకు స్లాట్ బుకింగ్ విధానంతో రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారని రాబోయే ఖరీఫ్ సీజన్ లో యూరియా కొనుగోలు చేసేందుకు స్లాట్ బుకింగ్ విధానం రద్దు చేసి పాత పద్ధతిలో యూరియాను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. మునుగోడు నియోజకవర్గానికి సాగునీరు అందించేందుకు డిండి ప్రాజెక్ట్ , చర్లగూడెం ప్రాజెక్టు పనులను పూర్తి చేసేందుకు అధిక నిధులను కేటాయించి పనులలో వేగవంతం పెంచాలని ప్రభుత్వానికి సూచించారు . ఉదయ సముద్రం నుండి రెండు కాల్వ పనులను పూర్తి చేసి మునుగోడు మండలంలోని చెరువులను నింపాలని సూచించారు . ఈ ఏడాది యాసంగి వరి పంట సాగు చేసి నష్టపోయిన రైతులను రెవిన్యూ వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాలలో పంటల పరిశీలన చేసి ఎకరానికి 30 నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . నేను పక్షంలో పెద్ద ఎత్తున రైతులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో సిపిఐఎం మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, మండల కమిటీ సభ్యులు మిర్యాల భరత్, వరికుప్పల ముత్యాలు, వేముల లింగస్వామి, శివర్ల వీరమల్లు, యాట యాదయ్య, కొంక రాజయ్య తదితరులున్నారు.

# చండూరులో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయండి

**చండూరు,మార్చి24,ప్రభాతవార్త:**

చండూరు మున్సిపాలిటీలో తెలంగాణ పబ్లిక్ పాఠశాల ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్,మండల కమిటీ ఆధ్వర్యంలో చండూరు ఆర్డీవో కార్యాలయంలో డీఏవో పద్మకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం 2026-27 విద్యా సంవత్సరంనుండి ఆధునిక వసతులతో వంద తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను (టిపిఎస్) ప్రారంభించనుండగా.ఈ బడులు ప్రీ ప్రైమరీ నుండి 12 (కెజి టూ పిజి) తరగతులకు విస్తరిస్తాయి.ఈ పాఠశాలల్లో ఏవన్ బోధన,ఉచిత అల్పాహారం,పూర్తి స్టూడెంట్ కిట్‌లు, అందిస్తూ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం



సంతోషకరమని అన్నారు.ఈ పథకం కోసం రాష్ట్ర బడ్జెట్‌లో రూ.500 కోట్లు కేటాయించారని, అత్యాధునిక తరగతి గదులు,డిజిటల్ లెర్నింగ్,క్రీడా ప్రాంగణం కల్పిస్తారు కనుక ఈ తరహా స్కూల్ కోసం మన చండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అన్నివిధాల అర్హత కలిగి ఉన్నదని అన్నారు.నియోజకవర్గంలోని అన్ని మండలాలలో మోడల్ స్కూల్స్,గురుకులం, ఇంటిగ్రేటెడ్ స్కూల్ పేరిట ఇంటర్మీడియట్ వరకు ప్రభుత్వ విద్య అందిస్తున్నారని,ఒక్క చండూరు మండల కేంద్రంలోనే నాణ్యమైన వసతులతోకూడిన ప్రభుత్వ పాఠశాల లేనందున తెలంగాణ పబ్లిక్‌స్కూల్ చండూరులో ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు కొత్తపార్టీ సతీష్,మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, బిఆర్ఎస్‌పార్టీ మండల అధికార ప్రతినిధి బొడ్డు సతీష్ గౌడ్,పార్టీ మండల కార్మిక విభాగం అధ్యక్షులు చొప్పరి దశరథ యాదవ్,మున్సిపల్ కౌన్సిలర్ కొండ్రెడ్డి మధు, కర్నాటి మల్లేష్,ఇరిగి గురునాథం,ఇరిగి రామకృష్ణ,ఇడికోజు నాగరాజు,రాపోలు జగదీష్,ఎండి.గౌస్,ఎండి.అబ్దుల్,నాగార్జున,భూత రాజు వెంకన్న పడసనబోయిన పాండు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు

**చింతపల్లి,మార్చి24,ప్రభాతవార్త:**

అరెస్టులతో తమ ఉద్యమాన్ని ఆపలేరని బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు ఎల్లంకి అశోక్ అన్నారు.బిఆర్ఎస్ అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో మంగళవారం చింతపల్లి మండల బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్‌చేసి స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కళ్యాణలక్ష్మి పథకానికి తులం బంగారం,ఆసరా పెన్షన్లు పెంపు,కొత్తవారికి ఆసరా పెన్షన్లు,రైతులందరికీ రైతుబంధు,సంపూర్ణంగా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేసారు.రైతులకు సకాలంలో ఎరువులు,విత్తనాలు యూరియా సరఫరా చేయాలన్నారు.పేద ప్రజలకు దక్కవలసిన అన్ని సంక్షేమ పథకాలను వెంటనే అమలు



చేయాలని,లేనియెడల ఉద్యమాలను ఇంకా తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.అక్రమ అరెస్టులతో బిఆర్ఎస్ చేస్తున్న పోరాటాన్ని ఆపలేరని, ప్రజా సంక్షేమంకోసం పోరాటాలు తమకు కొత్త కాదన్నారు.అరెస్టు అయినవారిలో ముస్లిం మైనార్టీ జిల్లా నాయకులు ఖాలేదు.జాఫర్,మాసని పెద్దయ్య,సిద్దే స్వామి,ఊరే భాస్కర్, ఆదిమల్ల అశోక్,తదితరులు ఉన్నారు.

## మహాజన సభను సభ్యులుసద్వినియోగం చేసుకోవాలి

**ఆలేరు, మార్చి 24 (ప్రభాతవార్త):**



నేడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో నిర్వహించనున్న మహాజన,సభను ఆలేరు మండల సంఘం సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని సీఈఓ వెంకట్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘానికి చెందిన సభ్యులు మార్చి నెలాఖరు నాటికి సంఘ ఆర్థిక లావాదేవీలు, లెక్కలు, లాభనష్టాలపై సమగ్రంగా చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. సంఘం ప్రస్తుత పరిస్థితి, సభ్యులకు లభిస్తున్న ప్రయోజనాలు, భవిష్యత్ కార్యాచరణపై ఈ మహాజనసభలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. కాబట్టి సభ్యులందరూ హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.




## ఎస్సీ యువతకు సబ్సిడి లోన్‌లకు ధరఖాస్తుల ఆహ్వానం

**చండూరు,మార్చి24,ప్రభాతవార్త:**

షెడ్యూల్ కులాల కార్యాచరణ ప్రణాళిక 2026-27 కు సంబంధించిన ఎస్ సి యువత సబ్సిడీలోన్లకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ బండి యాదగిరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా విద్యుత్ ద్విచక్ర వాహనాలు,విద్యుత్ మూడు చక్రాల వాహనాలు,సోలార్ యునివర్సల్ పంపు కంట్రోల్,వ్యవసాయ సంబంధిత పథకాలు 60శాతం నుండి 90శాతం వరకు సబ్సిడీపై అందించబడుతుందని తెలిపారు.ఆసక్తి కలిగినవారు ఈ నెల 24వ తేదీ లోపల ఆన్లైన్ ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓబిఎంఎంఎస్ పూర్తి దరఖాస్తులకు సంబంధిత పత్రాలు జతచేసి దరఖాస్తును ఎంపీడీవోకార్యాలయంలో,పట్టణ ప్రాంతాలవారు మున్సిపల్ కార్యాలయంలో లేదా జిల్లా ఎస్‌సి కార్పొరేషన్లో గానీ సమర్పించాలని తెలిపారు.మరిన్ని వివరాల కోసం పంచాయతీ కార్యదర్శులను గానీ ఎంపీడీవో కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.కాగా లోన్లకు దరఖాస్తు చేసుకోవటానికి నేడే చివరి రోజు కావటంతో ఆశావాహులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.దీనిపై ఎంపీడీవో మాట్లాడుతూ ఎస్‌సి కార్పొరేషన్ నుండి మాకు సమాచారం రాగానే పంచాయతీ కార్యదర్శులకు ఆయా గ్రామాలలో సమాచారం ఇవ్వాలని తెలిపామన్నారు.దరఖాస్తు చేసుకోవటానికి సమయం పొడగించే అవకాశం ఉందన్నారు.

## కార్యకర్తలు ఏకతాటిపై ఉండాలి

**చింతపల్లి,మార్చి24,ప్రభాతవార్త:**



సిపిఐ పార్టీ కార్యకర్తలు ఏకతాటిపై ఉండి, రాబోయే జెడ్పీటిసి,ఎంపిటిసి ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు పిలుపునిచ్చారు. చింతపల్లి మండలంలోని సిపిఐపార్టీ కార్యాలయంలో మంగళవారం మండల కౌన్సిల్ సమావేశం వేముల బుచ్చయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావుమాట్లాడుతూ గత ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు ఏకతాటిపై లేకపోవడం,కార్యకర్తలు అందరూ ఒకే నిర్ణయం తీసుకోకపోవడం వలన గ్రామపంచాయతీ ఎన్నికలు,సాధారణ ఎన్నికల్లో కొన్ని చోట్ల ఓటమి ఎదురైందని, కార్యకర్తలు అందరూ కలిసి రాబోయేఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలలో ఎవరికి మద్దతు ఇవ్వాలి అనే అంశం పైన ఖచ్చితమైన నిర్ణయం తీసుకొని పార్టీ గెలుపుకు కృషి చేయాలని అన్నారు.చింతపల్లి మండల కార్యదర్శి పోలే వెంకటయ్య,సహాయ కార్యదర్శి ఉజ్జిని అంజాలరావు మాట్లాడుతూ సీపీఐ పార్టీ సభ్యత్వం నమోదును మార్చి 31నాటికి పూర్తి చేయాలని,ఏప్రిల్ 1వ తేదీ నుంచి 10వ తేది వరకు సీపీఐ పార్టీ యొక్క నిధిని సేకరించాలని అన్నారు,పార్టీ నిధిని సేకరించడంలో కార్యకర్తలందరూ ముందుండి సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గసభ్యులు కోడిదాల వెంకటయ్య,పల్లపు లక్ష్మయ్య,షేక్ శంశోద్దీన్,మండల కౌన్సిల్ సభ్యులు ఇస్లావత్ పాప, ముద్దం దశరథ,చేపూరి వెంకటేష్,ఘనిపల్లి జితేంద్ర,ఘనిపల్లి రాములు,యాచారం శ్రీశైలం,కానూరు వీరయ్య,ముదిగొండ లక్ష్మయ్య,గుండ్లపల్లి ఇద్ది రాములు,వింజమూరి నరసింహ,కలకొండ వెంకటయ్య,ముస్కు వెంకటయ్య,బాదం మల్లేష్,క్రిష్టాఫర్,రామకృష్ణ, మెరుగు సత్తయ్య,పోలోజు బ్రహ్మాచారి,శెట్టిపల్లి సోమయ్య,తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో టీజీ ఎస్పీఎఫ్ సిబ్బంది 10 కిలోమీటర్ల పరుగు



యాదగిరిగుట్ట మార్చ్ 24 ప్రభాతవార్త

టీజీ ఎస్పీఎఫ్ డైరెక్టర్ జనరల్ స్వాతి లాక్రా ఆదేశాలు, కమాండెంట్ ఎన్. త్రినాధ్ సూచనల మేరకు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆలయ భద్రతా ఎస్పీఎఫ్ సిబ్బందికి మంగళవారం రోజు 10 కిలోమీటర్ల పరుగు నిర్వహించారు. తులసి కాటేజ్ నుండి మల్లాపురం వరకు సాగిన ఈ పరుగులో అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. సిబ్బందిలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ పెంపొందించడం మరియు భక్తులకు మెరుగైన భద్రత కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ కె. శేషగిరి రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రవి, ఏఎస్ఐ లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీలో రెండు పూటల ఫోటో తీసే విధానాన్ని రద్దు చేయాలి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు**

**నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 24** మంగళవారం రోజు నకిరేకల్ మండలంలోని నోముల గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు బొజ్జ వెంకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎర్రటి ఎండలో పనిచేస్తున్న ఉపాధి కార్మికులను పని ప్రదేశంలో నీరు నీడ సాకులు కల్పించాలని మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని పేదలకు దూరం చేసే కుట్రలో భాగంగా నిధులు తగ్గించడమే కాదు చేసిన పనులు వారం వారం వేతనాలు ఇవ్వకుండా ఉపాధి కార్మికులను తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుంది కేంద్ర బడ్జెట్లో రెండున్నర లక్షల కోట్లు ఉపాధి అవసరం ఉండగా నామమాత్రం నిధులు కేటాయించి చేతులు తూర్పుకున్నారు ముఖ్యంగా ఉపాధి హామీ చట్టం పేరు మారుస్తూ కొత్తగా విభజి రాంజీ బిల్లును పార్లమెంటులో చేయడం జరిగిందని కొత్తగా వచ్చిన ఈ బిల్లు ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వాలపై 40 శాతం భారాన్ని మోపడం జరిగింది కేంద్రం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు 40 శాతం నిధులు కేటాయించాలని రాష్ట్రం కొరవతో కేంద్ర ప్రభుత్వం కూడా ఇవ్వాల్సిన వాటాను ఇవ్వదని వివిజి రాంజీ బిల్లు లో పెట్టడం జరిగిందని



తెలియజేశారు కొత్త బిల్లులో అనేక మార్పులు తెచ్చి పనిచోట కార్మికులకు ఉదయం మధ్యాహ్నం రెండుసార్లు కంటికి సంబంధించిన ఫోటోలను తీయాలని నిర్ణయించడం మూలంగా పని ప్రదేశంలో నెట్టు రాకపోతే ఫోటో పడదు ఆరోజు చేసిన పనులకు వేతనాలు రావని ఇలాంటి దుర్మార్గమైన ఆలోచనలు చేసిన మోడీ ప్రభుత్వంపై వ్యవసాయ కార్మికులంతా తిరగబడాలని కొట్లాడి సాధించుకున్న ఈ చట్టాన్ని నిలబెట్టుకోవడం కోసం భవిష్యత్తులో జరిగే ఉద్యమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు లగిశెట్టి శ్రీనివాస్ వ్యవసాయ కార్మిక సంఘం నకరికల్లు మండల అధ్యక్షులు మర్రి బక్కయ్య సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ వెంకటయ్య మాచర్ల ఎల్లమ్మ గుండ్ల రాధిక మమత తదితరులు పాల్గొన్నారు




## మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**చిట్యాల, మార్చి 24, ప్రభాతవార్త**



మున్సిపల్ కార్మికుల పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కనీస వేతనం మున్సిపల్ కార్మికులకు అందించాలని, గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ జరిపే చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెలుతున్న కార్మికుల డి.సి.యం ర్యాలీ ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చేతి వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాల లక్ష్మయ్య, జిల్లా కమిటీ సభ్యులు మేడి శోభ, జనపాల జ్యోతి, యమున, అండాలు, ధనలక్ష్మి, వరమ్మ, కిషన్, శేఖర్, రమణ, నరేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖులను కలిసిన ఉరుమడ్ల కాంగ్రెస్ నాయకులు

**చిట్యాల రూరల్, మార్చి 24, ప్రభాతవార్త :**



తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, శాసనమండలి విప్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలను చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం తెలంగాణ శాసనసభ, శాసనమండలిలో మర్యాద పూర్వకంగా వేర్వేరుగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. స్థానిక సమస్యలు, అభివృద్ధి అంశాలపై వారితో చర్చించారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించాలని నాయకులను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, జిల్లా నాయకులు పల్లపు బుద్ధుడు, మాజీ ఉపసర్పంచ్ ఉయ్యాల లింగయ్య, నాయకులు జన్నపాల శ్రీను, మేడబోయిన శ్రీను, బోయ స్వామి, జన్నపాల రామ్ తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల ను అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలి

**చిట్యాల, మార్చి 24, ప్రభాతవార్త**

2011 జనాభా లెక్కల ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేసేందుకు కేంద్రప్రభుత్వం సిద్ధమవుతుండడంతో నల్గొండ జిల్లా చిట్యాల ను నియోజకవర్గ ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ నాయకుడు చికిలంమెట్ల అశోక్ డిమాండ్ చేశారు. జాతీయ రహదారి 65 పై అందరికి అందుబాటులో ఉన్నదనీ, తక్షణమే చిట్యాల మండల కేంద్రాన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంగా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు. గత 25 ఏళ్ల క్రితమే చిట్యాల మండల కేంద్రాన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం, అధికారుల దృష్టికి తీసుకుపోవడం, వార్తాపత్రికల ద్వారా గత ప్రభుత్వాల దృష్టికి కూడా తీసుకెళ్లి డిమాండ్ చేసినట్లు తెలిపారు.

## విద్యార్థి నాయకుల ముందస్తు అరెస్టు

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త మార్చి 24**

బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో నేడు నిర్వహించనున్న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నేపథ్యంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ బిఆర్ఎస్వి అధ్యక్షుడు వాడపల్లి నవీన్‌ను పోలీసులు తెల్లవారుజామున ఆయన నివాసం వద్ద అదుపులోకి తీసుకొని నార్కట్పల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తోందని బిఆర్ఎస్వి తీవ్రంగా ఖండించింది. ఎన్నికల సమయంలో విద్యార్థు లకు కేటాయిస్తామని చెప్పిన 15 విద్యాకు నిధులు, 2 లక్షల ఉద్యోగాలు, విద్యా భరోసా కార్డు, అలాగే నిరుద్యోగ భృతి స్కాలర్షిప్ ల విడుదల వంటి చదువుకుంటున్న విద్యార్థినిలకు స్కూటీలు వంటి పలు హామీలను బడ్జెట్‌లో ప్రస్తావించకపోవడం విద్యార్థుల్లో తీవ్ర ఆగ్రహానికి దారి తీసింది. ఈ హామీల



అమలు కోసం శాంతియుతంగా అసెంబ్లీ ముట్టడి చేపట్టాలని నిర్ణయించుకున్న విద్యార్థి నాయకులను ప్రభుత్వం ముందస్తుగా అరెస్టు చేయడం ప్రజా స్వామ్యానికి విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా, పోలీసు లను ఉపయోగించి విద్యార్థి ఉద్య మాలను అణచి వేయాలని రేవంత్ సర్కార్ కుట్ర పన్నుతోందని వారు తీవ్రంగా ఆరో పించారు. విద్యార్థుల హక్కుల కోసం పోరాటం కొన సాగుతూనే ఉంటుందని, ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు బిఆర్ఎస్వి ఉద్యమం ఆగదు అని విద్యార్థుల పక్షాన నిరంతరం గట్టిగళాన్ని వినిపిస్తామని తెలిపారు.

## ఎస్ఎఫ్ఐ నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడిగా ఆరూరి ప్రణీత్

**చిట్యాల రూరల్, మార్చి 24, ప్రభాతవార్త :**



భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నకిరేకల్ నియోజకవర్గ నూతన కార్యవర్గాన్ని సంఘం జిల్లా అధ్యక్షుడు నరేష్ ఆధ్వర్యంలో మంగళవారం నకిరేకల్ లో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. ఈమేరకు నూతన అధ్యక్షుడిగా చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన ఆరూరి ప్రణీత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా రంగ సమస్యలపై సమరశీల పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. భగత్ సింగ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థుల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. విద్యా రంగంలో ఉన్న సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటం చేసే ఏకైక విద్యార్థి సంఘంగా ఎస్ఎఫ్ఐ నిలుస్తోందని పేర్కొన్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం సమిష్టిగా ముందుకు సాగుతామని పిలుపునిచ్చారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## వ్యాధి నిరోధక టీకాలను సద్వినియోగపరుచుకోవాలి

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 24**



రాష్ట్ర ప్రభుత్వం పశువుల సంరక్షణ కొరకు వాటి ఆరోగ్య పరిరక్షణ కొరకు అందిస్తున్న గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను పశువుల సంరక్షకులు సద్వినియోగించుకొని లబ్ధి పొందాలని చెరువుగట్టు గ్రామ సర్పంచ్ నేతగాని కృష్ణయ్య అన్నారు. మంగళవారం మండలంలోని చెరువుగట్టు గ్రామంలో పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో పశువుల ఆరోగ్య పరిరక్షణ కొరకు 8వ విడుత ఉచిత గాలికుంటువ్యాధి నిరోధక టీకాలు, చికిత్స శిబిరాన్ని గ్రామ సర్పంచ్ నేతకాని కృష్ణయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన మాజీ చైర్మన్ రేగట్టే రాజశేఖర్ రెడ్డి, రేగట్టే తిమ్మారెడ్డి, ఉప సర్పంచ్ ఆమనగంటి జలంధర్ రెడ్డి, వార్డ్ సభ్యులు రేగట్టే లక్ష్మిమ్మ నర్సిరెడ్డి, కమ్మంపాటి వెంకటయ్య, కూకుట్ల శ్రీకాంత్, దాసోజు బిందు కోటి, చీర సత్తమ్మ రమేష్, దెందే లింగయ్య, మచ్చ లింగయ్య, వారాల సతీష్, మందుల లింగయ్య, గౌరిదేవి లక్ష్మయ్య, చీర లింగయ్య, బాలం నర్సింహా, వల్లూరి మల్లయ్య, కంకల యాదయ్య, దయ్యాల స్వామి, కప్పల శ్రీశైలు, వల్లూరి శివకుమార్, వల్లూరి శ్రీశైలు, గ్రామ రైతులు, గ్రామ ప్రజలు, జిల్లా పశువైద్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా కొనసాగుతున్న శ్రీరామ నవమి ఉత్సవాలు

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త మార్చ్ 24**



నార్కెట్‌పల్లి మండలం, చిన్నతుమ్మలగూడం గ్రామ పరిధిలోని అనంత స్వర్ణగిరి శ్రీ పట్టాభి సీతా రామచంద్ర స్వామి వారి దేవాలయం మరియు శ్రీ మహాలక్ష్మీదేవి అమ్మవారి దేవాలయంలో శ్రీరామ నవమి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగు తున్నాయి. ఉత్సవాలలో భాగంగా ఆరవ రోజు కార్యక్రమాలు మంగళవారం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించబడినవి. శ్రీ పరాభవ నామ సంవత్సర ఉత్తరాయణం, వసంత ఋతువు, చైత్ర మాసం శుద్ధ షష్టి సందర్భంగా సాయంత్రం 5:15 గంటలకు ద్వజారోహణం (గరుడ ముద్ద) మరియు సుదర్శన హోమం కార్యక్రమాలను ఆలయ వ్యవస్థాపకులు ఉంద్రాలింగారెడ్డి భాగ్యమ్మ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీ రామదాసు సేవా సమితి సభ్యులు చుట్టుపక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సవాలు లో పాల్గొనదలచిన భక్తులు సంప్రదించవలసిన ఫోన్: 9849383621.

# ప్రకృతి సంబంధిత వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చు

### జిల్లా అదనపు కలెక్టర్ వై అశోక్ రెడ్డి

**నల్గొండ టౌన్ మార్చి 24, ప్రభాతవార్త:** ప్రకృతి సంబంధిత వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ వై అశోక్ రెడ్డి అన్నారు. ఇన్నో యాత్ర కార్యక్రమంలో భాగంగా నల్గొండ జిల్లాకు విచ్చేసిన విద్యార్థులు, స్టార్టప్ ర్లతో మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఆయన సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ఇన్నో యాత్ర ద్వారా నూతన ఆలోచనలు ప్రోత్సహించేందుకు వివిధ జిల్లాల్లో అవగాహన సదస్సులు నిర్వహించి విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం, స్టార్టప్ అవకాశాలు మరియు స్వయం ఉపాధిపై మార్గం నిర్దేశం అతుందని తెలిపారు. నల్గొండ జిల్లా జిల్లాలో నాటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మించిన తర్వాత నీటిపారుదల శాతం పెరిగి వ్యవసాయం ఎక్కువగా ఆధారపడి జీవించారని తదుపరి హరితహారం ద్వారా వరి ఆధునిక వంగడాలు జిల్లాలో ఎక్కువ ఉపయోగించడం జరుగుతుందని, ప్రస్తుతం ఆసియా ఖండంలోనే నల్గొండ జిల్లా నుంచి అత్యధిక బియ్యం సరఫరా చేయబడటం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయంలో వాడుతున్న రసాయనాల వల్ల భూసారం దెబ్బ తినటంతో పాటు ప్రజల ఆరోగ్యానికి ముప్పు కలుగుతుందని, వ్యవసాయం నుండి రసాయనలను తొలగించి జీవ రసాయనాలను ఉపయోగించి రైతులకు ప్రకృతి తో మమైకమయ్యే చిరు, తృణ, వాణిజ్య పంటలు లాంటి ఆధునిక వ్యవసాయం చేసేలా యువత సృజనాత్మక ఆలోచనలను అందించాలని కోరారు. రైతులు పండించే పంటలను ఎక్కువ రోజులు నిల్వ ఉండెలా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయడంలో పాటు, రైతులు తమ ఉత్పత్తులను విక్రయించేందుకు మార్కెటింగ్ అవకాశాలపై యువత



నూతన ఆవిష్కరణలను ఆవిష్కరించాలని సూచించారు. సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ మండలం అంజలిపురం గ్రామానికి చెందిన స్టార్టపర్ అశోక్ రూపొందించిన ఎనిమిది రకాల టూల్స్ రైతులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని ఇప్పటికే మూడు వేల మంది రైతులు వాటిని ఉపయోగిస్తున్నారని, చదువులో మధ్యలో ఆగిపోయి వ్యవసాయంలో యాంత్రికరణపై ఆసక్తి ఉన్న విద్యార్థులకు శిక్షణ ఇచ్చి రైతులకు ఉపయోగపడే యంత్రాలను రూపొందిస్తున్నామని, అట్టి యంత్రాలపై అమెరికాలో ప్రజెంటేషన్ ఇవ్వడం జరిగిందని అన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, హార్టికల్చర్ అధికారి అనంతరెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ డీఈ సంపత్ కుమార్, డిఆర్డిఏ, ఏపీడి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ.. తమ శాఖలకు సంబంధించి రైతులకు, మహిళా సంఘాలకు, ప్రజలకు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు చేకూర్చే వాటిపై యువత శ్రద్ధ పెట్టి నూతన ఆవిష్కరణలను ఆవిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ డి ఎం దుర్గారావు, ఇనోయాత్ర నిర్వాహకులు యాని, ఇనోయాత్ర విద్యార్థులు స్టార్టపర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించండి

నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త (తిప్పర్తి) మార్చి 24,



గ్రామ పోలీసు అధికారులు ప్రతిరోజూ తమ పరిధిలోని గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో మమేకమై నేర నియంత్రణకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. మంగళవారం తిప్పర్తి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది పని తీరు, స్టేషన్ పరిధిలోని పరిస్థితులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసు కున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించి ప్రజల మన్నలను పొందాలని ఎస్పీ సూచించారు . పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ మేనేజ్‌మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్, స్టేషన్ రైటర్ విభాగం, లాక్ అప్, ఎస్.హెచ్.ఓ గది తదితర విభాగాలను ఎస్పీ పరిశీలించి, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న ,నమోదైన కేసుల వివరాలు, స్టేషన్ రికార్డులను తనిఖీ చేసారు. గంజాయి, అక్రమ ఇసుక రవాణా, పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా, జూదం వంటి నేరాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు .కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు ఎటువంటి అలసత్వం వహించరాదని సూచించారు. దర్యాప్తులో ఉన్న కేసులను సమగ్రంగా విచారణ చేసి, చట్ట ప్రకారం నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని వి పి వో లు ప్రతిరోజూ తమకు కేటాయించిన గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో మమేకమై నేర నియంత్రణకు కృషి చేయాలని ఎస్పీ చెప్పారు. బ్లూ కోల్ట్ ,పెట్రో కార్ సిబ్బంది 100 కు కాల్ రాగానే వెంటనే స్పందిస్తూ సంఘటనా స్థలానికి త్వరితగతిన చేరుకుని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెట్రోలింగ్ సమయంలో స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతిరోజూ తనిఖీ చేయాలని, స్టేషన్ పరిధిలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు పై ప్రత్యేక దృష్టి సారించి, స్థానికుల సహకారంతో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా ఫిర్యాదులపై జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణ స్పందన చూపాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని అన్నారు .సైబర్ క్రైమ్, డయల్ 100 సేవల వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్లు వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనలపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి, శాలిగౌరారం సీఐ కొండల్ రెడ్డి, తిప్పర్తి ఎస్.ఐ శంకర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముస్లింవాద సాహిత్యంపై అతిథి ప్రసంగం

### తెలుగులో ముస్లింవాద సాహిత్యం వికాసం అనే అంశంపై విస్తృతోపన్యాసం

**నల్గొండ టౌన్ మార్చి 24, ప్రభాత వార్త:** నల్గొండ పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో "తెలుగులో ముస్లింవాద సాహిత్యం వికాసం" అనే అంశంపై విస్తృతోపన్యాసం జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ కవి, కథకుడు స్కైబాబ మాట్లాడుతూ.. మనది లౌకిక రాజ్యం కాబట్టి హిందూ ముస్లింలు బాయీ బాయీ గా కలిసుండాలని అన్నారు. ఖాదర్ మోహియొద్దీన్ రాసిన పుట్టుమచ్చ కావ్యంతో తెలుగులో ముస్లింవాద సాహిత్యం ఆరంభమైందని అన్నారు. నేను పుట్టక ముందే నా పేరు దేశ ద్రోహుల జాబితాలో చేర్చబడింది అనే వాక్యాలు చాలా ఆలోచింపజేశాయని అన్నారు. 1997 లోనే విరసం జీహాద్ పేరుతో ముస్లిం కవిత్వాన్ని సంకలనంగా తీసుకొచ్చిందని పేర్కొన్నారు. అస్తిత్వ ఉద్యమాలు సమాజ ఆలోచనా తీరును కొంత మార్చాయని అన్నారు. తన సంపాదకత్వంలో వచ్చిన జల్ జలా, వతన్, అలావా పుస్తకాల గురించి వివరించారు. తరువాత అఫ్సర్, కవి యాకుబ్, షాజహానా, ఖాజా, మహెజబీన్, వలీ మొదలైన వారు ముస్లిం సాహిత్యాన్ని బలోపేతం చేశారని అన్నారు. ఈ సందర్భంగా తాను రాసిన చెల్లె లేనోడు, వెజిటెరియన్స్ ఓన్లీ కథల్ని ఆసక్తిగా వివరించి చెప్పారు. స్త్రీవాద సాహిత్యం పురుషులకు సున్నితత్వం నేర్పితే, ముస్లింవాద సాహిత్యం మనుషులకు పరమత సహనాన్ని నేర్పిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్, తెలుగు విభాగం అధ్యక్షులు డా. వెల్దండి శ్రీధర్, తెలుగు విభాగం అధ్యాపకులు డా. టి. సైదులు, డా. వాస భూపాల్, ప్రభాకర్, లింగస్వామి, శ్రవణ్ కుమార్, వనజ, హిందీ అధ్యాపకులు నాజియా, ఉర్దూ అధ్యాపకులు నస్రీన్ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.






# శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం కాలరాస్తోంది

### అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్య విరుద్ధం : ఇరగదిండ్ల కృష్ణ



**దేవరకొండ, మార్చి 24,ప్రభాత వార్త :** తమ సమస్యల పరిష్కారం కోసం నేడు తలపెట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరుతున్న తరుణంలో, పోలీసులు ముందస్తు అరెస్టులకు పాల్పడటం అన్యాయమని దేవరకొండ నియోజకవర్గ వడ్డెర సంఘం అధ్యక్షులు ఇరగదిండ్ల కృష్ణ తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఉదయం సుమారు 7 గంటల సమయంలో ఇరగదిండ్ల కృష్ణ తన నివాసం నుండి అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతుండగా, పోలీసులు అక్కడికి చేరుకుని ఆయనను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆయనను స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సుమారు గంట సేపు స్టేషన్‌లోనే ఉంచి, ఆయన వివరాలు నమోదు చేసుకుని, ఫోటోలు తీసుకున్న అనంతరం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఇరగదిండ్ల కృష్ణ మాట్లాడుతూ శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం కాలరాస్తోంది. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనీయకుండా పోలీసుల ద్వారా అణచివేయడం సరికాదు. ముందస్తు అరెస్టులతో మా పోరాటాన్ని ఆపలేరు. మా హక్కుల సాధన కోసం నిరంతరం శ్రమిస్తాం. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొని పోలీసుల తీరుపై నిరసన వ్యక్తం చేశారు.

# విద్యుత్ బస్సులను" ఆర్టీసీ "కి అప్పజెప్పి ఆర్టీసీని బలోపేతం చేయాలి

### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి: నల్ల వెంకటయ్య డిమాండ్.

**దేవరకొండ, మార్చి 24,ప్రభాత వార్త :** రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదులో



ఉన్న డీజిల్ బస్సులన్నిటిని 2026 డిసెంబర్ నాటికి జిల్లాలకు పంపిస్తామని కార్మికులను కూడా జిల్లాలో సర్దుబాటు చేస్తామని హైదరాబాదులో మొత్తం విద్యుత్ బస్సులు నడుపుతామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మహిళా దినోత్సవం సందర్భంగా ప్రకటన చేశారు ఈ ప్రకటనలో గమనిస్తే ఆర్టిసి సంస్థ కార్మికులు ఎటువంటి గడ్డు పరిస్థితి ఎదుర్కొంటున్నారో అర్థమవుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణానికి అనుమతి ఇచ్చింది కాబట్టి పెరిగిన ప్రజల అవసరాల మేరకు ఆర్టీసీ బస్సులు పెరుగుతాయని దానికి అనుగుణంగా కార్మికుల సంఖ్య పెరుగుతుందని కొత్త ఉద్యోగాలు వస్తాయని ఆశించారు. కానీ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎం.వి.యాక్టివ్ 2019 విద్యుత్ బస్సుల విధానం వల్ల ఆర్టీసీలు తీవ్రమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని విద్యుత్ బస్సుల వల్ల ఆర్టీసీ కనుమరుగై ప్రైవేటు కార్పొరేట్ కంపెనీలు మాత్రమే ఆర్టీసీలో మిగిలె పరిస్థితి ఉందని అన్నారు. ఈ నేపథ్యంలో విద్యుత్ బస్సుల విధానంలో మార్పులు చేసి విద్యుత్ బస్సులు కొనుగోలు నిర్వాణ ఆపరేషన్ అన్ని ఆర్టీసీనే చూసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కన్వర్ సింగ్, వెంకట్రాం, కాశయ్య, బాలు, శంకర్, గణేష్, కన్యా నాయక్, హనుమంత కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# సిలిండర్ రాకుండానే డెలివరీ మెసేజ్‌లు

**బుకింగ్‌లో అక్రమాలు**
**వినియోగదారుల అనుమతి లేకుండానే**
**సిస్టమ్‌లో బుకింగ్‌లు నమోదు**
**కస్టమర్ ఓటీపీ చెప్పకుండానే డెలివరీ పూర్తయింది మెసేజ్‌లు**
**రసీదులపై పలుమార్లు సిలిండర్ డెలివరీ అయినట్లు నమోదు**
**సాధారణంగా సంవత్సరానికి 4–6 సిలిండర్లు మాత్రమే**
**వినియోగించే కస్టమర్లు**
**మిగిలిన కోటాను బ్లాక్ మార్కెట్‌కు మళ్లిస్తున్న**
**ఏజెన్సీలపై ఆరోపణలు**



**మోత్కూర్, మార్చి 24 ప్రభాతవార్త:** సామాన్యుడి వంటింట్లో కట్టెల పొయ్యిని దూరం చేసి, ఆధునిక జీవనానికి చేరువ చేసిన గ్యాస్ సిలిండర్.. నేడు అక్రమార్కుల పాలిట అక్షయపాత్రగా మారింది. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న తరుణంలో, సామాన్యుడికి అండగా ఉండాల్సిన సబ్సిడీ వ్యవస్థను గ్యాస్ ఏజెన్సీలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం పక్కదారి పట్టిస్తున్నాయి. తాజాగా మోత్కూర్ గ్యాస్ బుకింగ్ వ్యవహారం.. క్షేత్రస్థాయి పంపిణీలోని లోపాలను, అధికారుల బాధ్యతారాహిత్యాన్ని బహిర్గతం చేస్తోంది.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి గ్యాస్ కనెక్షన్‌కు ఏడాదికి 12 సబ్సిడీ సిలిండర్లు పొందే వెసులుబాటు ఉంది. అయితే, గ్రామీణ ప్రాంతాల్లో వినియోగదారులు సగటున 4 నుండి 6 సిలిండర్ల కంటే ఎక్కువ వాడరు. ఈ మిగులు కోటాను ఏజెన్సీ నిర్వాహకులు తమ అక్రమ సంపాదనకు మార్గంగా ఎంచుకున్నారు. వినియోగదారుడికి తెలియకుండానే, వారి ప్రమేయం లేకుండానే సిస్టంలో బుకింగ్‌లు సృష్టించి, ఆ సిలిండర్లను బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మోత్కూర్ భారత్ గ్యాస్ ఏజెన్సీలో గుమ్మడి కావ్య (కస్టమర్ నెం: 103653595) అనే వినియోగదారురాలికి చేదు అనుభవం ఎదురైంది. ఫిబ్రవరి 27న గ్యాస్ బుక్ చేసుకున్న ఆమె, రద్దీ వల్ల సిలిండర్ తీసుకోలేకపోయారు. కానీ మార్చి 7న సిలిండర్ డెలివరీ అయినట్లు ఆమె మొబైల్‌కు మెసేజ్ వచ్చింది. కార్యాలయానికి వెళ్లి ప్రశ్నిస్తే మీరు తీసుకున్నారు అని నిర్వాహకులు బుకాయించడం గమనార్హం.ఇక్కడ లోపం కేవలం ఏజెన్సీలది మాత్రమే కాదు, పర్యవేక్షించాల్సిన పౌరసరఫరాల శాఖ అధికారుల వైఫల్యం కూడా స్పష్టంగా కనిపిస్తోంది. గ్యాస్ డెలివరీ సమయంలో వినియోగదారుడి సంతకం ఓటిపి తప్పనిసరి, వినియోగదారులకు బుకింగ్ లతో సంబంధం లేకుండా వారి మొబైల్ నెంబర్లకు ఓటిపిలు వెళ్లకుండా ఇప్పటికే 4 నుండి 8 వరకు సిలిండర్లు తీసుకున్నట్లు రసీదులపై నమోదు కావడం విస్మయానికి గురి చేస్తోంది. దీనిపై డిప్యూటీ తహసిల్దార్ యాదగిరిని వివరణ కోరగా, సాఫ్ట్‌వేర్ సమస్య వల్ల అప్పుడప్పుడు డెలివరీ కాకుండానే మెసేజ్‌లు వస్తున్నాయని, బిల్లులపై కూడా అలాగే నమోదవుతున్నాయని చెప్పారు. జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, మోత్కూర్ గ్యాస్ ఏజెన్సీ రికార్డులను సమగ్రంగా విచారించాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. ఏప్రిల్ నుండి జరిగిన బుకింగ్‌లన్నింటినీ క్రాస్ చెక్ చేసి, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరుతున్నారు. పంపిణీ వ్యవస్థలో పారదర్శకత లేకపోతే, ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలు పేదలకు చేరక, కేవలం మధ్యవర్తుల జేబులు నింపడానికే పరిమితమవుతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# మౌలిక వసతులు కల్పన పై ప్రత్యేక దృష్టి

**పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు**
**ఆర్ ఆర్ కాలనీల అభివృద్ధిపై కలెక్టర్ అనురాగ్ జయంతి దృష్టి**



**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** బస్వాపూర్ రిజర్వాయర్‌కు సంబంధించి పునరావాసం , పునర్వ్యవస్థీకరణ (ఆర్ ఆర్) ప్రాజెక్ట్ కింద అభివృద్ధి చేస్తున్న బి.ఎన్. తిమ్మాపురం, లప్పానాయక్ తండా లేఅవుట్ల పరిశీలన సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పలు కీలక అంశాలపై అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. కలెక్టర్ ముఖ్యంగా లేఅవుట్లలో జరుగుతున్న పనుల నాణ్యతపై దృష్టి సారించి, నిర్మాణ పనులు ప్రమాణాలకు అనుగుణంగా జరగాలని సూచించారు. డ్రైనేజీ వ్యవస్థ, అంతర్గత రహదారులు, విద్యుత్ సదుపాయాల అమలు పనులు సమగ్రంగా ఉండేలా ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని తెలిపారు. పునరావాస కాలనీలలో నివసించే కుటుంబాలకు అవసరమైన అన్ని ప్రాథమిక సదుపాయాలు అందేలా సమగ్ర చర్యలు తీసుకోవాలని చెప్పారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా నిరంతరంగా ఉండేలా మిషన్ భగీరథ ద్వారా కనెక్షన్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన స్థలాల కేటాయింపులో ఎటువంటి ఆలస్యం లేకుండా లబ్ధిదారులకు స్పష్టత ఇవ్వాలని సూచించారు. ఇంకా గృహనిర్మాణ పనులు ప్రారంభించని లబ్ధిదారులను ప్రోత్సహించి, అవసరమైన సహాయం అందించాలని చెప్పారు. ప్రభుత్వ భవనాలు,పాఠశాల, ఆంగన్‌వాడీ కేంద్రం, కమ్యూనిటీ హాల్ వంటి నిర్మాణాలు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. కాలనీలలో పారిశుధ్య నిర్వహణపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, చెత్త నిర్వహణకు సరైన విధానాలు అమలు చేయాలని సూచించారు. అదేవిధంగా కాలనీలకు వెళ్లే రహదారులు వర్షాకాలంలో దెబ్బ తినకుండా బలపరచాలని, తాత్కాలికంగా మట్టి రోడ్లను సర్దుబాటు చేయడంతో పాటు శాశ్వత రహదారి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానికుల సమస్యలను కూడా కలెక్టర్ స్వయంగా తెలుసుకుని, భూముల పరిహారం, పునరావాసానికి సంబంధించిన పెండింగ్ అంశాలను త్వరగా పరిష్కరించాలని సంబంధిత శాఖలకు సూచిం చారు. అధికారుల మధ్య సమన్వయం పెంచి పనులను నిర్దిష్ట గడువు లోగా పూర్తి చేయాలని హెచ్చరించారు. ప్రతి పనికి టైమ్‌లైన్ నిర్ణయించి, పురోగతిపై నిరంతర సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, తహసీల్దార్ జగన్మోహన్ ప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

# కెసిఆర్,శేఖర్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

**భువనగిరి రూరల్ మార్చి 24 ప్రభాతవార్త**

భువనగిరి మండలం గౌస్ నగర్ గ్రామంలో బసవపురం ప్రాజెక్టు ద్వారా ప్రవహిస్తున్న కాలువలో బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ ఈర్ల కృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం కెసిఆర్, పైల శేఖర్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ కాలేశ్వరం నిర్మించడం, శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతాంగ సమస్యలు పరిష్కరించాలని కృషి, పట్టుదలతో బసవపురం ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేయడంతో సాగునీరుతో సశ్యశ్యామలం అయిందని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు,మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కంచి మల్లయ్య, గ్రామ ప్రధాన కార్యదర్శి నలమస్ కుమార్ గౌడ్ , మాజీ సర్పంచ్ పుట్ట అరుణ వీరేష్ యాదవ్, సర్పంచ్ తోటకూరి శంకరయ్య, ఉప సర్పంచ్ ఏ. బాల మల్లేష్, మాజీ ఉప సర్పంచ్ సాయి రెడ్డి,పోసి రెడ్డి, ఎలిమినేటి పాపిరెడ్డి, నల్లమాస్ చంద్రయ్య, భూషబోయిన సిద్ధులు యాదయ్, నలమస్ కుమార్ గౌడ్, తోటకూరి పరమేష్, గడ్డం సందుల వెంకటేష్, హరినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎన్ఆర్ఈజీఎస్ పనులు గడువులో పూర్తి చేయాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్ రావు**



**గుండాల, మార్చి 24 ప్రభాతవార్త:** ఎన్ఆర్ఈజీఎస్ కింద పెండింగ్‌లో ఉన్న పనులను నిర్దిష్ట గడువులోపు పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం గుండాల మండల ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పనుల పురోగతిని సమీక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంచే దిశగా ఎన్ఆర్ఈజీఎస్ పనులను వేగవంతం చేయాలని, పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ పడకూడదని సూచించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో చేపట్టిన పనుల స్థితిగతులను పరిశీలిస్తూ, అమలులో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం మండల పంచాయతీ కార్యాలయంలో గ్రామాల వారీగా పన్నుల వసూళ్లపై నిర్వహించిన సమీక్షలో, లక్ష్యాలకు అనుగుణంగా వసూళ్లు జరగాలని స్పష్టం చేశారు. పంచాయతీ సిబ్బందికి జీతాలు సమయానికి చెల్లించాల్సిన అవసరాన్ని ప్రస్తావిస్తూ, ఎలాంటి ఆలస్యం ఉండకూడదని ఆదేశించారు. అంగన్వాడీ భవనాల నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకుని, వాటిని నిర్ణీత గడువులో నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. తదనంతరం గుండాల గ్రామపంచాయతీ నర్సరీని సందర్శించిన ఆయన, మొక్కల పెంపకం, సంరక్షణపై సిబ్బందితో చర్చించి, గ్రామాల్లో విస్తృతంగా మొక్కల నాటకం చేపట్టాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిడిఓ, వివిధ శాఖల అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కు వినతి

**భువనగిరి రూరల్ మార్చి 24 ప్రభాతవార్త**



విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో కనీసం 20 శాతం బడ్జెట్ కేటాయించి జిల్లా విద్య రంగా సమస్యలు పరిష్కరించాలని జిల్లా టిపిటిఎస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఆర్సి రిపోర్ట్ తెప్పించుకొని అమలు చేయాలని, జిల్లా రిటైర్డ్ ఉద్యోగస్తుల పెన్షనరీ ప్రయోజనాలను ఏక మొత్తంలో చెల్లించాలని ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కేజీబీవీ మోడల్ స్కూల్ గిరిజన ఆశ్రమ పాఠశాలలో, రెసిడెన్షియల్ పాఠశాల లో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు నగదు రహిత వైద్య సదుపాయాన్ని కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వీరభద్రం,రాష్ట్ర కౌన్సిలర్ ముసుకు వెంకటరెడ్డి, జిల్లా నాయకులు ఎన్ కృష్ణ,బయ్య లింగయ్య, కర్నాటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

## పిడి శేఖర్ రెడ్డి

**మిర్యాలగూడ, మార్చి 24. ప్రభాతవార్త:.** శాశ్వత వనరుల కల్పనతో పాటు వలసలులో నియంత్రించి కూలీలకు పని కల్పించే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా పకడ్బందీగా పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు ఎడవల్లి శేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన 20242025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నిర్వహించిన 15వ విడత సామాజిక తనిఖీలో భాగంగా ప్రజా వేదికలో ఆయన మాట్లాడుతూ 01/4/2024నుండి 31/3/2025 వరకు మండలంలోని 46 గ్రామపంచాయతీలలో ..5.62 కోట్ల వ్యయంతో నిర్వహించిన 359 పనులను ఈ నెల 9 నుండి 23 వరకు ఆయా గ్రామాలలో చేపట్టిన పనులను వర్క్ ఐడి ఆధారంగా క్షేత్రస్థాయిలో పరిశీ లించి డిఆర్పిల ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభల్లో గుర్తించిన పలు అంశాలను గ్రామాల వారిగా ప్రజావేదిక( ఓపెన్ ఫోరం)లో సమీక్షించినట్లు తెలిపారు. ఈ సమీక్షలో భాగంగా పనుల పారదర్శక నిర్వా



హణలో క్షేత్రస్థాయి సిబ్బంది అవలంబించిన పలు పొరపాట్లను గుర్తించి..67,000/ జరిమానా గాను ..23,695 లను రికవరీ గాను పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సాంకేతిక సహాయకుల పై అభియోగాలు నిర్దేశించడం జరిగిందన్నారు. ఉపాధి హామీ మార్గ నిర్దేశ కాలమేరకు గ్రామసభ తీర్మానాల మేరకు చేపట్టిన పనుల మస్టర్ల, రికార్డుల నిర్వహణ, కూలీలకు వేతనాలు చెల్లింపులు, పనుల క్షేత్రస్థాయి పరిశీలనపై అధికారుల నిఘా అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో అంబుడ్స్ మెన్ ఎండి గౌరీ, జిల్లా విజిలెన్స్ అసిస్టెంట్ మేనేజర్ పి గౌతమి, ఎంపీడీవో ఎం. శేషగిరి శర్మ, ఏపీఓ ఎల్.సురా నాయక్, ఈసీ ఎం. కళావతి , ఎన్ఆర్పి సర్పంచు లు, పంచాయతీ కార్యదర్శులు, డిఆర్పిలు, క్షేత్ర సాంకేతిక సహాయకులు తదితరులున్నారు.

## మిర్యాలగూడ వార్త

# సరైన పోషకాహారంతో అనీమియా నివారణ

## మున్సిపల్ చైర్ పర్సన్ సుధాబాలు కృష్ణ



**మిర్యాలగూడ, మార్చి 24. ప్రభాతవార్త:** బాలికలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి సరైన పోషకాహారం తీసుకోవడం ద్వారా అనీ మియా ను నివారించవచ్చని మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ అన్నారు. మంగళవారం స్థానిక బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీనియర్ కన్సల్టెంట్, చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ అంజయ్య విద్యార్థినిలకు ఆధునిక సాంకేతికతో కూడిన యంత్రంపై చేయి ఉంచడం ద్వారా విద్యార్థుల రక్త పరీక్షలు( అనిమియా నిర్ధారణ) నిర్వహించి అవగాహన కల్పించారు. అనీమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ బాలికల్లో రక్తహీనతను తగ్గించేందుకు పోషక విలువలతో కూడిన బలబద్ధకమైన ఆహారాన్ని అందించడంతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత తదితర పలు అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, ప్రధానోపాధ్యాయురాలు విజయకుమారి, పిడి ఇందిరా, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో శ్రీ మహాలక్ష్మీ యాగానికి ముమ్మర ఏర్పాట్లు

మిర్యాలగూడ, మార్చి 24 ప్రభాతవార్త



శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీ రామచంద్ర రామానుజ జీయర్ స్వామివారి సంకల్పంతో వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ నెల 27 నుండి ఏప్రిల్ 1 వరకు మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంప్ గ్రౌండ్ లో జరగనున్న శ్రీ మహాలక్ష్మి యాగము ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. మంగళవారం యాగము ఆహ్వాన పత్రికను మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, డి ఈ వెంకన్న, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణకు, విద్యుత్ శాఖ ఏడిఈ కోడి రెక్క రవికుమార్, టూ టౌన్ ఏ ఈ రవీందర్ రెడ్డి లకు యాగ కమిటీ సభ్యులు బండారు కుశలయ్య, తదితరులు అందజేశారు. ప్రత్యేక పూజలు కార్యక్రమంలో హాజరుకావాలని కోరారు.

# భాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందచేత

మాడుగులపల్లి,మార్చి 24 ప్రభాతవార్త



భాధిత కుటుంబానికి, కాంగ్రెస్ పార్టీ అన్ని వేళల అండగా ఉంటుందని,పాములపాడు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సబ్బు హరికృష్ణ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలో ఇటీవల గీత కార్మికుడు దొంత గాని అమరేందర్ గౌడు, తాటి చెట్టు మీదనుంచి పడి గాయలు కాగా, బాధితుడికి 12000/ లను, అనారోగ్యం తో బాధ పడుతున్న కుర్రి గురువయ్య కు 5000 రూపాయలను, సర్పంచ్ కునుకుంట్ల అంజయ్య తో కలసి,ఆర్థిక సాయం అందచేసినట్లు తెలిపారు.పార్టీ కార్య కర్తలకు,పార్టీని నమ్ముకున్న వారికి,పార్టీ అన్ని వేళల తమ వంతు సాయం అందచేయడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎల్క మాదవ రెడ్డి,, మాంద్ర గిరి యాదవ్, రావు వెంకట్ రెడ్డి, మామిడి సైదులు, వార్డు అశోక్, సంధ్య చంద్ర కళ, సతీష్ తదితరులున్నారు.

# రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

## 25వ వార్డు ఇన్చార్జి గోదాల జానకిరామ్ రెడ్డి

**మిర్యాలగూడ, మార్చి 24 ప్రభాతవార్త** రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అని పట్టణంలోని 25 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గోదాల జానకిరామ్ రెడ్డి అన్నారు. మంగళవారం జ్యోతి హాస్పిటల్ లో రోగికి రక్తం అవసరం ఉందని తెల్సిన జానకి రామ్ రెడ్డి రక్తదానం చేశాడు. ఇప్పటివరకు 11 సార్లు రక్తదానం చేసినట్లు పేర్కొన్న ఆయన రక్తదానం చేసి ప్రాణదాతలుగా మారాలని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో జీజేఆర్ యువసేన రాథోడ్ శ్రీనివాస్ యశ్వంత్,తాళ్లపల్లి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర్లుకు ఉగాది సేవ పురస్కారం అందజేత

మిర్యాలగూడ, మార్చి 24 ప్రభాతవార్త



పద్మశాలి సంఘంలో బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రతినిధులు వివిధ సేవా రంగంలో చురుకుగా పాల్గొంటూ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్న వారిని గుర్తించి ఉగాది పర్వదిన సందర్భంగా పలువురిని ఘనంగా సన్మానించి సేవ పురస్కారాలను అందజేశారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో వివిధ సేవా కార్యక్రమాలతో గుర్తింపు పొందిన రాపోలు వెంకటేశ్వర్లు ప్రస్తుతం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కొనసాగుతున్నారు. వెంకటేశ్వర్లు సేవలను గుర్తించిన రాష్ట్ర కార్యవర్గం హైదరాబాద్ కె.వి.ఆర్ కనెక్ట్ కన్వెన్షన్ లో మాజీ రాజ్యసభ సభ్యులు బాబు మోహన్ చేతులు మీదుగా ఉగాది సేవ పురస్కారం అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లకాట్ రాజ్ కుమార్, తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. వెంకటేశ్వర్లుకు ఉగాది సేవా పురస్కారం లభించడం పట్ల పద్మశాలి సంఘం నాయకులు ప్రతినిధులు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# ఉరి వేసుకొని మహిళ మృతి

మాడుగులపల్లి, మార్చి 24 ప్రభాత వార్త

మండలం లోని, పెద్ద దేవులపల్లి గ్రామానికి చెందిన మహిళను, మిర్యాలగూడ కు చెందిన బొడ్డుపల్లి రాజుతో గత 15 సంవత్సరాల క్రితం వివాహం కాగా, భార్య, భర్తల మధ్య మనస్పర్ధలు, గొడవలు రావడం తో, మృతురాలు, తన తల్లిగారి ఊళ్ళోనే ఉంటూ జీవనం కొనసాగిస్తుంది. కాగా ఒంటరి జీవితాన్ని భరించలేక సోమవారం రాత్రి ఇంట్లో ఫ్యాన్ కు ఉరివేసుకుని మరణించినట్లు, మృతురాలి తల్లి ధనమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, పోస్టు మార్టం అనంతరం డెడ్ బాడీ ని, కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ ఐ క్రిష్ణయ్య పత్రికా ప్రకటన లో తెలిపారు.మృతురాలికి కొడుకు, కూతురు ఉన్నట్లు తెలిపారు.

# భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి

మిర్యాలగూడ, మార్చి 24 ప్రభాతవార్త




దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల పోరాట స్ఫూర్తిని యువత కొనసాగించాలని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య అన్నారు. మంగళ వారం వారి 95 వ వర్ధంతి పురస్కరించుకొని ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాగడాల ప్రదర్శనలో ఆయన పాల్గొని మాట్లాడారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా స్వేచ్ఛ, స్వాతంత్రం, సమానత్వ సాధన కోసం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లు బ్రిటిష్ పాలకుల చేతిలో ఉరి తీయ బడ్డట్లు పేర్కొన్నారు. అమరుల స్ఫూర్తితో అసమానతలు లేని సమాజం కొరకు పోరాటాలను కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో పి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నాగరాజు, బీసం రామయ్య కన్వీనర్ మచ్చ వంశీ, నల్లగంతుల అజయ్, మహేందర్ రెడ్డి, మాధవరెడ్డి, హరికృష్ణ మనోజ్ , హర్షిత్, జశ్వంత్, విరాజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా పై బిఎల్ఓ లకు ప్రత్యేక శిక్షణ

**మాడుగులపల్లి, మార్చి 24 ప్రభాత వార్త** ఓటర్ల నమోదు, ఓటరు జాబిత, ఫీల్డ్ వెరిఫికేషన్, మార్పులు, చేర్పులు, సంబంధిత యాప్ వినియోగం వంటి అంశాలపై,జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు,స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో, ఎమ్మార్వో సరోజ పావని ఆధ్వర్యంలో బిఎల్ఓ (బూత్ లెవల్ ఆఫీసర్ ) లకు శిక్షణ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమం లో డి టీ కత్తుల సైదయ్య, ఆర్ ఐ సత్యనారాయణ, శ్యాం, మండల బూత్ లెవల్ ఆఫీసర్ లు, తదితరులున్నారు.

## బి ఆర్.ఎస్.వి నాయకుల ముందస్తు అరెస్ట్

**నేరేడుచర్ల మార్చి 24 ప్రభాతవార్త**

చలో హైదరాబాద్ కార్యక్రమానికి మంగళవారం తరలి వెళుతున్న బీఆర్ఎస్, బిఆర్ఎస్ వి నాయకులను నేరేడుచర్ల పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారుఈ సందర్భంగా బి ఆర్ ఎస్ వి నియోజకవర్గ అధ్యక్షుడు కల్లూరు మాజీ సర్పంచ్ పల్లెపంగు నాగరాజు గారు మాట్లాడుతూ శాంతియుతంగా నిరసన తెలిపే ప్రయత్నం చేసిన నిరుద్యోగులు, విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామికమన్నారు నిరుద్యోగుల పట్ల పోలీసులు,ప్రభుత్వం చేస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు.ప్రజాపాలన పేరును పదేపదే చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం యువకులు,విద్యార్థులకు నిరసన తెలిపే అవకాశం కూడా ఇవ్వకుండా నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం



చేశారు ఎన్నికలకు ముందు నిరుద్యోగులను రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి,ఇప్పుడు నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు,అరెస్ట్ అయినవారి లో హుజూర్నగర్ నియోజకవర్గ ఎస్ టి సెల్ అధ్యక్షులు లావుద్య శ్రీను నాయక్, టిఆర్ఎస్ వినియోజకవర్గ ఉపాధ్యక్షులు జింకల భాస్కర్,నేరేడుచర్ల పట్టణ ఉపాధ్యక్షులు చిట్యాల శ్రీను, హుజూర్ నగర్ నియోజకవర్గ సోషల్ మీడియా నాయకులు సతీష్ ఉన్నారు

## టెలికాం కంపెనీలపై అరోరా లా కాలేజ్ స్టూడెంట్ నక్క శ్రీనివాస్ పిర్యాదు

**పాలకీడు మార్చి 24, ప్రభాతవార్త**

సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం శూన్య పహాడ్ గ్రామానికి చెందిన అరోరా లా కాలేజ్ విద్యార్థి నక్క, శ్రీనివాస్ అనే వినియోగదారు టెలికాం సంస్థల అన్యాయ విధానాలపై ఇండియా ప్రెసిడెంట్, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ఇండియా టెలికాం అధికారులకు మంగళవారం రోజు ఫిర్యాదు చేశాడు నక్క,శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం రిలయన్స్, జియో, ఎయిర్టెల్, వోడాఫోన్, ఐడియా వంటి ఇతర టెలికాం సంస్థలు నెలవారీ ప్లాన్ ల పేరుతో రీచార్జ్ అందిస్తున్నప్పటికీ కేవలం 28 రోజుల వ్యాలిడిటీ మాత్రమే ఇస్తున్నాయి. సాధారణంగా ఒక నెలలో 30 లేదా 31 రోజులు ఉండగా ఈ విధానం వల్ల వినియోగదారులు సంవత్సరానికి 12 సార్లు కాకుండా 13 సార్లు రీచార్జ్ చేయాల్సి వస్తోందని ఆయన పేర్కొన్నారు. దీని వల్ల వినియోగదారులపై అదనపు ఆర్థిక భారం పడుతోందని ఆయన



ఆవేదన వ్యక్తం చేశారు అదేవిధంగా వినియోగదారులు కొనుగోలు చేసిన డేటాను పూర్తిగా వినియోగించకపోతే మిగిలిన డేటాను తదుపరి రోజుకు మార్చడం లేదని కూడా ఆయన ఆరో పించారు. ఇది వినియోగ దారులకు నష్టం కలిగించే విధంగా ఉందని అన్నారు.ఈ విషయంపై సంబంధిత నియంత్రణ సంస్థ అయిన భారత టెలికాం నియంత్రణ ప్రాధికార సంస్థ ఇండియా వారు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు నెలవారీ ప్లాన్లకు కనీసం 30 రోజుల వ్యాలిడిటీ కల్పించడం అలాగే ఉపయోగించని డేటాను మరుసటి రోజుకు ఉపయోగపడేలా చేయడం వంటి చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## జాన్ పహాడ్ గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా రామాంజనేయ యుద్ధం నాటిక

**పాలకీడు మార్చి 24, ప్రభాతవార్త**

పాలకీడు మండలంలోని జాన్ పహాడ్ గ్రామంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ వారి సౌజన్యంతో సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం జాన్ పహాడ్ గ్రామంలో గురువారం రాత్రి 8, గంటలకు శ్రీ వెంకటేశ్వర కళా నాట్య మండలి వారిచే సీనియర్ కళాకారులతో షేక్ ముస్తఫా దర్శకత్వంలో,రామాంజనేయ యుద్ధం గొప్ప ఉచిత పౌరాణిక నాటకం ప్రదరించబడును. కావున కళాకారులు కళా పోషకులు కళా అభిమానులు కళా పండితులు అధిక సంఖ్యలో వచ్చి నాటకాన్ని విజయవంతం చెయ్యగలరని పాలకీడు మండల పౌరాణిక కళా కారుల సంఘం అధ్యక్షుడు, షేక్ ముస్తఫా పత్రిక ప్రకటన ఇవ్వడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో కళా కారులు షేక్ బాబు పిట్టల శ్రీను, పేరూరి సైదులు, తాయ సైదులు, యడ్లపల్లి శ్రీనివాస్ చౌదరి, రూపావత్ వెంకట్రామ్, బొమ్మకంటి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు విద్యార్థులకు రుతుస్రావం శానిటరీ నాప్కిన్స్ అందించాలి

**హుజూర్ నగర్ టౌన్, మార్చి 24, ప్రభాత వార్త :**

మహిళలకు విద్యార్థినిలకు పీరియడ్స్ సమయంలో అవసరమయ్యే సానిటరీ నాప్కిన్స్ ఉచితంగా అందించాలని విన్నపం ఒక పోరాటం రాష్ట్ర అధ్యక్షురాలు చీకూరి లీలావతి కోరారు. మంగళవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్నో సంక్షేమ పథ కాలు ప్రవేశపెడుతున్న చదువుకునే విద్యార్థినులకు, వివిధ వృత్తులు చేసే మహిళలకు నాప్కిన్స్ అందు బాటు లో లేకపోవడం వలన మహి ళల ఆరోగ్యం పై ప్రభావం చూపు తుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశా రు. విద్యార్థినిలకు పాఠశాలల్లో, మహి ళలకు రేషన్ షాపుల ద్వారా శానిటరీ నాప్కిన్స్ ఉచితంగా అందించాలని అమె కోరారు. కేంద్ర రాష్ట్ర బడ్జెట్లో ఇందుకోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆమె అన్నారు. ఈ సమావేశంలో పుష్ప, మాధవి, సురేఖ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



## విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం

**నేరేడుచర్ల మార్చి24ప్రభాతవార్త**



నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామపంచాయతీలో సర్పంచ్ బుర్రి శ్రీను అధ్యక్షతన 99 రోజుల ప్రణాళిక లో బాగంగా మంగళవారం విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించారు,బాల్య వివాహాల నిర్మూలన, దత్తత గురించి, పిల్లల అక్రమ రవాణా తల్లిదండ్రులు లేని పిల్లలకు మహిళా సంక్షేమ శాఖ ద్వారా అందించే సదుపాయాలను వివరించారు, ఈ సమావేశంలో ఐ సి పి ఎస్ సూర్యాపేట సావిత్రిలోక్ ,వంశీ అంగన్వాడి సూపర్వైజర్ ఎన్ రాజ్యలక్ష్మి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్, ఆరోగ్య సిబ్బంది హరికృష్ణ సాగర్, లీనా విజయ, జానమ్మ స్వరూప, అంగన్వాడి టీచర్లుఆమని, చంద్రకళ ,వెంకటరమణ సంఘ బంధం సభ్యులు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మెగా వైద్య శిబిరం విజయవంతం

### 300 మందికి వైద్య పరీక్షలు

**నేరేడుచర్ల, మార్చి 24 ప్రభాతవార్త** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన మేగా వైద్య శిబిరం విజయవంతమైంది, వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ కొణతం వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డిలు కలిసి ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ ఇలాంటి హెల్త్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య శిభిరానికి వివిద రోగాలపైన వచ్చిన 300 మందికి మహిళల ప్రత్యేక వైద్య నిపుణులు శ్వేత, చిన్న పిల్లల వైద్యాధికారి వైష్ణవి, కంటి వైద్య నిపుణులు ప్రత్యూష, కీళ్ల, ఎముకల వైద్యాధికారి నిఖిల్, జనరల్ మెడిసన్ వైద్యాధికారి అరుణ్ కుమార్ లు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బొలిశెట్టి లక్ష్మయ్య, ఇంజమూరి శ్రీకాంత్, ఎండికలీం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లంశట్ల రమేష్ బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు యారవ శ్రీనివాస్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పున్న నాగిని, హరీఫ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సల్వాది శ్రీనివాస్, సూపర్వైజర్లు ధనమ్మ, వెంకటేశ్వర్లు, సిబ్బంది విద్య, రమ్మ, రచన, అంజలి, ఉపేందర్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.






## 10 అంగన్వాడి కేంద్రాలకు 100 కుర్చీల బహుకరణ

**నేరేడుచర్ల మార్చి 24 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డికుమారుడు అర్జున్ రామచంద్ర రెడ్డి జన్మదినంసందర్భంగా పది అంగన్వాడీ కేంద్రాలకు వంద కుర్చీలు విరాళంగా అందజేశారుఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి కౌన్సిలర్లు శ్రీకాంత్,బొలిశెట్టి లక్ష్మయ్య , ఎండికలీం , నాయకులుయారవ శ్రీనివాస్, నూకల సుగుణమ్మ, అంగన్వాడీ టీచర్లు పాపమ్మ ,సరిత, ప్రీతి పాల్గొన్నారు

## సీతారాముల కళ్యాణానికి 1.50 లక్షల గోటి తలంబ్రాలు అందజేత

**నేరేడుచర్ల మార్చి 24 ప్రభాతవార్త**



శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించే సీతారాముల కళ్యాణ మహోత్సవా నికి వివిధ దేవాలయాలకు స్థానిక ప్రముఖ వ్యాపారవేత్త గరిణె ప్రసాద్, అరుణ దంపతుల కుమార్తె అనూష గోటితో వలచిన ఒక లక్ష 50 వేల తలంబ్రాలను మంగళవారం అందజేశారు, అనూష సీతారాముల కళ్యాణానికి గోటి తలంబ్రాలు అందించాలని సంకల్పంతో ఈ తలంబ్రాలను వలచడంతో నేడు స్థానిక శ్రీ కోదండ రామాలయం, అయోధ్య రామాలయం, దిర్శించర్ల లో ని కోదండ రామాలయం, ఖమ్మం గాంధీ చౌక్ లోని శ్రీ సీతారామ చంద్ర స్వామి మందిరంలో అందజేసినట్లు తెలిపారు,ఈ కార్యక్రమంలో శ్రీ కోదండ రామాలయం చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, ఆలయ పూజారి బృందావనం శ్రీ రామ నర్సింహ తేజ, ఉప్పల కృపాకర్, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, గుండా సత్యనారాయణ, తాటికొండ సత్యనారాయణ రెడ్డి, తాటికొండ వెంకటరెడ్డి, యడవల్లి వెంకటరెడ్డి, గొల్ల సుధాకర్ పాల్గొన్నారు

# పాత ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

**రాజాపేట మార్చి 24 ప్రభాతవా ర్త**

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన విబి జిరాంజి చట్టాన్ని రద్దు చేసి పాత మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఉపాధి కార్మికులు పనిచేస్తున్న పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరినారు. మంగళవారం రాజపేట మండలం బొందుగుల గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ కార్మికులు పనిచేస్తున్న పని ప్రదేశాన్ని సందర్శించి వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా పౌల్ పాల్గొని మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రద్దుచేసి నూతన చట్టాన్ని తేవడం



చాలా దారుణమని విమర్శించారు. పాత చట్టంలో కార్మికులకు హక్కులు ఉంటే నూతన చట్టంలో హక్కులు తీసేసి అడుకునే విధంగా చట్టాన్ని రూపొందించారని అన్నారు. గత చట్టం వ్యవసాయ కార్మికులకు, సన్నా చిన్న కారు రైతాంగానికి, పేదలకు ఉపయోగపడితే నేడు మోడీ తెచ్చిన నూతన చట్టం భూస్వాములకు, పెట్టుబడిదారులకు, నయా ధనికులకు ఉపయోగపడుతుందని తెలిపారు. గత చట్టం వేతన డిమాండును రూపొందిస్తే నేటి చట్టం డిమాండ్ కాదు కదా పని లేకుండా పోతుందని ఆవేదన వెలిబుచ్చారు. కార్మికులను రెండుసార్లు ఫోటో తీయడం, కంటి చూపు సరిగా పడటం లేదని చాలామందిని పని నుండి దూరం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే నాలుగైదు కిలోమీటర్లు కార్మికులు నడిచి వెళ్లి పని చేయవలసి వస్తుందని, పని ప్రదేశంలో నీడ కోసం టెంట్, తాగడానికి నీళ్లు, ప్రమాదం జరిగితే మెడికల్ కిట్టు లాంటివి కూడా లేవని అన్నారు. పారా, గడ్డపార, తట్ట పనిముట్లు ఇచ్చే నాథుడే లేడని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం నూతన చట్టాన్ని విరమించుకొని పాత చట్టాన్ని కొనసాగించి కార్మికులను యొక్క సమస్యలను పరిష్కరించాలని పౌల్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ పులి మల్లేశం, కట్ట శ్రీకాంత్, బోడా శేఖర్, బాల్దే బాబు, సీసా మల్లేష్, మొక్క వరలక్ష్మి, దొరకల సత్తయ్య, చింతకాయల కిష్టయ్య, ముత్యం చంద్రమ్మ, ముత్యం సంతోష, వార్డు మెంబర్ సత్యవనజ తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నివారణకు చేతులు కలుపుదాం

**యాదగిరిగుట్ట మార్చి 24 (ప్రభాతవార్త )**

: యాదగిరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం క్షయ వ్యాధి నివారణ అవగాహన సదస్సు ను స్థానిక వైద్యులు ఏర్పాటు చేశారు. ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం పురస్కరించుకొని యాదగిరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు ఏర్పాటు చేసుకొని ఇందులో ప్రజలకు మనమందరము క్షయ నివారణ కొరకు చేతులు కలుపుదాం అని స్థానిక ప్రజలకు పిలుపుని చ్చారు.క్షయ ని మన దేశం నుండి పారదోలుటకు ప్రతిజ్ఞ చేద్దాం అను నినాదముతో అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తెలంగాణ వ్యాప్తంగా



క్షయ వ్యాధిని దూరం చేసేలా కృషి చేయాలని డాక్టర్లు తెలిపారు. ఈ వ్యాధి ఉన్నవాళ్లు ఉన్నటువంటి వారు పుష్టికరమైన ఆహారము తీసుకోవడం, పొగతాగడం,మద్యం తాగడం వంటి వాటి జోలికి వెళ్లొద్దని సూచించారు. ఎవరికైనా వారం రోజుల నుండి దగ్గు జ్వరము ఉన్నట్లయితే వెంటనే యాదగిరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించాలని వైద్యుల సూచించారు. సరియైన సమయంలో క్షయ వ్యాధిని కనిపెట్టి తగిన మందులు తీసుకున్నట్లయితే వెంటనే వ్యాధి నివారణ అవుతుందని అన్నారు. ఈ వ్యాధి వలన ప్రజలు ఆందోళన చెందవద్దని ప్రజలకు సూచించడం జరిగిందని తెలిపారు. ఈ వ్యాధికి సంబంధించి తగినటువంటి మంచి మందులు యాదగిరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్నాయని ఎవరు ఆందోళన పడవద్దు అని వైద్యులు సూచించారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ పావని, మెడికల్ అధికారి వెంకటయ్య సక్కుబాయి, హేమలత, మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు

**తుర్కపల్లి, మార్చి 24 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో ఈనెల 25, 26 ,27 తేదీల్లో వార్షిక బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటీ చైర్మన్ పడాల శ్రీనివాస్ తెలిపారు. 25వ తేదీ బుధవారం ఉదయం గణపతి పూజ, పుణ్యాహవా చనం, ప్రతిష్టా దేవతలకు అభిషేకం, అర్చన ,తీర్థ ప్రసాద వితరణ, 26వ తేదీ గురువారం ఉదయం శ్రీ ఆంజనేయ స్వామి వారికి అష్టోత్తర కలశాభిషేకం,పంచామృతా భిషేకం,శ్రీ సీతారామ చంద్ర స్వామి, శ్రీ ఆంజనేయ స్వామి మూల మంత్ర సహిత రుద్రహోమం,అనంతరం అన్నదాన కార్యక్రమం, 27వ తేదీ శుక్రవారం నిమిషాలకు శ్రీ సీతారాముల వారికి పంచామృ తాభిషే కాలు, శ్రీ సీతారాముల కళ్యాణం , అనంతరం



అన్నదాన కార్యక్రమం ,సాయంత్రం స్వామివారి పల్లకి సేవ నిర్వహి స్తున్నట్టు తెలిపారు. పై కార్యక్రమాల్లో , స్వామి వారి కల్యాణంలో భక్తులు సాంప్రదాయ దుస్తుల తో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు

# నిరోధక పత్తి విత్తనాల సాగువలన దుష్పరిణామాలు

**ఆలేరు, మార్చి 24 ప్రభాతవార్త :**

నిరోధక పత్తి విత్తనాల సాగువలన దుష్పరిణామాలు కలుగుతాయని జిల్లా వ్యవసాయ అధికారి వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం ఆలేరు మండల కేంద్రంలోని కొలనుపాక రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలుపు మందు, నిరోధక పత్తి విత్తనాలు సాగువలన కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. హెచ్ టి కాటన్ వల్ల ప్రధాన నష్టాలు చట్టపరమైన సమస్యలు హెచ్టి పత్తి విత్తనాలు ప్రభుత్వం అనుమతి లేకుండా విక్రయించడం కొనుగోలు చేయడం చట్ట విరుద్ధమని అలా చేస్తే రైతులు శిక్షార్హుల అవుతారని అన్నారు. కల్పమందులను ఎక్కువగా ఉపయోగించడం వల్ల భూమి సహజ సారాన్ని తగ్గిస్తుందని అధిక స్ప్రే చేసే



కల్పమందులు పర్యావరణానికి హానికరమని ఇతర మొక్కలు, పశువులు, పక్షులపై ప్రతికూల ప్రభావం చూపుతుందని అన్నారు. కలుపు మందులతో పని చేసే రైతులు వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని అన్నారు .తరచూ ఒకే రకమైన మందులు వాడడం వల్ల కలుపు మొక్కలు కూడా మందుకు ప్రతిఘటన పెంచుకుంటాయని అన్నారు .మొదట తక్కువగా అనిపించినా తర్వాత మరింత ఎక్కువగా మందులు వాడాల్సి రావడం వల్ల సాగు ఖర్చులు పెరుగుతాయని అన్నారు సరియైన పర్యవేక్షణ లేకపోతే దిగుబడి తగ్గే అవకాశం ఉందని అన్నారు. అధికారులు సూచనలు రైతులు ప్రభుత్వం అనుమతించిన విత్తనాన్నే కొనుగోలు చేయాలని యూరియా వంటి ఎరువులను సమతుల్యంగా వాడాలని వ్యవసాయ శాఖ సూచనలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మోతె మైసయ్య, సెరికల్చర్ ఆఫీసర్ రాజ నరేందర్, ఏఈఓ శివకుమార్ రైతులు మాధవరెడ్డి, రమేష్ ,వేణుగోపాల్ , నరేందర్, మల్లయ్య, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రెండవ సారి సూదగాని శ్రీహరి.

**యాదగిరిగుట్ట, మార్చి 24, (ప్రభాత వార్త ):**



యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ సర్వ సభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మరియు ఇతర సభ్యులను ఏక గ్రీవంగ్ అందరూ కలసి రెండవ సారి ఎన్నుకోవటం జరిగినది. అధ్యక్షుడిగా సూదగాని శ్రీహరి, ఉపాధ్యక్షులు గా పెంట రమేష్ మరియు సారాశి సంతోష, ప్రధాన కార్యదర్శిగా అయిరేని కృష్ణ, సహాయ కార్యదర్శి గా దండమేని గణేష్, క్రీడలు మరియు సాంస్క ృతిక కార్యదర్శిగా బి. రేణుక, కార్యవర్గ సభ్యులు గా కనకరాజు మరియు నవితలను ఎన్నుకోవటం జరిగినది. ఈ సందర్భంగా అధ్యక్షులు సుదగాని శ్రీహరి మాట్లాడుతు రెండవ సారి న ఎన్నికకు సహకరించిన న్యాయవాద సోదరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ. యాదగిరిగుట్ట కోర్టు కు.పర్మినెంట్ కోర్టు బిల్డింగ్ కు. న తోటి న్యాయవాదరు ల సహకారం తో కృషి చేస్తానన్నారు.ఇట్టి సమావేశానికి సీనియర్ న్యాయవాదులు గుడ్ల స్వామి, మొగుల్లా రాజిరెడ్డి, గొట్టిపాముల సాయికృష్ణ, దప్పు వీరస్వామి,ఎరుకల సత్యనారాయణ న్యాయవాదులు హాజరయ్యారు.

## ఉచిత గాలి కుంటూ వ్యాధి నివారణ టీకాల పంపిణీ



**తుర్కపల్లి, మార్చి 24 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం మల్కాపురం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ సోన్నాయిల రఘు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరూ తమ పశువులకు టీకాలను వేయించుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ రామచంద్రారెడ్డి వేసవి కాలంలో పశువులకు వచ్చే జబ్బుల గురించి వాటి నివారణ చర్యల గురించి వివరించారు. గ్రామంలో 122 పశువులకు టీకాలు పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆకుల బాలయ్య వార్డు సభ్యులు తోడేటి సత్యనారాయణ, పశు వైద్య సిబ్బంది ఎల్ ఎస్ ఏ శేఖర్ , వెటర్నరీ అసిస్టెంట్ రాఘవేందర్ ,శంషొద్దీన్ ,బైఫ్ పెండెం ప్రవీణ్, గోపాలమిత్ర వీరు సత్యనారాయణ, శ్రీకాంత్ ,నరేష్ పాల్గొన్నారు.

## రాజపేట లో ముందస్తు అరెస్టులు

**రాజాపేట మార్చి 24 ప్రభాతవార్త :**



బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో రైతు బ. ం ో సా , రుణమాఫీ, స్థానిక స ం స థ ల రిజర్వేషన్లపై ప్రభుత్వాన్ని నిలతీయడానికి అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు ఠాగూర్ భగత్ సింగ్ తో పాటు జనరల్ సెక్రెటరీ మిట్ట కార్తీక్ లను ముందస్తు అక్రమ అరెస్ట్ చేశారు. అక్రమ అరెస్టులకు భయపడేది లేదని బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు సట్టు తిరుమలేష్ అన్నారు. మండల ఉపాధ్యక్షుడు ఎర్ర గోకుల జస్వంత్,పట్టణ అధ్యక్షుడు బెడితే వీరేశం, మండల సెక్రెటరీ రెడ్డబోయిన రాజు, వరుణ్ రమేష్, మాజీ సర్పంచ్ పురం అధ్యక్షుడు బొంగోని ఉప్పలయ్య, విష్ణు పార్టీ నాయకులను రాజపేట పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలి

**తుంగతుర్తి . మార్చి 24. ప్రభాత వార్త**

బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సర్పంచ్ మేడ్దుల రమేష్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో మహిళా శిశు సంక్షేమ శాఖ బాలల పరిరక్షణ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులు పాల్గొని మాట్లాడుతూ జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి శి. లక్ష్మి నరసయ్య గారు మాట్లాడుతూ గ్రామంలో బాల కుల కోసం ఏర్పాటు చేసిన కమి టీలు బాలలన మస్యల



పరిష్కారం కోసం పనిచేయాలని అన్నారు. బాల్య వివాహం చేయడం నేరమని ఎవరు కూడా బాల్య వివాహాలను ప్రోత్సహించ వద్దని అన్నారు. ఈ సందర్భంగా బాలల హక్కుల బాల కార్మికుల బాల్య వివాహాల అధికారుల బాధ్యతలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ పాండవుల మహేష్ ,ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వరూప రాణి , ఆర్ లక్ష్మీ నరసయ్య బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ ఎ.శోభా రాణి , ఉమామహేశ్వరి,గ్రామ సభ్యులు వెంకన్న అంగన్వాడి టీచ ర్స్, లక్ష్మి బాయి,శారద, ప్రజా ప్రతినిదులు అధికారులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొనారు.

## ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

**సూర్యాపేట టౌన్, మార్చి 24 ప్రభాతవార్త:**

ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మణ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వామి వారి దేవాలయంలో షష్టి తిథి మంగళవారం సందర్భంగా టీపీసీసీ ఎన్నికల ప్రచార కమిటీ కో కన్వీనర్ జె.పృథ్వీరాజ్ నాయక్, జె.కృష్ణంరాజ్ నాయక్ ఆధ్వర్యంలో జె.బిచ్చునాయక్, సుభద్ర దంపతులు శ్రీవల్లీదేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు.ఈ కళ్యాణ వేడుకలలో వారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు.దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. తమ పార్టీ నాయకులు జె.పృథ్వీరాజ్ నాయక్ ఆధ్వర్యంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణంను వైభవంగా నిర్వహించడం అభినందనీయం



అన్నారు.కర్ణాటక రాష్ట్రంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని అత్యంత భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తారని తెలిపారు.సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్,కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, భూక్య జ్యోతి,కొణతం రాజేష్ రెడ్డి, రాజ్ నాయక్ తండా గ్రామ సర్పంచ్ లూనావత్ శాంతాబాయ్ పాండు నాయక్, పీసీసీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ చింతమల్ల రమేష్,మాజీ కౌన్సిలర్ జాటోతు లక్ష్మి, నాలుగో వార్డ్ పార్టీ ఇంచార్జ్ వాజిత్ మియా, వినోద్ నాయక్, దేవాలయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బెలిదే శ్రీనివాస్, ఏలుగూరి రాంబాబు గౌడ్, కోశాధికారి బచ్చు శ్రీనివాస్, శ్రీనివాసరెడ్డి గురుస్వామి, మానసాని రామ్మూర్తి,బిక్కుమల్ల కృష్ణ, దేవాలయ ప్రధాన అర్చకులు రెంటాల సతీష్ శర్మ తంత్రి, వెంకటేశ్వర శర్మ, శంకర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విజ్ఞాన్ ఐటీఐలో అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

**జాజిరెడ్డిగూడెం (ప్రభాత వార్త):**

అర్వపల్లి గ్రామంలోని శ్రీ విజ్ఞాన్ ఐటీఐలో అడ్మిషన్ల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ గుంటిపల్లి హరికుమార్ తెలిపారు. ఐటీఐలో చేరాలనుకునే విద్యార్థులు ఎస్ఎస్సీ మెమో, స్టడీ సర్టిఫికేట్, కండక్ట్ సర్టిఫికేట్ ఆధారంగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుని కళాశాలలో సమర్పించాలని సూచించారు.ఈ కళాశాలలో ఎలక్ట్రీషన్, ఫిట్టర్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9492033933, 9110513272 నంబర్లను సంప్రదించగలరని తెలిపారు.

## కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలి జిల్లా ఎస్పీ నరసింహ

**నూతనకల్.. మార్చి 24 ప్రభాతవార్త..**

కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు మంగళవారం మండల పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా



తనిఖీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కేసుల దర్యాప్తులను వేగవంతం చేయాలని రికార్డు త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల మర్యాదగా ప్రవర్తించడంతోపాటు వారికి భరోసా కల్పించాలని సిబ్బందికి సూచించారు ప్రజా సమస్యలపై సమాచారం అందిన వెంటనే వేగంగా స్పందిస్తూ బాధితుల వద్ద నుండి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు సామాజిక కార్యక్రమాల ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని సైబర్ మోసాలు రోడ్డు ప్రమాదాలు మహిళల భద్రతపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు సిబ్బంది అందరూ ఐక్యమత్యంతో పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై నాగరాజు పోలీస్ సిబ్బంది ఉన్నారు

## రాసూరి యాదగిరి కుటుంబానికి గ్రామస్తుల నుంచి ఆర్థిక సహాయం

**జాజిరెడ్డిగూడెం మార్చి 24 (ప్రభాత వార్త):**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని కాసర్లపహాడ్ గ్రామానికి చెందిన రాసూరి యాదగిరి అకాల మరణం చెందగా, వారి కుటుంబానికి గ్రామస్తులు ఆర్థికంగా అండగా నిలిచారు. గ్రామస్తుల సహకారంతో రూ.16,000లను సేకరించి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మంచాల లలిత రామ్మూర్తి, ఉపసర్పంచ్ బుషిపాక శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు వేముల బిక్షం, గ్రామ శాఖ అధ్యక్షుడు కురకుల యుగేందర్, యూత్ అధ్యక్షుడు షేక్ అజారుద్దీన్ పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే వార్డు సభ్యులు వేముల రమేష్, కొంగర సంజీవ, దిర్శనపు రాజేశ్, చిగుర్ల వెంకన్న, మల్లేబాయిన శ్రీరాములు, రాసూరి సతయ్య, షేక్ భాష తదితరులు హాజరై సంతాపం తెలియజేశారు.



## పలు కుటుంబాలను పరామర్శించిన కిషోర్ కుమార్

**నూతనకల్.. మార్చి 24 ప్రభాతవార్త....**

తుంగతుర్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ మండల లోని పలు గ్రామాలలో నికుటుంబాలను మంగళవారం పరామర్శించారు పెద్ద నేమిలా గ్రామానికి చెందిన గొడిశాల యాదగిరి ఇటీవల తాడిచెట్టు పై నుండి కింద పడడంతో గాయాలు కాగా వారిని పరామర్శించారు మాజీ ఎంపీటీసీ చురకంటి జానమ్మ యాదగిరి రెడ్డినీ .గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరామర్శించారు బిఆర్ఎస్ నాయకులు నాగెల్లి వీరస్వామి ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు కనకం గణేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని పరామర్శించి అనంతరం దిర్శన పెళ్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు చక్రధర్ రమేష్ లు రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని పరామర్శించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్ సర్పంచులు చురకంటి లావణ్య మధుసూదన్ రెడ్డి మహేశ్వరం మల్లికార్జున్ జటంగి సరిత కృష్ణ ఆయా గ్రామాల నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు






## ముందస్తు అరెస్టు చేయడం హేయమైన చర్య

**తుంగతుర్తి . మార్చి 24. ప్రభాతవార్త**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు నేరవేర్చాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వడంతో తుంగతుర్తి



మండల బీఆర్ఎస్ నాయకులను పోలీసులు మంగళవారం ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు తడకమళ్ళ రవికుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో అమలు కాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందని అన్నారు.రేవంత్ రెడ్డి గద్దెనెక్కినంక వర్గాలను మోసం చేసిందని మండిపడ్డారు. అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని, ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసేంతవరకు పోరాటాలు చేస్తామన్నారు. అరెస్ట్ అయిన వారిలో బొజ్జ సాయికిరణ్, బొంకూరి మల్లేష్, కొండగడుపుల వెంకటేష్, కడియం గోపి , గద్దం నితిన్, తదితరులున్నారు.

## మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ పరామర్శ

**తుంగతుర్తి . మార్చి 24. ప్రభాతవా**

మండలం పరిధిలోని అన్నారం గ్రామంలో మాజీ ఎంపీటీసీ కుంచాల జనార్ధన్ రెడ్డి మంగళవారం మరణించడంతో వారి పార్థీవదేవానికి



పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కుమ్మరి వెంకన్న ఇటీవల మరణించడంతో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, గుండ గాని రాములు గౌడ్ , కల్లెట్లపల్లి ఉప్పలయ్య,,కుంచాల శ్రీనివాస్ రెడ్డి, దొంగరి శ్రీనివాస్.కడారి దాస్, రామకృష్ణారెడ్డి, మట్టిపల్లివెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాభివృద్ధి, ప్రజా సౌకర్యాల విస్తరణకు ప్రాధాన్యత

## చైర్మన్ చింతల చంద్రారెడ్డి

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 24:**

హాలియా పట్టణ అభివృద్ధికి ప్రజా సౌకర్యాల విస్తరణకు ప్రాధాన్యతను ఇస్తున్నట్లు హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అన్నారు. మంగళవారం హాలియా మున్సిపాలిటీ 2025 26 సవరించిన అంచనాలు, 2026 27 ప్రతిపాదిత బడ్జెట్ సమావేశాన్ని చైర్మన్ అధ్యక్షతన మున్సిపల్ సమావేశం మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి సభకు 20252026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సవరించిన బడ్జెట్ అంచనాలను, 20262027 సంవత్సరానికి సంబంధించిన ప్రతిపాదిత బడ్జెట్‌ను వివరంగా సమర్పించారు. మునుపటి సంవత్సరానికి సంబంధించిన వివరాలను సభ్యులకు వివరిస్తూ, 01042025 నాటికి మున్సిపాలిటీ నగదు నిల్వ 292.66 లక్షలు ఉన్నట్లు తెలిపారు. 20252026 సంవత్సరానికి సవరించిన ఆదాయం 308.03 లక్షలు గా ఉండగా, మొత్తం నిధులు 600.69 లక్షలు అందుబాటులోకి వచ్చినట్లు వివరించారు. అదే




కాలంలో సవరించిన వ్యయం 308.03 లక్షలు కాగా, 31032026 నాటికి 292.66 లక్షలు నిల్వగా ఉండనున్నట్లు సభ్యులకు తెలియజేశారు. ఈ విధంగా గత ఆర్థిక సంవత్సరంలో ఆదాయం వ్యయాలు సమతుల్యంగా నిర్వహించబడినట్లు వివరించారు. తదుపరి 01042026 నాటికి ప్రారంభ నగదు నిల్వ 292.66 లక్షలు గా అంచనా వేసి 20262027 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదిత ఆదాయం357.03 లక్షలు కాగా, మొత్తం బడ్జెట్ 649.69 లక్షలు గా ప్రతిపాదించారు. అదే విధంగా ప్రతిపాదిత వ్యయం 357.03 లక్షలు గా ఉండగా, 3103 2027 నాటికి 292.66 లక్షలు మిగులు నిల్వగా ఉండనున్నట్లు వివరించారు. ఇంకా 20262027 సంవత్సరానికి క్యాపిటల్ ఖాతాలో 2,790.53 లక్షల ఆదాయం/వ్యయాలు ప్రతిపాదించి, డిపాజిట్లు మరియు అప్పుల కింద 48.00 లక్షలు చూపించారు. అనంతరం చైర్మన్ చింతల చంద్రారెడ్డి మాట్లాడుతూ ఈ బడ్జెట్‌లో పట్టణ అభివృద్ధి, రహదారులు, డ్రైనేజీ, పారిశుద్ధం, తాగునీటి సరఫరా, పార్కుల అభివృద్ధి, పచ్చదనం మరియు ప్రజా సౌకర్యాల మెరుగుదలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు. పురపాలక సంఘం చట్టం, 2019 లోని సెక్షన్ 107 మరియు 108 ప్రకారం, 20252026 సంవత్సరానికి సవరించిన బడ్జెట్ అంచనాలు, 20262027 సంవత్సరానికి ప్రతిపాదిత బడ్జెట్ అంచనాలను సభ ఏకగ్రీవంగా ఆమోదించి, ప్రభుత్వంకి పంపించేందుకు నిర్ణయం తీసుకున్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి మున్సిపాలిటీ కౌన్సిలర్లు నకిరేకంటి సైదులు అన్నపూర్ణ, , కడమంచి ప్రమీల శీను, చిట్టిపోలు శ్రీదేవి కరుణాసాగర్, బొంగరాల యేసు రాజు, గౌహర్ జబిన్ మజారుద్దీన్, చెరుపల్లి ముత్యాలు, పిల్లి చంద్రకళ ఆంజనేయులు, దేపావత్ ప్రసాద్ నాయక్, ఎడవల్లి మేరి రంజిత్, మున్సిపాలిటీ అధికారులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## మైనర్లకు వాహనాలు ఇస్తే 25 వేల జరిమానా



**హాలియా, ప్రభాతవార్త, మార్చి 24:**

మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులకు రూ.25వేలు జరిమానా విధిస్తామని హాలియా ఎస్.ఐ బండి సాయి ప్రశాంత్ తెలిపారు. మంగళవారం హాలియాలో మైనర్ల డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మైనర్లు వాహనాలను నడుపుతుండడంతో వాటిని స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు మైనర్‌లకు వాహనాలు ఇచ్చినట్లయితే అట్టివారిపై కేసులు నమోదు చేస్తామని, వాహన రిజిస్ట్రేషన్ రద్దుతో పాటు జైలు శిక్ష కూడా ఉంటుందని హెచ్చరించారు. తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించి పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా ఎదుటివారి ప్రాణాలను కాపాడాలని సూచించారు. మైనర్లు అవగాహన లేకుండా డ్రైవింగ్ చేయడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో పలువురు మైనర్లకు ఎస్ఐ కౌన్సిలింగ్ ఇచ్చారు.

# పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**చౌటుప్పల్, మార్చి 24 ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంత ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం తంగడపల్లి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా ఆరోగ్య వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందిస్తున్న వివిధ రకాల వైద్య సేవలను ఆమె అడిగి తెలుసుకు



న్నారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రతి పేదవాడికి నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన, అందుకు అనుగుణంగా ప్రతి వైద్య అధికారి సిబ్బంది పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా బిపి, షుగర్ వివిధ రకాలైన వైద్య పరీక్షలను వైద్యులు అందించారు. పేదలకు వైద్య సేవలు అందించడంలో వైద్య సిబ్బంది, అధికారులు నిర్లక్ష్యం చేరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకటరామిరెడ్డి, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ యశోద, మండల వైద్యాధికారి డాక్టర్ కాటంరాజు, కౌన్సిలర్లు కొయ్యల శేఖర్, బుడ్డ సురేష్, ఆలే శ్రీలత చిరంజీవి, నాయకులు మోగదాల రమేష్ గౌడ్, కేతరాజు అచ్చయ్య, వైద్యులు డాక్టర్ రమేష్, డాక్టర్ గాంధీ, డాక్టర్ జయంత్, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాద రక్షణ చట్టం బిల్లు ఆమోదంపై హర్షం

**చౌటుప్పల్, మార్చి 24 ప్రభాతవార్త**



తెలంగాణ అసెంబ్లీలో న్యాయ వాద రక్షణ బిల్లు ఆమోదిం చడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ చౌటుప్పల్ బార అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ముందు న్యాయవాదులు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు పంపిణీ చేశారు. భారతదేశ అధ్యక్షుడు బాల్యం చలపతి మాట్లాడుతు న్యాయవాదా రక్షణ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తరుపున అసెంబ్లీ లో ఆమోదం తెలిపినందుకు రాష్ట్ర ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ చట్టం న్యాయ వాదులకు రక్షణ కవచం లాగ ఉంటుందని తెలియచేశారు. ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి, పూర్వ అధ్యక్షు లు ఎలమోని శ్రీనివాస్, ఉడుగు శ్రీనివాస్, పిట్టల బిక్షమయ్యా, తడక మోహ న్, జెల్ల రమేష్, తాడూరి పరమేష్, రిక్కల సుధాకర్ రెడ్డి, ఖయ్యు మ్, శ్రీకాంత్, శ్రీశైలం, విజయ్, భరత్,నాగరాజు, నర్రి స్వామి పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో చిన్నారి మేఘన బలి

## తండ్రి పరిస్థితి విషమం

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 24**

ప్రభాతవార్త భార్య కాపురానికి రావడం లేదని తీవ్ర మనస్థాపానికి గురైన భర్త తన కుమార్తెకు ఎలుక మందు ఇచ్చి అనంతరం అతను సేవించి ఆత్మ ఆత్యాయత్నం కు పాల్పడిన సంఘటన మంగళవారం లచ్చమ్మ గూడెం గ్రామంలో చోటు చేసుకుంది. సంస్థాన్ నారాయణపురం మండలం లచ్చమ్మ గూడెం గ్రామానికి చెందిన వరికుప్పల రవి కి మాడుగుల మండలం కు చెందిన స్వాతితో గత నాలుగేళ్ల క్రితం వివాహం జరిగింది. పోలీసులు గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు రవి స్వాతి దంపతులకు ఇద్దరు కుమార్తెలు కలరు. గత కొన్ని రోజులుగా భార్య భర్తల మధ్య కలహాలు జరుగుతుండడంతో మూడు నెలల క్రితం భార్య స్వాతి ఇంటి నుండి తల్లి గారి ఇంటికి వెళ్లినది. పెద్ద కూతురు మేఘనను రవి తీసుకొచ్చుకున్నట్లు తెలిపారు. చిన్న కూతురు తల్లి వద్ద ఉన్నట్లు తెలిపారు. కాగా కుటుంబ కలహాల నేపథ్యంలో స్వాతి అక్కడ స్థానిక పిఎస్ లో రవి పై కలహాలు జరుగుతున్నాయని పోలీస్ స్టేషన్లో మాట్లాడుకుందామని సోమవారం రావాలని



న వ వా చా ం ం ఇచ్చార న్నారు. క ల ఎ శ ల నే వ ధ్య ం లో మనస్థాపన చెందిన రవి సోమవారం పెద్ద కూతురు మేఘనకు కూల్ డ్రింక్ లో ఎలుకల మందు కలిపి బిడ్డకు తాపీ న అనంతరం అతను సేవించినట్లు తెలిపారు. చిన్నారి మేఘన(3) మృతిచెందగా రవి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. రవి తండ్రి ఫిర్యాదు మేరకు ఎస్సై జగన్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## చౌటుప్పల్ చెరువు నుండి అలుగు కాలువ నిర్మాణం చేయాలి

**చౌటుప్పల్, మార్చి 24 ప్రభాతవా**



చౌటుప్పల చెరువు నిండినప్పుడు అలుగు నుండి వెళ్లే నీళ్ల కాలువ ఒకవైపు డ్రైనేజీ ద్వారానే వెళ్లడంతో చౌటుప్పల వ్యాపార దుకాణ సముదాయాల్లోకి వర్షపు నీరు రావడం వల్ల వ్యాపారులు, పట్టణ ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని, తక్షణం డ్రైనేజీ కాలువ నిర్మించాలని పట్టణ సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ కు మంగళవారం విన్నవించారు. హైవే విస్తరణలో భాగంగా రెండవ వైపు కూడా ఉన్నటువంటి డ్రైనేజీలోకి హైవే నుండి పైపుల్ లైన్, ద్వారా డ్రైనేజీ, ద్వారా నైనా రెండోవైపు ఉన్న డ్రైనేజీలోకి అలుగు నీరు వెళ్లే విధంగా నిర్మాణాలు చేయడం వల్ల చెరువు నిండినప్పుడు చెరువు కట్టకు ప్రమాదం ఉండదని, నిర్మాణ పనులు చేసి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కౌన్సిలర్ బత్తుల జయమ్మ దాసు, సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, నాయకులు బండారు నరసింహ, మాజీ వైస్ ఛైర్మన్, బత్తుల శ్రీశైలం, మాజీ కౌన్సిలర గోపగోని లక్ష్మణ్, బొడ్డు అంజిరెడ్డి, బత్తుల దాసు, రాజు, పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించాలి

**సంస్థాన్ నారాయణపురం మార్చి 24 ప్రభాతవా ర్త**

రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను చేరవేసే విధంగా అధికారులు పనిచేయాలని జెడ్పి సిఈఓ శోభారాణి అన్నారు. మంగళవారం సంస్థాన్ నారాయణపురంలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వాసుపత్రిని సందర్శించి తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని రికార్డులను పరిశీలించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. మందులను పరిశీలించారు.



అనంతరం మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గత ఏడాదికి గాను రికార్డను పరిశీలించి నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనుల పురోగతిపై వివరాలను



సేకరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి కే.ప్రమోద్ కుమార్, వైద్యులు, వైద్య సిబ్బంది, ఉపాది సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రపాలుకునికి పంచామృత అభిషేకం

హుజూర్ నగర్ రూరల్, మార్చి 24, ప్రభాతవార్త..



మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామివారి దివ్య క్షేత్రంలో మంగళవారం క్షేత్రపాలకుడైన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకం, ఆకు పూజ కార్యక్రమం అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, ఆలయ చైర్మన్ యరగాని బిక్షం గౌడ్, ధర్మకర్తలు యరగాని సతీష్, ప్రార్థనబోయిన గంగయ్య, గూడెపు నాగలింగం, పిట్టల గురవయ్య, అద్దంకి సంధ్య, కష్టాల శంకర్, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు (ఎక్స్ అఫీషియో మెంబర్) ,ఆలయ సిబ్బంది యరగాని కిరణ్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రమేష్ ,ఉపేందర్, భక్తులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పనే లక్ష్యం

**పనికి తగిన వేతనం చెల్లించాలి.......**

**జిల్లా పరిషత్ సీఈఓ శిరీష**



**నేరేడుచర్ల, మార్చి 24 ప్రభాతవార్త** జాతీయ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పనే లక్ష్యమని సూర్యాపేట జిల్లా జిల్లా పరిషత్ సీఈఓ ఇన్చార్జి డీఆర్డీఏ పీడీ శిరీష అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 2024 25 సంవత్సరంలో జరిగిన పనులపై చేపట్టిన సమీక్షా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 142024 నుంచి 3132025 వరకు మండల వ్యాప్తంగా రూ.4.18 కోట్ల పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వాలు ఈ పథకాన్ని ప్రవేశ పెట్టాయన్నారు. పనులకు వెళ్లే ప్రతి ఒక్కరికి డబ్బులు వారి బ్యాంక్ ఖాతాలో జమ అయ్యే విధంగా అధికారులు చూడాలన్నారు. ఉపాధి హామీ పథకంలో అవినీతికి తావు లేకుండా చూడాలన్నారు. అనంతరం మండలంలోని 19 గ్రామ పంచాయతీల్లో చేపట్టి పనుల వివరాలను అధికారులకు సోషల్ ఆడిట్ బృందం సభ్యులు వివరించారు. బక్కయ్యగూడెం, బోడల్ దిన్న, చిల్లేపల్లి, ఫత్తెపురం, దిర్శించర్ల, మేడారం, పులగంబండ తండాలలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా పనులలో జాప్యం జరిగి కూలీలకు సరైన వేతనం అందలేదని ఆడిట్ అధికారులు గుర్తించారు. రూ. 7308 రికవరీ, రూ. 2వేలు పెనాల్టీని విధించారు. సమావేశంలో డీఆర్డీఏ ఏపీడీ యామని, అంబుల్స్ మెన్ లచ్చురాం నాయక్, విజిలెన్స్ అధికారి ఆశారాణి, ఎంపీడీవో సోమసుందర్ రెడ్డి, ఏపీవో శేఖర్, టెక్నికల్ అసిస్టెంట్ సతీష్ రెడ్డి, అజీమ్ బాష, వేణుగోపాల్, ఈసీ మహేష్, బక్కయ్యగూడెం, బోడలన్ని, పెంచికల్ దిన్నె సర్పంచులు శానం సుభద్ర, వంగాల సుజాత, జ్ఞానేశ్వర్ రెడ్డి, నర్సింగ్ చిన్న సోములు, పీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

## క్షేత్రస్థాయిలో పోలీసు సేవలు

హుజూర్ నగర్ క్రైమ్, మార్చి 24, ప్రభాతవార్త:



పోలీసు అధికారులు స్టేషన్ లో నే ఉండకుండా క్షేత్రస్థాయిలో తిరుగుతూ ఎక్కడ సమస్యలుంటే అక్కడ బాధితుల వద్దకే వెళ్లి ఫిర్యాదు స్వీకరించి అక్కడికక్కడే ఆన్ సైట్ ఎఫ్ఐఆర్ నమోదు చేసి బాదితులకు ధైర్యాన్ని కలిగిస్తున్నట్లు ఎస్సై బండి మోహన్ బాబు తెలిపారు .ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం హుజూర్ నగర్ మండలం అనుములగూడెం గ్రామంలో మంగళవారం తాటిచెట్టు పంపకం విషయంలో కల్లు గీతకార్మికులు గొడవపడి డయల్ కి100 ఫిర్యాదు చేసారు.ఘటనా స్థలం కు వెళ్ళి విచారణ జరిపి ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ఎస్సై బండి మోహన్ బాబు తెలిపారు.

## ప్రజాబాట కార్యక్రమంలో విద్యుత్ అధికారులు విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**హుజూర్ నగర్ రూరల్ , మార్చి 24 ప్రభాతవార్త** విద్యుత్ అధికారులు ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో గ్రామ సర్పంచ్ యరగాని రాధా నాగరాజు తో కలిసి గ్రామంలో పర్యటించి విద్యుత్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఈ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను త్వరితగతిన పూర్తిగా పరిష్కరిస్తామని, అధికారులు ప్రజలకు అందుబాటు ఉండటం వలన విద్యుత్ సేవలు మెరుగు పడతాయన్నారు. విద్యుత్ అధికారులు గ్రామాలు, పట్టణాల్లోని ప్రతి ఇంటిని సందర్శించి విద్యుత్ సమస్యలను నేరుగా తెలుసుకోవాలని ఎక్కడైనా లూజ్ వైర్లు, వోల్టేజ్ సమస్యలు, మీటర్ల సమస్యలు ఉంటే అక్కడికక్కడే పరిష్కరించడానికి వీలు ఉంటుందన్నారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సి న జాగ్రత్తలు, డిజిటల్ చెల్లింపులపై ప్రజలకు అవగాహన కల్పించారు. వినియోగ దారుల సమస్యలను నమోదు చేసుకుని, వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యుత్ సంబంధిత సమస్యలు ఉంటే 1912 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఈ వెంకట క్రిష్ణయ్య, ఏఈ రాం ప్రసాద్, ఉప సర్పంచ్ గడ్డం నాగయ్య ,వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## టాలెంట్ టెస్ట్‌లో శ్రీ చైతన్య విద్యార్థులకు బహుమతులు

హుజూర్ నగర్ టౌన్, మార్చి, 24, ప్రభాతవార్త :



హుజూర్ నగర్ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఐ ఎన్ టి ఎస్ ఓ ఆధ్వర్యంలో జాతీ యస్థాయి లో నిర్వహించిన ఫైనల్ లెవెల్ లో దాసరి తరుణణికి ల్యాప్టాప్, పోసాని మానస్ అరవింద్ ట్యాబ్ మరో ఇద్దరికి ద్వితీయ బహుమతి, ముగ్గురికి తృతీయ బహుమతి, మరో ఇద్దరికి చతుర్ధ బహుమతి పంచమ బహుమతులు, అలాగే 12 మంది విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు, 65 మంది విద్యార్థులకు కన్సో లేషన్ తో పాటు 122 మంది విద్యా ర్థులకు గోల్డ్ మెడల్ లు పొందారు. మంగళవారం పాఠశాలలో విద్యార్థులను అభినందించి ఈ సందర్భం గా ప్రిన్సిపాల్ పోసాని రమణారావు మాట్లాడుతూ జాతీ య స్థాయిలో అనేక టాలెంట్ టెస్టుల లో తమ పాఠశాల చెందిన విద్యార్థులు ఎన్నో బహుమతులు మెరిట్ సర్టిఫికెట్లు పొందారని తెలిపారు. విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించేలా వారిని తీర్చిదిద్దుతు న్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో డీన్ ప్రేమ్ సాగరర్, నాగమల్లే శ్వరి, శ్రీనివాస్ రెడ్డి, రామకృష్ణా రెడ్డి, మాల కొండయ్య, బత్తిని శ్రీని వాస్, గోవర్ధన్, ప్రియాంక, గురవ య్యా, హనుమా, శ్రీనివాస్, తేజస్వి, ఇతర ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు

## తడి చెత్త పొడి చెత్త పై విద్యార్థులకు అవగాహన

**హుజూర్ నగర్ టౌన్, మార్చి 24, ప్రభాతవార్త :** పర్యావరణ విద్య అవగాహన కార్యక్రమంలో భాగంగా మంగళ వారం సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ( ఎస్ వి వి ఎం ) లోని తడి, పొడి, హానికర చెత్తలను వేరు చేయుట అలాగే తడి చెత్త నుండి సహజ



ఎరువు తయారు చేయుట, పొడి చెత్తను రీసైక్లింగ్ చేయుట వంటి విషయాలపై స్థానిక సిద్దు కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ (బీ.ఈడీ) విద్యా ర్థుల కు మున్సి పల్ సానిటరీ ఇన్స్పె క్టర్ మేరిగ అశోక్ పర్యావరణ ఇంజ నీర్ అంతటి రాజశేఖర్ లు అవగా హన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపా ధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నా రు.

## ఉత్తమ వైద్యాధికారిగా అవార్డు

గరిడేపల్లి, మార్చి 24, ప్రభాతవార్త :

గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేయుచున్న డాక్టర్ వి నరేష్ ఉత్తమ వైద్యసేవలు అందించినందుకు మంగళవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్, డి ఎం హెచ్ వో వెంకటరమణ చేతుల మీదుగా ఉత్తమ డాక్టర్ గా అవార్డును అందుకున్నారు. టిబి ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న కొత్తగూడెం గ్రామంలో గత మూడు సంవత్సరాల నుంచి ఒక్క టిబి కేసు కూడా నమోదు



కాకపోవడంతో కొత్తగూడెం గ్రామాన్ని టిబి ఫ్రీ విలేజ్ గా ప్రకటించడం జరిగింది. దీంతోపాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నమోదైన టిబి కేసులకు సకాలంలో మందులు అందజేయడం, బాధితులను పర్య వేక్షించడంలో, వారికి పౌష్టికాహారం కిట్లును అందజేయడం, క్షయ వ్యాధిని నయం చేయడం అన్ని విభాగాలలో ఉత్తమ ప్రతిభను ప్రదర్శించడంతో పాటు, అన్ని జాతీయ కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించినందుకు డాక్టర్ నరేష్ కు ఈ అవార్డును అందజేశారు. కొత్తగూడెం సర్పంచ్ సుధా, పంచాయతీ కార్యదర్శి గోపి కి ప్రశంసా పత్రాలను అందజేశారు.

## కీతవారిగూడెం శివాలయంలో ఉచిత వైద్య శిబిరం

గరిడేపల్లి, మార్చి 24, ప్రభాతవార్త :



గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామంలోని శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మాతృదేవోభవ చారిటబుల్ సొసైటీ, హైదరాబాదు లోని యశోద హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 300 మంది పైగా ప్రజలు ఉచిత వైద్య సేవలు పొందారు. ప్రధానంగా అధిక ఖర్చుతో నిర్వహించాల్సి న టు డి ఎకో, ఈసీజీ లాంటి పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. కోదాడకు చెందిన మాతృదేవోభవ చారిటబుల్ సొసైటీ అధ్యక్షురాలు పప్పా గీతాదేవి, కోశాధికారి ఇమ్మడి సతీష్ బాబు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ మన లక్ష్యంతో ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. ప్రజలకు ఉచితంగా వైద్య శిబిరాన్ని నిర్వహించేందుకు సహకరించిన యశోద వైద్య బృందం, ఆలయ అధికారులకు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షులు రాయప్రోలు శ్రీరామయ్య శర్మ, ఉపాధ్యక్షులు బాల్ దూరి అంజయ్య, ప్రధాన కార్యదర్శి గుండు సైదయ్య, కార్యదర్శి రుద్ర వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి కొంగరి శ్రీనివాస్, తుడుపునూరి కృష్ణమూర్తి, రేఖ సోమయ్య, కీత శ్రీనివాస్, మేళ్లచెరువు రామ్మూర్తి, ఒరుగంటి వెంకటరమణ, చింతకాయల శ్రీనివాస్, రావుల రామయ్య, మాతృదేవోభవ చారిటబుల్ సొసైటీ కార్యదర్శి ఒరుగంటి రమాదేవి, సహాయ కార్యదర్శి తుడుపునూరి మంజుల, ఆంజనేయులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ వంకాయల స్వాతి, వెంపటి ప్రసాద్, శ్రీనివాసరావు, ప్రవీణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మ మృతదేహానికి నివాళులు అర్పించిన నాయకులు

**రామన్నపేట, మార్చి 24 ప్రభాతవార్త** మండల కేంద్రానికి చెందిన దేవనక పద్మ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందగా ఆమె మృతదేహాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గరిక సత్యనారాయణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జమీరుద్దీన్, ఉప సర్పంచ్ మోటే రమేష్, వనం చంద్రశేఖర్ మహమ్మద్ నాసర్, జెల్ల వెంకటేశం, కోట సుధాకర్, సాల్వేరు లింగం, గొరిగే శేఖర్, బండ లింగస్వామి, ఆముద లక్ష్మణ్, బుర్రి ఉపేందర్, నకరికంటి సుదర్శన్, ఊట్కూరి శీను, నోముల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఉన్న పరిశ్రమలు భద్రతా నిబంధనలుసక్రమంగా,పాటించాలి.

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ .

*సూర్యాపేట, మార్చి 24, (ప్రభాతవార్త):*

జిల్లాలో ఉన్న పరిశ్రమలు భద్రతా నిబంధనలుసక్రమంగా,పాటించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వివిధ పరిశ్రమల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పరిశ్రమలు తమ పరిశ్రమలలోని యంత్రాల సేఫ్టీ క్రమం తప్పకుండా పాటించవలసిందిగా ఆదేశించారు. తమ వద్ద పనిచేసే కార్మికుల భద్రతకు అగ్ర ప్రాధాన్యత ఇవ్వ వలసిందిగా ఆదేశించారు. అన్ని పరిశ్రమలు అధికారులతో కలిసి, తమ కార్మికుల మరియు ప్రజల భద్రతకు ఎలాంటి భంగం కలగకుండా పనిచేయాలని ఆదేశించారు.ఎస్పీ కె నర్సింహ మాట్లాడుతూ పరిశ్రమలలో సి సి కెమెరా లు ఏర్పాటు చేయాలని మరియు తమ పరిశ్రమలో నడిచే భారీ వాహనాల డ్రైవర్లకు సేఫ్టీ ట్రైనింగ్ ఇవ్వవలసిందిగా ఆదేశించారు.సమావేశం లో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ టి. సీతారాం, కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ బి. యాదగిరి,డి.పి.ఓ. కె. యాదగిరి , యస్. సి డెవలప్మెంట్ అధికారి దయానంద రాణి, యస్. టి డెవలప్మెంట్ అధికారి కె. శంకర్, ఫ్యాక్టరీస్ ఇన్స్పెక్టర్ శ్రీదేవి గారు ఇతర అధికారులు పాల్గొన్నారు.




# సకాలంలో పరిశ్రమలకు అనుమతులు ఇవ్వాలి.

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.

*సూర్యాపేట, మార్చి 24, (ప్రభాతవార్త):*

జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు సకాలంలో అనుమతులు ఇవ్వాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్లో డిఐపిసీ, టీఎస్ ఐపాస్ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్తపరిశ్రమల ఏర్పాటుకు దరఖాస్తులను పరిశీలించి సింగిల్ విండో ద్వారా అనుమతులు మంజూరు చేయాలన్నారు. జిల్లాలో 36 పరిశ్రమలకు గాను 63 అప్రూవల్స్ వివిధ శాఖల ద్వారా వచ్చాయని వాటిని అధికారులు క్షేత్ర స్థాయి లో పరిశీలించి సంబంధిత అధికారులు నిబంధనల మేరకు ఆమోదించాలని కలెక్టర్ సూచించారు. ఎస్సీ, ఎస్టీ సంబంధించిన టీప్రైడ్ పథకం కింద 82 యూనిట్లు మంజూరు చేస్తూ తీర్మానించామన్నారు. సమావేశం లో ఎస్.పి.నరసింహ పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ టి. సీతారాం, కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ బి. యాదగిరి,డి.పి.ఓ. కె. యాదగిరి , యస్. సి డెవలప్మెంట్ అధికారి దయానంద రాణి, యస్. టి డెవలప్మెంట్ అధికారి కె. శంకర్, ఫ్యాక్టరీస్ ఇన్స్పెక్టర్ శ్రీదేవి గారు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# టీబీ రహిత జిల్లాగా మార్చేందుకు చర్యలు చేపట్టాలి.

*సూర్యాపేట, మార్చి 24, (ప్రభాతవార్త):*

క్షయ (టీబీ)ను జిల్లా నుంచి పూర్తిగా నిర్మూలించి టీబీ రహిత జిల్లాగా మార్చేందుకు చర్యలు చేపట్టాలనిజిల్లా,కలెక్టర్ ,పిలుపునిచ్చారు.ప్రపంచ క్షయ వ్యాధి నిర్ములన దినోత్సవం సందర్భంగా మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో క్షయ వ్యాధి నిర్ములన పై గాంధీ పార్క్ నుండి ప్రభుత్వ వైద్య కళాశాల వరకు నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జెండా ఊపి ప్రారంభించారు.. అనంతరం ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణ, సామాజిక వ్యాప్తి జరగకుండా ఉండేందుకు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పూర్తిస్థాయి నిర్ధారణ పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్నీ పరికరాలు, పూర్తి స్థాయి చికిత్స తగిన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రూ.20 లక్షల వ్యయంతో మొబైల్ ఎక్స్ రే మిషన్ కొనుగోలు చేసి వాటి ద్వారా జనవరి 2025నుండి జిల్లా వ్యాప్తంగా 52, 901 మందికి టీబీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగిందని వీరిలో 1741 మందికి రోగ నిర్ధారణ కాగా 1356 మందికి చికిత్స పూర్తి అయిందని ప్రస్తుతం 385మందికి చికిత్స అందిస్తున్నట్లు వివరించారు. 21 గ్రామ పంచాయితీలను టీబీ ముక్తి గ్రామ పంచాయితీలుగా గుర్తించడం జరిగిందని జిల్లాలో కొత్త కేసులు నమోదవకుండా 21 నుండి 100 టిబి ముక్తి జిపిలుగా, టిబి ముక్తి మండలాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు టిబి వారియర్ లుగా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా క్షేత్ర స్థాయిలో అవగాహన, అనుమానితులకు పరీక్షలు నిర్వహించి లక్ష్య సాధన చేసిన పిహెచ్సీ లకు రూ.లక్ష ప్రోత్సాహకాన్ని, జిల్లాలోని మూడు టీబీ యూనిట్ల అభివృద్ధి కొరకై రూ.3లక్షల చొప్పున కలెక్టర్ ప్రకటించారు. అనంతరం టిబి ముక్తి జీపీలుగా తీర్చిదిద్దిన సర్పంచులను, గ్రామ కార్యదర్శులను, వైద్య సిబ్బందిని ప్రశంసా పత్రాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ, ప్రస్తుత ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రసిద్, డాక్టర్ నాజియా తబస్సుమ్, హెచ్ఓడిలు డాక్టర్ గురు రాజు, డాక్టర్ ఈశ్వరమ్మ, డాక్టర్ శ్రీకాంత్ భట్, డాక్టర్ జనార్దన్, పల్మనాలజిస్ట్ డాక్టర్ వెంకట పాపిరెడ్డి, డిప్యూటీ డియంహెచ్ఓలు డాక్టర్ జి చంద్రశేఖర్, డాక్టర్ మాధవ్ కుమార్, ఆర్డిఓ వేణు మాధవ్, వైద్యాధికారులు, ఇతర వైద్య సిబ్బంది. ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# జిల్లాలో ఇసుక సరఫరా పూర్తిగా ఆన్లైన్ద్వారానే

## జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త):*

జిల్లాలో ఇసుక సరఫరాను పూర్తిగా ఆన్లైన్ విధానం ద్వారా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించగా, ఎస్పీ రెవెన్యూ అదనపు కలెక్టర్



వెంకా రెడ్డి, మైన్స్ శాఖ అధికారులు హాజరయ్యారు. జిల్లాలో ఇసుక సరఫరా, వినియోగం, నిల్వలు, రవాణా తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల అవసరాలు, ప్రభుత్వ పనుల కోసం అవసరమైన ఇసుకను పూర్తిగా ఆన్లైన్ విధానంలోనే బుక్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇసుక రీచ్ల వద్ద నియమ నిబంధనలు కచ్చితంగా పాటించడంతో పాటు అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలని సూచించారు.ప్రజలకు పారదర్శకంగా ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఆన్లైన్ బుకింగ్ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. ఇసుక నిర్వహణను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ మైనింగ్ రవికుమార్, ఇరిగేషన్ ఎస్ఈ రవీందర్, జిల్లా రవాణా అధికారి హరికృష్ణ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పోటెత్తిన దరఖాస్తులు

**ముగిసిన షెడ్యూలు కులాల సేవా సహకార అభివృద్ధి శాఖ**

**లబ్ధిదారుల దరఖాస్తుల గడువు**

**లబ్ధిదారుల ఎంపికపై దృష్టి సారించిన అధికార యంత్రాంగం**

**యాదాద్రి భువనగిరి జిల్లాలో 190 యూనిట్లకుగాను 1280 మంది దరఖాస్తులు**

*యాదాద్రి భువనగిరిబ్యూరో ప్రభాతవార్త):*

షెడ్యూలు కులాల సేవా సహకార అభివృద్ధి శాఖ పథకాల కింద జిల్లాలో దరఖాస్తుల గడువు ముగియడంతో అభ్యర్థుల నుంచి అపూర్వ స్పందన వ్యక్తమైంది. మొత్తం 190 యూనిట్లకు గాను 1280 మంది దరఖాస్తు చేయడం ద్వారా నిరుద్యోగ యువతలో స్వయం ఉపాధిపై ఉన్న ఆసక్తి స్పష్టమైంది. ఇది ఇలా ఉంటే టూవీలర్ వాహనాల కింద 118 యూనిట్లగాను 545 దరఖాస్తులు, త్రీ వీలర్ లబ్ధిదారుల కింద 60 యూనిట్లకు గాను 615 దరఖాస్తులు ,వ్యవసాయ అనుబంధ పథకం కింద 12 యూనిట్ల గాను 20 దరఖాస్తులు వచ్చినట్లు సమాచారం.జిల్లాలో భువనగిరి, ఆలేరు, చౌటుప్పల్, మోటకొండూర్, గుండాల వంటి మండలాల నుంచి అధిక సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయని సమాచారం. ముఖ్యంగా పట్టణ పరిసర ప్రాంతాలు, రవాణా సౌకర్యాలు ఉన్న గ్రామాల్లో స్పందన ఎక్కువగా కనిపించింది. కొన్ని కుటుంబాల్లో ఒకరికంటే ఎక్కువ మంది కూడా దరఖాస్తు చేసినట్లు అధికారులు గుర్తించారు.పథకాల కింద చిన్న వ్యాపారాలు, రవాణా యూనిట్లు, సేవా రంగానికి సంబంధించిన ఉపాధి అవకాశాలు కల్పించనున్న నేపథ్యంలో అభ్యర్థులు ఆసక్తి చూపుతున్నారు. కిరాణా దుకాణాలు, మెకానిక్ షాపులు, ఆటో/లోడింగ్ వాహనాలు, పశుపోషణ, చిన్న పరిశ్రమల వంటి యూనిట్లకు ఎక్కువ డిమాండ్ ఉన్నట్లు తెలుస్తోంది.దరఖాస్తుల పరిశీలనలో భాగంగా అనర్హులను తొలగించే ప్రక్రియను అధికారులు కఠినంగా అమలు చేస్తున్నారు. నకిలీ పత్రాలు, అర్హత ప్రమాణాలకు విరుద్ధంగా ఉన్న దరఖాస్తులను తిరస్కరిస్తున్నారు. అర్హులైన వారి ఇళ్ల వద్దకు వెళ్లి ఫీల్డ్ విచారణ నిర్వహిస్తూ వాస్తవ పరిస్థితులను నిర్ధారిస్తున్నారు.ఎంపిక ప్రక్రియలో పారదర్శకత కోసం మండల స్థాయిలో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశారు. స్థానిక అధికారులతో పాటు ప్రజాప్రతినిధుల అభిప్రాయాలను కూడా పరిగణలోకి తీసుకునే అవకాశముంది. అవసరమైతే గ్రామ సభల ద్వారా తుది జాబితాను ధృవీకరించనున్నారు.ఎంపికైన లబ్ధిదారులకు బ్యాంకుల ద్వారా రుణ సౌకర్యం కల్పించడంతో పాటు ప్రభుత్వ సబ్సిడీ అందించనున్నారు. రుణాల మంజూరులో ఆలస్యం కాకుండా బ్యాంకర్లతో సమన్వయం కొనసాగుతోంది.పోటీ తీవ్రంగా ఉండటంతో అభ్యర్థుల్లో ఉత్కంఠ నెలకొంది. త్వరలోనే తుది జాబితా ప్రకటించి యూనిట్ల మంజూరు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. నిజమైన అర్హులకు మాత్రమే ప్రయోజనం అందేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.

# మామిడికాయ మార్కెట్ ఏర్పాటు కోసం కలెక్టర్‌కు వినతి.

*సూర్యాపేట,మార్చి 24 (ప్రభాత వార్త) :*

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో మామిడికాయల మార్కెట్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ కి, సూర్యాపేట మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, మార్కెట్ కమిటీ కార్యదర్శి ఎండి. ఫసియుద్దీన్ (ముక్రం) వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వేనారెడ్డి మాట్లాడుతూ సూర్యాపేట ప్రాంతంలో మామిడికాయల ఉత్పత్తి గణనీయంగా పెరుగుతోందని, రైతులు తమ ఉత్పత్తులను విక్రయించడానికి సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రత్యేక మార్కెట్ ఏర్పాటు చేస్తే రైతులకు సరైన ధర లభించడమే కాకుండా, మధ్యవర్తుల ప్రభావం కూడా తగ్గుతుందని పేర్కొన్నారు.అలాగే, మామిడికాయల కొనుగోలు, నిల్వ, రవాణా సదుపాయాలు ఒకే చోట అందుబాటులో ఉంటే రైతులకు, వ్యాపారులకు పెద్ద ఎత్తున లాభం కలుగుతుందని వివరించారు.ఈ నేపథ్యంలో మామిడికాయ మార్కెట్ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని కేటాయించాలని జిల్లా కలెక్టర్ ను కోరినట్లు పేర్కొన్నారు.జిల్లా వ్యవసాయ అభివృద్ధికి ఇది కీలకంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



# క్షయ రహిత జిల్లా కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

*చందంపేట (ప్రభాత వార్త మార్చ్ 24*

చందంపేట మండలం లో సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చందంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జిల్లా క్షయ నివారణ అధికారులు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అధ్యక్షునిగా జరిగిన సమావేశం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా డాక్టర్ పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా కోసం ప్రజలు భాగస్వామ్యంతో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు ఈ సందర్భంగా టీబీ ముక్త్ భారత్ అభియాన్ రెండవ దశ వంద రోజులు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు జిల్లా అక్షయ నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తిగా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తూ ఉచితం మొబైల్ ఏఐ జస్ట్ ఎక్స్రే స్కానింగ్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిహెచ్ ఓ డాక్టర్ రాహుల్ డాక్టర్ దీప వివిధ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి డాక్టర్ కృష్ణమూర్తి డాక్టర్ రవి ప్రసాద్ చందంపేట సర్పంచ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి డాక్టర్ రాజేష్ జిల్లా నివారణ కార్యక్రమంలో సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఆశా వర్కర్లు పాల్గొన్నారు ప్రశంస పత్రాలను అందించారు

## విద్యను విస్మరించిన బడ్జెట్‌పై నిరసన

### బడ్జెట్ పత్రాల దహనం

### విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్



**మోత్కూర్, మార్చి 24 ప్రభాతవార్త:** రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి తగిన నిధులు కేటాయించలేదని ఆరోపిస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో బడ్జెట్ పత్రాలను దహనం చేశారు. స్థానిక కేఆర్ భవన్ ఎదుట భువనగిరి ప్రధాన రహదారిపై ఈ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. బడ్జెట్‌లో కేవలం 8.22 శాతం మాత్రమే కేటా యించడం ద్వారా ప్రభుత్వానికి విద్యాపట్ల చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. ఎన్నికల మేనిఫెస్టోలో 15 శాతం నిధులు కేటాయిస్తామని చెప్పిన ప్రభుత్వం మాట తప్పిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వేల కోట్ల రూపాయల పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నప్పటికీ, తక్కువ నిధులు కేటాయించడం అన్యాయమని పేర్కొన్నారు. కొన్ని విశ్వవిద్యాలయాలకు మాత్రమే అధిక నిధులు కేటాయిస్తూ, మిగతా విశ్వవిద్యాలయాలను నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాలకు భారీగా నిధులు కేటాయిస్తూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలు, కస్తూర్బా పాఠశాలలను పట్టించుకోవడం లేదన్నారు. డిగ్రీ కళాశాలలు, ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన మౌలిక సదుపాయాలకు కూడా నిధులు లేకపోవడం ఆందోళనకరమని తెలిపారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి కనీసం 30 శాతం నిధులు కేటాయించి, పేద విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు జిట్ట గౌతం, కరుణాకర్, చందు, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## సమర్ధవంతంగా జనగణన -2027ను నిర్వహించాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్ రావు



**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** జనగణన–2027 ఫేజ్–1లో భాగంగా గృహాల జాబితా, గృహ గణన నిర్వహణకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధమవుతోంది. కలెక్టరేట్‌లో కొనసాగుతున్న మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ద్వారా టెక్నికల్ అసిస్టెంట్లు, ఛార్జ్ క్లర్క్‌లకు సమగ్ర అవగాహన కల్పిస్తున్నారు. ఈసారి జనగణనను పూర్తిగా సాంకేతిక ఆధారంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. ప్రతి గృహానికి యూనిక్ కోడ్ కేటాయించడం, జీపీఎస్ ద్వారా లొకేషన్ నమోదు చేయడం, రియల్‌టైమ్ డేటా అప్లోడ్ వంటి ఆధునిక విధానాలను అమలు చేయనున్నారు. దీంతో గణన ప్రక్రియ మరింత పారదర్శకంగా, వేగవంతంగా సాగుతుందని అధికారులు భావిస్తున్నారు. జిల్లాలో గణన నిర్వహణకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి మండలానికి సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లు, టెక్నికల్ సిబ్బందిని నియమించి బాధ్యతలను స్పష్టంగా అప్పగిస్తున్నారు. గ్రామ, వార్డు స్థాయిలో ముందస్తు సర్వేలు నిర్వహించి గృహాల జాబితాను సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్ రావు స్పష్టం చేస్తూ, "జనగణనలో ఎలాంటి లోపాలు సహించం. ప్రతి ఇంటిని కవర్ చేయడం తప్పనిసరి. సేకరించే సమాచారం ఖచ్చితంగా ఉండాలి" అని హెచ్చరించారు. పనితీరును నిరంతరం పరిశీలించేందుకు మానిటరింగ్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నారు. గణన సమయంలో సిబ్బందికి సహకరించాలని ప్రజలను కోరుతూ ప్రచార వాహనాలు, పోస్టర్లు, గ్రామ సభల ద్వారా సమాచారం చేరవేయనున్నారు. అలాగే, ఫీల్డ్‌లో సిబ్బందికి ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయనున్నారు. డేటా సేకరణలో ఎలాంటి సాంకేతిక లోపాలు తలెత్తినా తక్షణమే పరిష్కరించేలా ఐటీ బృందాలను సిద్ధంగా ఉంచుతున్నారు. జిల్లా స్థాయిలో ఉన్నతాధికారులు తరచూ సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ పనుల పురోగతిని పరిశీలించనున్నారు. జనగణనను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచనలు జారీ అయ్యాయి. ఈ కార్యక్రమంలో సీపీఓ వెంకటరమణతో పాటు వివిధ శాఖల అధికారులు, శిక్షకులు పాల్గొని శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారు.

## మహిళా సంఘాలను మోసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### డబ్బులను రికవరీ చేసి బాధితులకు అందజేయాలి

**భువనగిరి రూరల్ మార్చ్ 24 ప్రభాతవార్త** భువనగిరి మున్సిపాలిటీలో మహిళ సంఘాల పేరుతో సభ్యులకు తెలియకుండా సుమారు మూడు కోట్లు డ్రా చేయడాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు బాధితులతో కలిసి ధర్నా చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళలల పేరుతో లోన్లు తీసుకొని చెల్లించడం లేదని కోర్టు నుండి నోటీసులు రావడంతో మహిళా సభ్యులు మోసపోయినట్లు గుర్తించారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగా మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే అధికారులను అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉన్నతాధికారులు అట్టి డబ్బులను రికవరీ చేసి బాధిత మహిళలకు అందజేసి న్యాయం చేయాలని కోరారు. లేనియెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ధర్నా కార్యక్రమంలో పాదారాజు ఉమా శంకర్ రావు, జిల్లా కార్యదర్శులు మేడి కోటేష్, వైజయంతి, కౌన్సిలర్లు వంగెటి సుచరిత, బండారు స్వర్ణలత, తుమ్మల యాస్మిన్ నగేష్, మాజీ కౌన్సిలర్లు నల్లమాస సుమ వెంకటేష్, జనగాం కవిత, పట్టణ ప్రధాన కార్యదర్శులు రాళ్లబండి కృష్ణచారి, ఉడుత భాస్కర్, మంగు నర్సింహ, పట్టణ ఉపాధ్యక్షుడు యట వెంకటేష్, కొల్లోజు సతీష్, ఇండ్ల సత్యలక్ష్మి, కొలిచిలిమ మల్లికార్జున్, కానుకుంట్ల రమేష్, ఉషా కిరణ్, దాసరి స్వామి, తాడూరి రాజ్ కుమార్, ఎరుపుల శివ, వాస నర్సింగ్ రావు, అందే విజయ్, కారుపాటి రాజు, గాయపాక పృధ్వి, పట్నం కిట్టు, రావుల సంతోష్, జక్రిపోతుల భరత్, మామిడాల పవన్, కోళ్ల సుధాకర్, బండారు శివశంకర్, మహిళా సంఘాల బాధితులు పాల్గొన్నారు.

## క్షయ(టి.బి) రహిత జిల్లాగా రూపొందించాలి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా ఎం మనోహర్

**భువనగిరి రూరల్ మార్చి 24 ప్రభాతవార్త** టీబీ దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో టీబీ, క్షయ వ్యాది నివారణపై అవగాహన కల్పిస్తూ పట్టణ కేంద్రంలో ప్రధాన అర్ధాదారుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం 100 రోజులు టి.బి ముక్త భారత్ అభియాన్ లో భాగంగా "టి.బి ఎలిమినేషన్" మిషన్ ను మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ మనోహర్ మాట్లాడుతూ ప్రజల్లో క్ష్వయ వ్యాధిపై విస్తృత అవగాహన కల్పించి వ్యాధి లక్షణాలున్న వారు పరీక్షలు చేయించుకొని మందులు తీసుకున్నట్టయితే పూర్తిగా తగ్గిపోతుందని ప్రభుత్వం ఉచిత మందులు అందజేస్తుందని తెలిపారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం రోటరీ క్లబ్ సహకారంతో 20 మంది పేద క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార (న్యూట్రిషన్) కిట్లను అందజేశారు. మున్సిపల్ చైర్మన్ తంగేళ్లపల్లి శ్రీవాణి, వైస్ చైర్మన్ మంజుల, కమిషనర్ రామలింగం, జిల్లా ప్రోగ్రాం అధికారులైన డా రామకృష్ణ, డాక్టర్ యశోద, డా. వీణా, డాక్టర్ సుమన్ కళ్యాణ్, డాక్టర్ వంశీకృష్ణ, వైద్య అధికారులు డా నిరోషా, డా. నితీషా, స్కిడ్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది, రోటరీ క్లబ్ మాజీ సెక్రటరీ సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు మంచి కంటి వెంకటేశం, మాజీ కౌన్సిలర్ బాలయ్య, కౌన్సిలర్లు, సభ్యులు ఎం.డి. చాంద్, క్షయ నివారణ ।దిగిది, వైద్యశాఖ సిబ్బంది, మెడికల్ మరియు నర్సింగ్ విద్యార్థులు, ।లీతి భువనగిరి శాఖ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ మండల నాయకులను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు

రామన్నపేట, మార్చి 24 ప్రభాతవార్త



మండలంలోని టిఆర్ఎస్వి విద్యార్థి విభాగం విద్యార్థుల సమస్యలపై ఫీజు రీయింబర్స్మెంట్ పై అసెంబ్లీ ముట్టడి పిలిపించిన నేపథ్యంలో రామన్నపేట పోలీసులు మంగళవారం బి .ఆర్ .ఎస్ వి, ఆ పార్టీ నాయకుల ఇండ్ల వద్దకు వెళ్లి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించి అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ అయిన వారు బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు జాల అమరేందర్ రెడ్డి, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు ఆవుల శ్రీధర్, వార్డు మెంబర్ నల్ల సైదులు, చెరుకు ఉపేందర్ ,కొండగడప చింటూ తదితరులు ఉండడం జరిగింది

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధమ లక్ష్యం జాలిగం విగ్నేష్

భువనగిరి రూరల్ మార్చ్ 24 ప్రభాతవార్త



వార్డులోని ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధమ లక్ష్యమని 22వ వార్డు కౌన్సిలర్ జాలిగం విగ్నేష్ అన్నారు. మంగళవారం భువనగిరి పట్టణ కేంద్రంలోని 22వ వార్డులో అధికారులతో కలిసి మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. లబ్ధిదారులకు దశలవారీగా బిల్లులు చెల్లించాలని, నిర్మాణ పనులు వేగవంతం చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్థిక ఇబ్బందులతో నిర్మాణాలు ఆగిపోతే తమ దృష్టికి తీసుకురావాలని, ఎమ్మెల్యే సహకారంతో తగిన పరిష్కారం చూపించి పూర్త చేసే విధంగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఇంజనీర్ రాజశేఖర్, చల్లా కిషోర్, బట్టు మహేందర్, భూషపాక బిక్షపతి, బర్రె వరుణ్, మనీష్, శివతేజ, దినేష్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రెసిడెన్షియల్ స్కూల్ తనిఖీ చేసిన అదనపు కలెక్టర్.

మోత్కూర్, మార్చి 24 ప్రభాతవార్త:



మోత్కూర్‌లోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌ను మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం అమలు విధానాన్ని పరిశీలించి, విద్యార్థుల హాజరు నమోదులను కూడా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించిన ఆయన, వారికి తప్పనిసరిగా నాణ్యమైన ఆహారం అందించాలని అధికారులకు సూచించారు. బియ్యం నాణ్యతలో లోపాలు ఉంటే వెంటనే స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో కు తెలియజేసి మార్పు చేసుకోవాలని ఆదేశించారు. చదువులో మరింత శ్రద్ధ పెట్టి, ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థులు మంచి మార్కులు సాధించేలా కృషి చేయాలని విద్యార్థులను ప్రోత్సహించారు.

## చర్చి పాస్టర్‌కు ఆర్థిక సహాయం అందించిన సర్పంచ్ బీసు ధనలక్ష్మీ

ఆత్మకూరు ఎం మార్చి 24 ప్రభాతవార్త.



ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో రామ్ నగర్ కాలనీకి చెందిన చర్చి పాస్టర్ కొండపల్లి దావీదు భార్య దీవనమ్మ ఇటీవల గుండెపోటుతో చనిపోవడంతో దశదినకర్మ సందర్భంగాకుటుంబానికి గ్రామ సర్పంచ్ బిసు ధనలక్ష్మి చందర్ గౌడ్ కుటుంబానికి 5000 అందజేశారు . ఈ సందర్భంగా టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బిసి చందర్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు ఈ కార్య క్రమంలో మాజీ టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు యాస ఇంద్రారెడ్డి, కోరే బిక్షపతి, బిజెపి మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ జిల్లా నాయకుడు బొబ్బల ఇంద్రారెడ్డి ,బండారి సత్యనారాయణ ,ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్ ,ప్రధాన కార్యదర్శి కొండపల్లి జాలయ్య బంగారి, సాంబ ,యాదగిరి టిఆర్ఎస్ నాయకులు రంగ సత్యనారాయణ గౌడ్, నాతిరాజు మజ్జిగ రాంబాబు, ఎలిమినేటి ఎలేందర్ ,ఫైళ్ల ప్రశాంత్ , లింగం, శ్రీనివాస్, లోడి మధు, పంజాల రాజు, బూడిద వెంకటేష్ పాల్గొన్నారు

## వీర హనుమాన్ విజయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

భువనగిరి రూరల్ మార్చి 24 ప్రభాతవార్త



భువనగిరి పట్టణం కేంద్రంలో ఎమ్ ఎన్ ఆర్ గార్డెన్స్ లో మంగళవారం బజరంగ్ దళ్ వర్కింగ్ ప్రెసిడెంట్ పోల శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో వీర హనుమాన్ విజయాత్ర ర్యాలీ సన్నాహక సమావేశం నిర్వహించి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గీస ఆనంద్ మాట్లాడుతూ ధర్మ రక్షణలో హనుమంతుడు చూపిన దారిలో రామరాజ్య స్థాపనకై పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ హాజరై ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా బజరంగ్ దళ్ కన్వీనర్ బింగి భరత్ కుమార్, మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేష్, ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలక్ బాదం ప్రకాష్ జి, విభాగ్ సహకార్యవహ తాడెం పాండుజి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం భాస్కర్, టిఆర్ఎస్ కౌన్సిలర్ నాకోటి నరేష్ హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి దేవరకొండ నరసింహ చారి విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు పసుపునూరి మనోహర్ సుక్కల శ్రీశైలం యాదవ్, కోశాధికారి చామ రవీందర్, జిల్లా, సామాజిక సమరసత ప్రముఖ్ కేమోజు మల్లికార్జున చారి లీగల్ కన్వీనర్ సెల్వేరు సత్సంగ్ ప్రముఖ్ పెద్దగాని శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు కందికొండ సహదేవ్ బిజెపి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం సుర్వి శ్రీనివాస్ ఉడుత భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించడమే లక్ష్యం

మిర్యాలగూడ, మార్చి 24 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణ ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించడమే తమ లక్ష్యం అని మున్సిపల్ చైర్‌పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీషనవీన్ లు అన్నారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తో కలిసి నీటి ఫిల్టర్ బెడ్లను పరిశీలించి మాట్లాడారు. వేసవి ఎండలు దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడీ ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు నీటి నాణ్యత, సరఫరా, సాంకేతిక సమస్యలను సంబంధిత అధికారులు సిబ్బంది ఎప్పటికి అప్పుడు సమీక్షించి వాటర్ బెడ్ లు సుబ్రపార్చి శుద్ధమైన తాగునీరు అందించాలని కోరారు. అదేవిదంగా అమృత పథకంకింద నిర్మాణంలో ఉన్న కొత్త వాటర్ ట్యాంకుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డి ఈ వెంకన్న, ఎ ఈ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత కష్టంపై దళారుల కన్ను

## ముస్తాబవుతున్న వే బ్రిడ్జిలు

ఒక్క లైసెన్స్‌తో పలు అక్రమ కేంద్రాల ఏర్పాటు

**మోత్కూర్ మార్చి 24 ప్రభాతవార్త:** యాసంగి సాగు ముగిసి, ఆరుగాలం కష్టపడిన రైతు కళ్లముందు పంట చేతికొస్తున్న వేళ.. అన్నదాత ముఖంలో ఆనందం కంటే ఆందోళనలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. మోత్కూరు మండల కేంద్రం తో పాటు పరిసర గ్రామాల్లో వే బ్రిడ్జి పేరుతో ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెలుస్తున్నాయి. అధికారిక కొనుగోలు కేంద్రాలు ఇంకా అడుగులు వేయకముందే, వే బ్రిడ్జిలు అప్పుడే పాగా వేశాయి. మున్సిపాలిటీ తో పాటు గ్రామాలలో వే బ్రిడ్జిలు పేరుతో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇష్టానుసారంగా వెలుస్తున్న అధికారులు నిఘా మాత్రం కరువైంది. వే బ్రిడ్జిల కు మాత్రమే అనుమతులు తీసుకొని, వే బ్రిడ్జ్ ముసుగులో రైతుల రక్తాన్ని పీల్చేందుకు దళారుల దందా మళ్లీ మొదలు పెట్టేందుకు సిద్ధమవుతున్నారు. ప్రారంభించాము రండి అంటూ ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం వైపు నుంచి కొనుగోలు ప్రక్రియలో జాప్యం జరుగుతుండటాన్ని ఆసరాగా చేసుకున్న ప్రైవేట్ వ్యాపారులు, నిబంధనలను తుంగలో తొక్కి తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఒక్కరి లైసెన్స్‌ను అడ్డుపెట్టుకుని పదుల సంఖ్యలో అక్రమ ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెలుస్తున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం గమనార్హం. ఈ కొనుగోలు కేంద్రాలు రైతుల కష్టానికి వేదికలు కావు, వారిని నట్టేట ముంచేందుకు వెలసిన అడ్డాలుగా మారుతున్నాయని క్షేత్రస్థాయి పరిశీలనలో తేలుతోంది. తూకాల్లో మాయాజాలం చేస్తూ, తేమ శాతం, నాణ్యత సాకులతో క్వింటాలుకు కిలోల



కొద్దీ తరుగు కోయడం, పర్సెంటేజీల పేరుతో రోజులకొద్దీ డబ్బులు ఇవ్వకుండా జాప్యం చేయడం, ఇక్కడ నిత్యకృత్యమైంది. గతంలో ఇలాంటి అక్రమాలపై రైతులు గళమెత్తినా, రోడ్లెక్కి నిరసనలు తెలిపినా, ఉన్నతాధికారులు మాత్రం కేవలం నామమాత్రపు జరిమానాలతో సరిపెట్టి అక్రమార్కులకు పరోక్షంగా కొమ్ముకాస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. శిక్షలు కఠినంగా లేకపోవడంతో అదే వ్యాపారులు మళ్లీ కొత్త రూపంలో వచ్చి రైతులను దోచుకుంటున్నారు. ధాన్య సేకరణకు సంబంధించి సరైన మార్గదర్శకాలు లేకపోవడం, అధికారుల పర్యవేక్షణ లోపించడం దళారులకు వరంగా మారింది. రైతు ప్రభుత్వం అని నినాదాలు చేస్తున్న పాలకులు, క్షేత్రస్థాయిలో రైతు కన్నీటిని మాత్రం చూడలేకపోతున్నారు. అనుమతులు లేని వే బ్రిడ్జిలను తక్షణమే మూసివేసి, తూకాల్లో మోసాలకు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రైతాంగం డిమాండ్ చేస్తోంది. ఈసారి కూడా రైతు కష్టం దళారుల పాలవ్వడం ఖాయమని స్పష్టమవుతోంది. ఇప్పటికైనా యంత్రాంగం కళ్లు తెరవకపోతే అన్నదాత ఆవేదన ఆగ్రహంగా మారి రోడ్డెక్కక తప్పదని పరిస్థితులు కనిపిస్తున్నాయి.

## విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనం ఇవ్వాలి

: సర్పంచ్ కట్ట ఉమాదేవి శ్రీకాంత్ గౌడ్

**బొమ్మలరామారం మార్చి 24 ప్రభాతవార్త :** విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనం అందించాలని మండల కేంద్ర సర్పంచ్ కట్ట ఉమాదేవి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రైమరీ స్కూల్లో విద్యార్థులతో పాటు మధ్యాహ్న భోజనంలో పాల్గొని విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.



అనంతరం మాట్లాడుతూ విద్యార్థుల పెట్టే భోజనం మెనూ ప్రకారం పెట్టాలని క్వాలిటీ క్వాంటిటీ మెయింటైన్ చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలబైన జంగయ్య. గ్రామ సెక్రెటరీ హనుమాన్. వార్డ్ సభ్యులు పండుగ రామకృష్ణ. బండి సంధ్యా నవీన్ గౌడ్. రాంపల్లి సంతోషి ప్రవీణ్ గౌడ్. పర్రె ప్రబిత రాజ్. జూపల్లి సునీత విజయరాములు. టీచర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు...

## సామాజిక సేవ చేయడం గొప్ప విషయం

: సర్పంచ్ కట్ట ఉమాదేవి శ్రీకాంత్ గౌడ్



**బొమ్మలరామారం మార్చి 24 ప్రభాతవార్త :** సామాజిక సేవ చేయడం గొప్ప విషయం అని మండల కేంద్ర సర్పంచ్ కట్ట ఉమాదేవి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రానికి చెందిన శాదం రాజు ముదిరాజ్ ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడుతూ. ప్రతి సంవత్సరం సామాజిక సేవ చేయాలని ఎండలో ఉన్న ప్రజలకు దాహం తీర్చడానికి శాదాం రాజు ముదిరాజ్. ప్రతి సంవత్సరం చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తారని ఇలాంటి సామాజిక కార్యక్రమాలు యువత ముందుండి ఇంకా మంచి కార్యక్రమాలు చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో. భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అర్థమడుగు రాజేష్ పైలెట్. ఉప సర్పంచ్ ఎలబోయిన జంగయ్య. మాజీ సర్పంచ్ రాంపల్లి మహేష్ గౌడ్. మాజీ ఉప సర్పంచ్ జూపల్లి భరత్. వార్డు సభ్యులు. మల్లెబోయిన మల్లేష్ యాదవ్. పండుగ రామకృష్ణ. బండి సంధ్య నవీన్ గౌడ్. రాంపల్లి సంతోషి ప్రవీణ్ గౌడ్. పర్రె ప్రభిత రాజ్. జూపల్లి సునీత విజయరాములు. గ్రామ నాయకులు పాలుగోన్నారు...

## ఈదమ్మ గుడి కమిటీ చైర్మన్‌గా జూపల్లి రాజు

బొమ్మలరామారం మార్చ్ 24 ప్రభాతవార్త :





మండల కేంద్రంలో ని రజక సంఘం సభ్యులు మంగళవారం మండల కేంద్రంలో కొత్తగా నిర్మించనున్న శ్రీ ఈదమ్మ. నల్ల పోచమ్మ గుడిని చైర్మన్గా జూపల్లి రాజును ఏకధిరుగకంగా ఎన్ను కున్నారు. ఉపాధ్యక్షులుగా జూపల్లి రవి అడ్వైజర్ గా జూపల్లి రాములు. ప్రధాన కార్యదర్శిగా జూపల్లి భరత్ కోశాధికారిగా జూపల్లి వెంకటేష్. డైరెక్టర్లుగా జూపల్లి విజయ రాములు. జూపల్లి బాలకృష్ణ ను రజక సంఘ సభ్యులు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అనంతరం నూతన అధ్యక్షులు జూపల్లి రాజు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచుకొని ఇదం మా గుడి నిర్మాణ బాధ్యత అధ్యక్షునిగా ఎన్నుకోవడం కృతజ్ఞతలు తెలుపుతూ గుడి పనులు త్వరలోనే ప్రారంభిస్తామని త్వరగా నిర్మించి పండుగ చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు జూపల్లి పోశయ్య. జూపల్లి శ్రీశైలం. జూపల్లి బిక్షపతి. సోగడ యాదగిరి. జూపల్లి బాలరాజ్. జూపల్లి సాయికుమార్. జూపల్లి లింగం. జూపల్లి హరి. జూపల్లి రాజు. జూపల్లి మహేష్ జూపల్లి గణేష్. జూపల్లి బన్నీ. తదితరులు పాల్గొన్నారు....

## అమరవీరుల జీవితాలను నేటితరం యువత ఆదర్శంగా తీసుకోవాలి

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 24** దేశం కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాడిన అమరవీరుల త్యాగస్ఫూర్తిని నేటితరం యువత ఆదర్శంగా తీసుకోవాలని సిపి ఐ (ఎం )మండల కార్యదర్శి చింతపల్లి బయన్న అన్నారు. భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా సిపిఐ(ఎం) పార్టీ నార్కట్ పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి చింతపల్లి బయన్న మాట్లాడుతూ దేశం కోసం, దేశ ప్రజల సుఖ సంతోషాల కోసం తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా 25 సంవత్సరాలకే ఉరి స్తంభం ఎక్కి ఉయ్యాలను వూగిన అమరవీరులు. బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడించిన వీరకిశోరాలు షహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లు అని వారి జీవితాన్ని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు మండల కమిటీ సభ్యులు చెరుకు పెద్దులు, కొప్పు శ్రవణ్, దండు రవి, ఆమనగంటి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సుదర్శన హోమం

నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 24



నార్కెట్పల్లి మండలంలోని ప్రసిద్ధ హరి హర క్షేత్రం గోపులాయిపల్లి శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయంలో రోహిణి నక్షత్రం ను పురస్క రించుకొని మంగళవారం హోమాన్ని ఆలయ మహా మండపంలో అర్చకుల వేదమంత్రోచ్చారణల మధ్య భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వ హించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరి దేవి దంపతులు, కార్యనిర్వహణ అధికారి చిట్టెడి వెంకట్ రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. గుట్టపై ప్రతినెల స్వామివారి మాస కళ్యాణం, సుదర్శన హోమం వైభవంగా నిర్వహిస్తూ ఉంటారు. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాద వినియోగం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ గౌడ్ సుజాత, నరేష్ గౌడ్ మంజుల, నరసింహ జలేంద్ర, సాయికుమార్, నాగరాజు భవాని, విన్నకోట వెంకట రాఘవేంద్ర వికాస్ శ్రీదేవి, యాదయ్య విజయలక్ష్మి, రామ్ గోపాల్ రెడ్డి వరలక్ష్మి, శ్రీమంగేష్ లక్ష్మి కుమారి, శ్రీనివాస్ వెంకటేశ్వరి, దంపతులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంజీయూలో జాతీయ కాన్ఫరెన్స్

నార్కట్పల్లి ప్రభాతవార్త మార్చి 24

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ, బయో కెమిస్ట్రీ



మరియు బాటని విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ఆరోగ్యవంతమైన ధరణి కోసం బయోలాజికల్ ఆవిష్కరణలు అంశంపై జాతీయ కాన్ఫరెన్స్ను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ విచ్చేసి విద్యార్థులను, పరిశోధకులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఆవిష్కరణలు సమాజ ప్రగతికి సోపానాలని తెలిపారు. దేశ గతిని ఆవిష్కరణలే నిర్దేశిస్తాయని ఆయన అన్నారు. అనంతరం జవహర్లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం, ఢిల్లీ ఆచార్యులు శైలజా సింగ్ మాట్లాడుతూ మలేరియా వ్యాప్తి వివిధ రూపాలలో అడ్డుకొనుటకు వ్యాక్సిన్ ఆవిష్కరణలకై జరుగుతున్న పరిశోధనలను తెలియపరిచారు. ఆచార్య కెవి రావు మాట్లాడుతూ జన్యు మార్పిడి పద్ధతుల్లో వరి వంగడాల తో వివిధ కీటకాల బారి నుండి పంటలను రక్షించవచ్చునని తెలిపారు . డా భాను ప్రకాష్ రెడ్డి, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ ప్రతినిధి మాట్లాడుతూ ఊబకాయం వల్ల వచ్చే సమస్యలు మరియు నిరోధక మార్గాలను వివరించారు. డా శ్రీకాంత్ నామ గ్రోజిన్ వ్యవస్థాపకులు బెంగళూరు మాట్లాడుతూ జన్యు సవరణ వలన కలిగే లాభాలను మరియు జీవితకాల జన్యు రోగాలను తక్కువ కాలంలో ఎలా నివారించాలో వివరించారు. అనంతరం డా ప్రేమ్సాగర్ మాట్లాడుతూ కాలుష్యం మరియు శిలాజాల ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా బయో ఇంధనాలను విరివిగా వాడితే భూమికి ఆరోగ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఎన్యు ఆచార్యులు సోమేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వసంత, డా తిరుమల, డా మాధురి, డా రామ్ చందర్గౌడ్ వాగ్దేవి, శ్వేత, డా శివరాం శ్రావ్యా పూరి, డా వెంకట్, డా ఇందిరా దేవి మరియు సమరీన్ కజ్మీ తదితరులు పాల్గొన్నారు.

# ఫరఖ్ సర్వేకు రంగం సిద్ధం

నేడు, రేపు డ్రిల్ పరీక్ష

ఈనెల 30, 31న రాష్ట్రవ్యాప్తంగా పరీక్షలు మూడో తరగతి విద్యార్థుల సామర్థ్యాల అంచనా

**చిట్యాల రూరల్, మార్చి 24, ప్రభాతవార్త :** ప్రాథమిక తరగతుల విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాల స్థాయిని అంచనా వేయడానికి జాతీయ స్థాయిలో నిర్వహించే పరఖ్ ప్రత్యేక సర్వేకు అధికారులు, ఉపాధ్యాయులు సన్నద్ధమవుతున్నారు. ఈ నెల 30, 31 తేదీల్లో అన్ని యాజమాన్యాల పరిధిలోని ప్రాథమిక పాఠశాలల్లో 3వ తరగతి విద్యార్థులకు భాష, గణిత విషయాల్లో సామర్థ్యాలను పరీక్షించనున్నారు. ఫౌండేషన్ లెర్నింగ్ స్టడీ (ఎఫ్ఎల్ఎస్)లో భాగంగా ఉపాధ్యాయులకు ఇప్పటికే శిక్షణ అందిస్తున్నారు. జిల్లా క్వాలిటీ కో ఆర్డినేటర్తో పాటు ఇద్దరు రిసోర్స్ పర్సన్లకు సోమవారం హైదరాబాద్లో ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. సర్వేలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా పతకాలు అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని యాజమాన్యాల పరిధిలోని ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న 3వ తరగతి విద్యార్థులు ఈ సర్వేలో పాల్గొన నున్నారు. భాష, గణితం విషయాల్లో విద్యార్థుల అభ్యసనాన్ని మెరుగు పరచేందుకు అవసరమైన ఐటం బ్యాంక్, సాధన పత్రాలను ఎస్సీఈఆర్టీ వెబ్సైట్లో అందుబాటులో ఉంచారు. ఉపాధ్యాయులు వాటిని డౌన్లోడ్ చేసుకుని మాడ్యూల్స్ రూపంలో సిద్ధం చేసి విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. ఇప్పటికే మూడు సార్లు నమూనా పరీక్షలు ప్రాథమిక దశలో 3వ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేయడానికి ఇప్పటికే మూడు దఫాలుగా నమూనా పరీక్షలు నిర్వహించారు. గత సంవత్సరం డిసెంబరు 31న మొదటి పరీక్ష, జనవరి 29, 30 తేదీల్లో రెండో దఫా, ఫిబ్రవరి 2, 4 తేదీల్లో మూడో దఫా పరీక్షలు నిర్వహించారు. తుది పరీక్షను మండలాల్లో ఎంపిక చేసిన పాఠశాలల్లో డీఎడ్ విద్యార్థులను ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లుగా నియమించి నిర్వహించనున్నారు. ఈసారి ఆన్లైన్ విధానంలో పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో విద్యార్థులను సన్నద్ధం చేసేందుకు ఈ నెల 25, 26 తేదీల్లో డ్రిల్ పరీక్షలు నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు.

# పురుగుల మందు తాగి వృద్ధురాలు ఆత్మహత్య

హుజూర్ నగర్ క్రైమ్, మార్చి 24, ప్రభాతవార్త:

పురుగుల మందు తాగి వృద్ధురాలు ఆత్మహత్య చేసుకున్న ఘటన హుజూర్ నగర్ పట్టణంలో మంగళవారం జరిగింది. ఎస్ ఐ బండి మోహన్ బాబు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని పరపతిసంఘం బజారులో నివసించే పశ్య మంగమ్మ (65) సోమవారం పురుగుల మందు త్రాగింది. గమనించిన కుటుంబ సభ్యులు పట్టణంలోని ఏరియా ఆసుపత్రి కి తరలించారు . అక్కడ పరీక్షించిన డాక్టర్లు ప్రాదమిక చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం హైదరాబాదు తరలించాలని సూచించారు . హైదరాబాదులోని ఓ ప్రయివేటు ఆసుపత్రి లో చేర్పించి చికిత్స అందిస్తుండగా అక్కడ మృతి చెందింది . పశ్య మంగమ్మ మృతిపై అనుమానం ఉందని కొడుకు అరవిందరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్ ఐ చెప్పారు

# ఉత్తమ గ్రామ పంచాయతీగా కొత్తగూడెం తండా

కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు



**చింతలపాలెం, మార్చి 24 (ప్రభాత వార్త ):** చింతలపాలెం మండలంలోని కొత్తగూడెం గ్రామపంచాయతీకి జాతీయ స్థాయిలో గౌరవప్రదమైన గుర్తింపు లభించింది. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన టీబీ ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం గ్రామపంచాయతీ ప్రతిష్టాత్మకమైన ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు ను దక్కించుకుంది. గ్రామంలో క్షయవ్యాధి నివారణకు చేపట్టిన చర్యలు, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు, ఆరోగ్య సేవల విస్తరణ వంటి అంశాల్లో సమగ్రంగా పనిచేయడం వల్ల ఈ పురస్కారం లభించినట్లు సర్పంచ్ శారద సామ్య నాయక్ తెలిపారు. ఈ అవార్డును సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేతుల మీదుగా అందజేశారు. సర్పంచ్ మళావత్ శారద సామ్య నాయక్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ సమన్వయంతో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు కావడం ముఖ్య పాత్ర పోషించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా గ్రామానికి జాతీయ స్థాయి గుర్తింపు రావడం పట్ల గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.

# ఓదెల మల్లన్న హుండీ ఆదాయం 45 లక్షల5 వేల628లు

**ఓదెల,ప్రభాత వార్త:** పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం లో 27 ఆగస్టు 2025 నుండి 24 మార్చి 2026 వరకు హుండీ లెక్కింపు ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య ధర్మకర్తలు, భక్తులు, సేవా సమితి అలాగే పర్యవేక్షణాధికారి డివిజనల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ సమక్షంలో హుండీలు విప్పి లెక్కించగా ఏడు నెలలకు 45,05,628 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో బి సదయ్య తెలిపారు ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు పోలీస్ సిబ్బంది సేవా సమితి సభ్యులు ఆలయ అధికారులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# బాలికలు దేశాభివృద్ధికి మూలాధారం

చింతలపాలెం (ప్రభాత వార్త ) మార్చి 24:



బాలికలు దేశాభివృద్ధికి మూలాధారమని బాల్యవివాహాలు చేయవద్దని గ్రామపంచాయతీ సర్పంచ్ పోల్నేడి నరసమ్మ శ్రీనివాస్ రావు అన్నారు. మంగళవారం గుడిమల్కాపురంలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ బాలికల అభివృద్ధి దేశ అభివృద్ధికి మూలాధారమని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం ఆడపిల్లలకు సమాన హక్కులు కల్పించి, విద్యావంతులను చేయాలని సూచించారు. బాలికలు చదువులో ముందుకు వచ్చి ఉన్నత స్థాయిలో నిలవాలని ప్రోత్సహించారు. అలాగే సమాజంలో కొనసాగుతున్న ఆడ శిశు హత్యలు (భ్రూణ హత్యలు) పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందన్నారు. లింగ నిష్పత్తిలో సమతుల్యత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని. గర్భస్థ శిశువుల లింగ నిర్ధారణ వంటి చట్టవిరుద్ధ చర్యలను పూర్తిగా అరికట్టాలని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ప్రభుత్వ పథకాల ద్వారా బాలికలకు లభించే ప్రయోజనాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేడిశెట్టి నర్సింహారావు, కార్యదర్శి అనిత కుమారి, అంగన్వాడీ సిబ్బంది, ఏఎన్ఎమ్ లు, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చెర్వుగట్టు దేవస్థానంలో హుండీ ఆదాయం రూ. 38.96 లక్షలు

నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 24



నార్కెట్పల్లి మండలం చెర్వుగట్టు గ్రామంలోని శ్రీశ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి భక్తుల సమక్షంలో హుండీలను తెరచి లెక్కింపు చేపట్టారు. దేవస్థానానికి 46 రోజుల కాలానికి చెందిన హుండీ ఆదాయం లెక్కింపు జరగగా, మొత్తం రూ. 38,96,295/ ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఇందులో అమ్మవారి హుండీల ఆదాయం రూ. 5,16,512/ ఉండగా, స్వామివారి హుండీల ఆదాయం రూ. 33,79,783/ మొత్తం రూ.38,96,295/వచ్చినట్లు వెల్లడించారు. అదనంగా ఇతర కానుకల ద్వారా రూ. 26,406/ కూడా లభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ఆలయ కార్యనిర్వాహణ అధికారి ఎస్ మోహన్ బాబు పర్యవేక్షణలో పారదర్శకంగా నిర్వహించబడింది. కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# పార్టీ కార్యాలయానికి స్థలం కేటాయింపుపై హర్షం వ్యక్తం...

**కాంగ్రెస్ కార్యాలయానికి కేటాయించిన స్థల పరిశీలన...**

**దామన్న భవనం"గా నామకరణం చేయనున్నట్లు ప్రకటన...**

**సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో స్థలం కేటాయింపు.**

*సూర్యాపేట మార్చి 24(ప్రభాత వార్త) :*

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కుడ కుడ సర్వే నంబర్ 126లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి కేటాయించిన స్థలాన్ని మంగళవారం తెలంగాణ రాష్ట్ర పర్యటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్,సహా పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఏడు జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల కోసం స్థలాలను కేటాయించడం జరిగిందని, అందులో భాగంగా సూర్యాపేటకు స్థలం కేటాయించడం సంతోషకరమని తెలిపారు. నిర్మించబోయే ఈ భవనానికి "దామన్న భవనం"గా నామకరణం చేయనున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల మరియు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ఈ స్థలం కేటాయించబడిందని పేర్కొన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం



అధికారంలో ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి స్థలం కోసం పలుమార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని విమర్శించారు.స్థలాన్ని పరిశీలించిన అనంతరం నేతలు స్వీట్లు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చివ్వెంల ఎమ్మార్వో జి. చంద్రశేఖర్, తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్,మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, ఆర్ఐ శ్రావణి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజద్ అలీ, జిల్లా నాయకులు మొరిశెట్టి లక్ష్యాది,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, వేములకొండ పద్మ, చింతమల రమేష్, బైరు శైలేందర్, కౌన్సిలర్ తన్వీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.




## కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం 15వ వర్ధంతిని జయప్రదం చేయండి....

**సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు**

*సూర్యాపేట టౌన్, మార్చి 24, ప్రభాతవార్త*

4స్వతంత్ర సమరయోధులు తెలంగాణ సాయుధ పోరాటయోధులు మాజీ ఎంపీ కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం 15వ వర్ధంతిని జయప్రదం చేయాలని పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ధర్మభిక్షం భవనంలో రేగటి లింగయ్య అధ్యక్షతన జరిగిన పట్టణ కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ నిజాం రజాకార్ల పాలనకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చూరికైనా పాత్ర పోషించారు అని అన్నారు. ఈ పోరాట సమయంలోనే ఆయనను అరెస్టు చేసి 5 సంవత్సరాలు పైగా జైల్లో ఉంచారు నల్లగొండ, చెంచల్ గూడ, ఔరంగాబాద్ వంటి జైల్లో ఆయన శిక్ష అనుభవించారని అన్నారు. ఆయన జైల్లో ఉన్నప్పుడే ఖైదీల హక్కుల కోసం సమ్మెలు నిర్వహించి వాటికి నాయకత్వం వహించారు అని అన్నారు. ధర్మ బిక్షం శాసనసభ్యునిగా వరుసగా 1952,1957,1962 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీగా ఎన్నికయ్యారు. పార్లమెంటు సభ్యునిగా రెండు పర్యాయాలు నల్లగొండ నుండి ఎన్నికై చరిత్ర సృష్టించారని కొనియాడారు. ఆయన జీవితం అంతా అణగారిన వర్గాల కోసం కార్మికుల సంక్షేమం కోసం అంకితం చేశారని తెలిపారు ధర్మ బిక్షం 2011లో మార్చి 26న చనిపోయి నేటికీ 15 సంవత్సరాలు అవుతుందని ఆయన వర్ధంతిని సూర్యాపేటల జిల్లా కేంద్రంలో ధర్మ బిక్షం చౌక్ ఇంజనీరింగ్ కాలేజ్ ఆయన విగ్రహం దగ్గర ఉదయం 10 గంటలకు ఘనంగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యవర్గ సభ్యులు బొమ్మగాని శ్రీనివాస్, దంతాల రాంబాబు, చామల అశోక్ కుమార్, పెంద్ర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి.

**జరిమానా మార్పు కోసం....**

**తిరుమలగిరి ఎస్సై వెంకట్ రెడ్డి.**

*తిరుమలగిరి, మార్చి 24, ప్రభాతవాం*

జిల్లా ఎస్పీ నరసింహా ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ఈరోజు తిరుమలగిరి మండల కేంద్రంలో వాహనాల తనిఖీల కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది తిరుమలగిరి ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ తనిఖీలలో భాగంగా మద్యం మత్తు డ్రైవింగ్, పిల్లల డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్, డాక్యుమెంట్స్, అధిక వేగము, సామర్థ్యానికి మించిన రవాణా అంశాలపై తనిఖీలు నిర్వహించడం జరిగిందని. తనిఖీలలో భాగంగా నిబంధనలోంచి వాహనాలు నడుపుతున్న వాహనాలపై జరిమానా విధించడం సరైన అనుమతి పత్రాలు లేని వాహనాలను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.వాహనదారులు ప్రయాణ సమయంలో పాటిస్తూ ప్రమాదాలకు దూరంగా ఉంటూ పెంచాలని కోరారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం వల్లనే ప్రమాదాలను నివారించవచ్చని.



## వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు

*తిరుమలగిరి మార్చి 24 ప్రభాతవార్త*

వ్యవసాయ సాంకేతి యాజమాన్య సంస్థ ఆత్మ ఆధ్వర్యంలో తొండ రైతు వేదికలో ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కార్యక్రమం




నిర్వహించారు దీనిలో కెవికె గడ్డిపల్లి నుండి సైంటిస్టులు డాక్టర్ నరేష్ ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ నేచురల్ ఫామింగ్ గురించి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు మరియు ఎంపీ ఓ భీమ్ సింగ్ మరియు డిప్యూటీ తహసీల్దారు జాన్ మొహమ్మద్ మరియు రైతులు ఏఈఓ వెంకట్ రెడ్డి మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు

## హెచ్ టి పత్తిపై అవగాహన

*గూడూరు, మార్చి 24, ప్రభాతవార్త*

మండలంలోని బొద్దుగొండ గ్రామం రైతు వేదికలో మంగళవారం వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ద్వారా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో రైతులకు హెచ్ టి పత్తి వల్ల కలిగే ప్రతికూలతల గురించి అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా మండల



వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ మాట్లాడుతూ హెచ్ టి పత్తి వల్ల అధిక విత్తన ఖర్చు, అధిక నీటి అవసరం ఏర్పడుతుందని, నాటిన వంద రోజుల తర్వాత పత్తిలో పురుగును తట్టుకునే శక్తి తగ్గిపోతుందన్నారు. అదేవిధంగా పర్యావరణానికి హాని, ఆరోగ్య సమస్యలు, అధిక పెట్టుబడి, జీవవైవిద్యానికి ముప్పు కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మనోజ్ కుమార్, సర్పంచ్ బండ కృష్ణ, రైతులు పాల్గొన్నారు.

## హుస్సేన్ నాయక్ కు మందకృష్ణ పరామర్శ

*గూడూరు, మార్చి 24, ప్రభాతవార్త*

ఇటీవల పిత్ళ వియోగానికి గురైన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ ను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పరామర్శించారు. మృతుడు లచ్చు నాయక్ చిత్రపటం



వద్ద నివాళులర్పించారు ఆయన వెంట ఎమ్మార్పీఎస్ నాయకులు గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ, మాజీ ఎంపీ సీతారాం నాయక్ ఉన్నారు. అదేవిధంగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కూడా హుస్సేన్ నాయక్ సోదరులను పరామర్శించారు.

## అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

నూతనకల్.. మార్చి 24 (ప్రభాతవార్త)..

అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో బి ఆర్ ఎస్ వి నాయకులను ముందస్తు



అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బి ఆర్ ఎస్ వి మండల అధ్యక్షుడు వీరమల్ల యాదగిరి మండిపడ్డారు మంగళవారం స్థానిక పోలీసులు అసెంబ్లీ ముట్టడికి వెళ్ళవలసిన మా నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం సరికాదని ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను యాది మార్చారని వాటిని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమం ఉప్పుల వీరు యాదవ్ బండి అనిల్ ఏనుగ లింగారెడ్డి నల్లగొండ మురళి కొత్వాల నరేష్ సమ్మెటి మల్లేష్ నకిరేకంటి శ్రీను తదితరులు ఉన్నారు

## క్షయ రహిత గ్రామాలకు అవార్డులు అందజేత

నూతనకల్.. మార్చి 24 (ప్రభాతవార్త)..

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీలో జరిగిన క్షయ ముక్త



భారత్ అభియాన్ లో భాగంగా జిల్లాలోని 25 గ్రామపంచాయతీలను క్షయ రహిత గ్రామాలుగా ప్రకటించగా మండలంలోని శిల్పకుంట్ల కొత్తతండ అలుగునూరు గ్రామాలు ఎంపికై అవార్డులు పొందాయి కాగా జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ చేతుల మీదుగా మంగళవారం ఆయా గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు అవార్డులను తీసుకున్నారు ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు అధికారులు హర్షం వ్యక్తం చేశారు

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కలిసిన యువజన కాంగ్రెస్ నాయకుడు బైరబోయిన నగేష్

జాజిరెడ్డిగూడెం మార్చి 24 (ప్రభాత వార్త):

తెలంగాణ కాంగ్రెస్ ఫైర్ బ్రాండ్, భోనగిరి మాజీ ఎంపీ,మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో యువజన కాంగ్రెస్ నాయకుడు బైరబోయిన నగేష్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తమ వంతుగా అర్వపల్లి గ్రామానికి సంబంధించిన పలు సమస్యల పరిష్కారం కొరకు సహాయం చెయాలని నగేష్ రాజగోపాల్ రెడ్డిని కోరగా సానుకూలంగా స్పందించిన అయన అర్వపల్లి అంటే నాకు చాలా ఇష్టమని తప్పనిసరిగా తన సహాయంతో పాటు సంబంధిత మంత్రితో మాట్లాడి సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హామీ ఇచ్చారు.



## మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నూతనకల్.. మార్చి 24 (ప్రభాతవార్త)..

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేడు నిర్వహించే



ఉచిత వైద్య మెగా శిబిరాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారిణి డాక్టర్ ఆశ్రిత రెడ్డి అన్నారు మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక హెల్త్ మిషన్ 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరంలో శ్రీ వైద్య నిపుణులు పిల్లల వైద్య నిపుణులు సాధారణ వైద్య ఎముకల కంటి దంత వైద్య నిపుణులు ఈ శిబిరంలో పాల్గొన్నట్లు వారు తెలిపారు ప్రజలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారు తమ వెంట ఆధార్ కార్డు తీసుకొని రావాలని పేర్కొన్నారు

## జాతీయ లోక అదలత్ ను అందరూ ఉపయోగించుకోవాలి :ఎస్సై

నాగారం మార్చి 24 (ప్రభాత వార్త).

జాతీయ లోక అదాలత్ కు అందరూ ఉపయోగించుకోవాలని స్థానిక ఎస్సై చిరంజీవి అన్నారు మంగళవారం మండల మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పెట్టి కేసులు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు ఎవరిపై ఉన్న వారు కేసులు పెట్టిన వారితో రాజీ మార్గాన్ని ఎంచుకొని రాజీ పడి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు ఈనెల 28న తుంగతుర్తి కోర్టులో జాతీయ లోక అదాలత్ ఉంది కావున అందరూ వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ కరువాయే.. కట్టెలకై కుస్తీయే..

### అర్వపల్లిలో రోడ్డు వ్యాపారుల దుస్థితి అడవి పాలయ్యే

జాజిరెడ్డిగూడెం మార్చి 24 (ప్రభాత వార్త):

మండల కేంద్రం అర్వపల్లిలో చిరు వ్యాపారులు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. రోడ్డు సైడ్ హోటళ్లు, బిర్యానీ షాపులు, వైన్ పర్మిట్ రూమ్స్ నిర్వహణలో నిమగ్నమైన వ్యాపారులు గ్యాస్ కొరతతో ఇబ్బందులు పడుతున్నారు. ఒకవైపు గ్యాస్ సిలిండర్ల కొరత ఉండగా, గ్యాస్ కొరత నేపథ్యంలో కమర్షియల్ సిలిండర్ల సరఫరాను ప్రభుత్వం నిలిపివేయడం వల్ల పరిస్థితి మరింత విషమించింది. బ్లాక్ మార్కెట్లో కూడా స్టాక్ అందుబాటులో లేకపోవడం సమస్యను తీవ్రతరం చేస్తోంది.గ్యాస్ బుకింగ్ సమయంలో సర్వర్ సమస్యలు తలెత్తడం, బుక్ చేసినప్పటికీ ఓటీపీ రాకపోవడం వల్ల వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వ్యాపార అవసరాలకు కమర్షియల్ గ్యాస్ సిలిండర్లనే వినియోగించాలని ఉన్న ఆదేశాలు చిన్న వ్యాపారులను దోలాయమన స్థితిలోకి నెట్టాయి:కొన పోతే కొరివి.. అమ్మ పోతే అడవి.." అన్న పరిస్థితి నెలకొంది. గ్యాస్ అందుబాటులో లేకపోవడంతో కట్టెల పొయ్యలు పెట్టే పరిస్థితి ఏర్పడింది. అయితే కట్టెల ధరలు కూడా అమాంతం పెరగడంతో పాటు, చిన్న చిన్న అడవులు, బీడు భూములు సైతం సాగులోకి తీసుకురావడంతో చెట్లు తగ్గిపోవడం వల్ల కట్టెలు వెతికినా దొరకని పరిస్థితి ఏర్పడి వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.వంట నూనెల ధరలు, ప్లాస్టిక్ గ్లాసుల ధరలు పెరగడం, పల్లీలు వంటి నిత్యావసర సరుకుల ధరలు కూడా పెరగడంతో వ్యాపారాలు నష్టాల్లోకి జారుతున్నాయి. వ్యాపారస్తులు అమ్మే వస్తువుల ధరలు పెంచితే కస్టమర్లపై భారం పడుతుండటంతో గిరాకీలు తగ్గిపోతున్నామని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గిరాకీలు లేకపోవడంతో ఇంటి యజమానులకు, షాప్ ఓనర్స్ కు కిరాయిలు చెల్లించలేక, షాపులు మూసివేయలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు వాపోతున్నారు.ఈ పరిస్థితుల కారణంగా సుమారు 70 శాతం హోటళ్లు మూతపడినట్లు సమాచారం. ముఖ్యంగా అర్వపల్లి మండల కేంద్రంలో హోటల్ యాజమాన్యాల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. రోజువారీ ఆదాయం లేక జీవనోపాధి సంకటంలో పడిందని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి గ్యాస్ సరఫరాను పునరుద్ధరించడంతో పాటు ధరల నియంత్రణపై చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



## బాలల హక్కుల పరిరక్షణ మనందరి బాధ్యత

మోతె, మార్చి 24 (ప్రభాతవార్త)..

బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని సర్పంచ్ బానోతు సత్తెమ్మ అన్నారు. మంగళవారం మండలం లోని రాంపురం తండాలో గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఐసీపీఎస్ కార్యక్రమాలు, బాల కార్మికత్వం, బాల్య వివాహాలు, బాలల రక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 వినియోగంపై వివరించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జ్యోతి , గ్రామ పంచాయితీ కార్యదర్శి శ్రవణ్ ,డి సి పి యూ ప్రొటెక్షన్ ఆఫీసర్ నాగుల్ మీరా,అంగన్వాడి సిబ్బంది, ఆశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పది మందికి ఒక రోజు కమ్యూనిటీ సర్వీస్ పనిష్మెంట్ జరిమానా.

**పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం.**

సూర్యాపేట, మార్చి 24, (ప్రభాతవార్త):

మద్యం సేవించి వాహనాలు నడిపిన పది మందికి ఒక రోజు కమ్యూనిటీ సర్వీస్ పనిష్మెంట్ మరియు జరిమానా సూర్యాపేట కోర్టు విధించినట్లు సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్సై సాయిరాం,తెలిపారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన పది మందిని ఈరోజు 24032026 నాడు కోర్టులో హాజరుపర్చగా పది



మందికి ఒక రోజు కమ్యూనిటీ సర్వీస్ పనిష్మెంట్ మరియు అందరికి కలిపి రూ.15,000/ జరిమానా విధిస్తూ ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీమతి గోపు రజిత గారు తీర్పు వెల్లడించినట్లు ఎస్సై తెలిపారు. జిల్లా ఎస్పీ నరసింహ, ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాతో పాటు జైలుకు వెళ్లాల్సి ఉంటుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. పోలీసులు చేసే వాహన తనిఖీలు ప్రజల ప్రాణరక్షణ కోసమే అని, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

## ఆశాలకు కనీస వేతనం అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం.

**ఆర్డీఓ కార్యాలయాన్ని ముట్టడించిన ఆశ కార్యకర్తలు.**

**సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆర్డీఓకు వినతి.**

సూర్యాపేట, మార్చి 24, (ప్రభాతవార్త):

వైద్య ఆరోగ్యశాఖలో కీలక భూమిక పోషిస్తున్న ఆశ కార్యకర్తలకు కనీస వేతనం చెల్లించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆశా కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా తెలంగాణ గ్రామీణ ఆరోగ్య కార్యకర్తల(ఆశా) సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సూర్యాపేట ఆర్డీఓ కార్యాలయా ముట్టడించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు, బీఆర్టీయు జిల్లా అధ్యక్షులు వెంపటి గురూజీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టినట్టుగా ఆశాలకు కనీస వేతన రూ. 18 వేలు చెల్లించాలన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం విడుతల వారిగా ఆశాల వేతనాన్ని పెంచిందని కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్ళుగా రూపాయి కూడా పెంచకపోవడంతో వారి కుటుంబాలు వీధిన పరిస్థితి నెలకొందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి ఆశా కార్యకర్తలకు నెలకు రూ 18 వేల వేతనంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. మట్టి ఖర్చులకు రూ. 50వేలు అందించి ఏ ఎన్ సి టార్గెట్లు ఎత్తి వేయాలని, జాబ్ చార్ట్ లో లేని పనులు చెప్పవద్దని, పెండింగ్ వేతనాలు చెల్లించాలని, హెల్త్ కార్డు, పెన్షన్, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి ప్రసూతి సెలవులు మంజూరు చేయాలన్నారు. చనిపోయిన ఆశా కార్యకర్తల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని ఎఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసుకున్న ఆశా కార్యకర్తలకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీక. వేణుమా దవరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తల యూనియన్ జిల్లా నాయకులు. జయమ్మ, జి. సక్కుబాయి, కె.జయమ్మ,షేక్ రెహానా, ఎస్.వి.రమణ, కె.బైనాబాయి, జి.ఉమ, విజయ, ధనమ్మ, అలివేలు, పారిజాత, సైదమ్మ, భవాని, సువర్ణ, లక్ష్మి ్మ, నవ్య, లీలమ్మ, కమలమ్మ, పద్మ, శ్రీలత, శోభారాణి, రెహానా, ఉమా, విజయలక్ష్మి ్మ, నిర్మల, సావిత్రి ఉమా, మరియమ్మ శైలజ పాల్గొన్నారు.

